


మా కలం - సామాన్యుడి బలం

# నంది పత్రిక

జాతీయ తెలుగు దిన పత్రిక

RNI-APTEL/2023/88162

GSTIN 37AMRPM5719R1ZX

ఎడిటర్: మహేష్ యాదవ్ | తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ | సంపుటి : 4 | సంచిక : 109 | ఆదివారం 19 - 04 -2026 | పేజీలు : 12 | వెల-3


## ఎన్డీయే వైఫల్యానికి ఇది నిదర్శనం






# మహిళలను మోసం చేయడంలో కాంగ్రెస్ ఫస్ట్

**ఇప్పటికే 30 ఏళ్లుగా మోసం చేస్తోంది**
**మహిళా బిల్లును అడ్డుకోవడం దుర్మార్గం**
**నిడదవోలులో ఎన్డీఏ కూటమి ఆధ్వర్యంలో నిరసన**
**ర్యాలీలో పాల్గొన్న చంద్రబాబు కాంగ్రెస్‌పై ధ్వజం**

మహిళలను మోసం చేయడం కాంగ్రెస్ పార్టీకి అలవాటైపోయిందని సీఎం చంద్రబాబు విమర్శించారు. ఇప్పటికే 30 ఏళ్లు కాంగ్రెస్ మోసం చేసిందని, మహిళా రిజర్వేషన్లు ఎప్పుడు అమలవుతాయో ఆ దేవుడికే తెలియాలని వ్యాఖ్యానించారు. 131వ రాజ్యాంగ సవరణ బిల్లు లోక్‌సభలో వీగిపోవడంతో మహిళా రిజర్వేషన్ల అమలు 2034కి వెళ్తుందని అన్నారు.

# జర్నలిస్టులు ఉగ్రవాదులా?

## సీఎం చంద్రబాబుపై జగన్ విమర్శలు



**టీడీపీ ప్రభుత్వం జర్నలిస్టులపై కక్ష సాధిస్తోందని జగన్ ఆరోపణ**
**ప్రశ్నించే గొంతుకలపై అక్రమ కేసులు పెడుతున్నారని తీవ్ర విమర్శ**
**జర్నలిస్టులు పూడి శ్రీహరి, కేవీఆర్‌పై కేసులను ప్రస్తావించిన జగన్**
**ఇది రెడ్‌బుక్ పాలనకు నిదర్శనమంటూ చంద్రబాబుపై ధ్వజం**
**చంద్రబాబు రాజ్యాంగ ఉల్లంఘనకు పాల్పడుతున్నారని జగన్ వ్యాఖ్య**

ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు పైనా, కూటమి ప్రభుత్వంపైనా వైసీపీ అధినేత జగన్ తీవ్రస్థాయిలో విరుచుకు పడ్డారు. రాష్ట్రంలో ప్రశ్నించే గొంతుకలను అణచివేస్తున్నారని, ప్రత్యేకంగా జర్నలిస్టులను లక్ష్యంగా చేసుకుని అక్రమ కేసులు బనాయిస్తూ కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతున్నారని ఆయన మండిపడ్డారు. ప్రభుత్వ అవినీతి, అక్రమాలను ప్రశ్నిస్తే దేశద్రోహమా అని నిలదీశారు. ఇది జంగిల్ రాజ్ కాదా అని ఆయన ప్రశ్నించారు.

## మహిళా బిల్లు పేరుతో డీలిమిటేషన్ కుట్ర



**డీలిమిటేషన్‌తో తమిళనాడు ప్రాధాన్యం తగ్గింపు**
**అందుకే రాజ్యాంగ సవరణ బిల్లును అడ్డుకున్నాం**
**తమిళనాడు ఎన్నికల ప్రచారంలో రాహుల్**



## ఇరాన్ మమ్మల్ని బ్లాక్‌మెయిల్ చేయలేదు: ట్రంప్ కీలక వ్యాఖ్యలు

**హార్మూజ్‌ను మూసివేయడం ద్వారా ఇరాన్ తమపై ఒత్తిడి తెచ్చే ప్రయత్నం చేస్తోందన్న ట్రంప్**
**టెహ్రాన్ దశాబ్దాలుగా ఇలాగే వ్యవహరిస్తోందన్న ట్రంప్**
**ఇరుపక్షాల మధ్య చర్చలు కొనసాగుతున్నాయన్న ట్రంప్**

## రూ.16 కోట్ల ఇంజెక్షన్ తో పునర్జన్మ...

**చిన్నారి పునర్విక ప్రాణాలు కాపాడిన మంత్రి నారా లోకేష్**



**అరుదైన వ్యాధితో బాధపడుతున్న చిన్నారి పునర్విక**
**రూ.16 కోట్ల విలువైన ఇంజెక్షన్ ఒక్కటే మార్గం**
**ప్రజల సాయంతో రూ.10 కోట్లు, మిగిలిన మొత్తానికి లోకేష్ హామీ**
**ఇంజెక్షన్‌ను విదేశాల నుంచి తెప్పించిన మంత్రి**
**లోకేష్ సమక్షంలో చిన్నారికి జీన్ థెరపీ ఇంజెక్షన్ ఇచ్చిన వైద్యులు**
**ప్రాణం నిలిపిన లోకేష్‌కు, దాతలకు**
**కన్నీళ్లతో కృతజ్ఞతలు తెలిపిన తల్లిదండ్రులు**






# ఏపీకి కొత్త రైల్వే లైన్లు...

**ఆంధ్రప్రదేశ్‌కు కొత్త రైల్వే ప్రాజెక్టుకు కేంద్ర కేబినెట్ ఆమోదం**
**నిడదవోలు-దువ్వాడ మధ్య 3వ, 4వ లైన్లకు గ్రీన్ సిగ్నల్**
**కేంద్ర ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలిపిన సీఎం చంద్రబాబు**
**పారిశ్రామిక, ఆధ్యాత్మిక అభివృద్ధికి ప్రాజెక్టు దోహదం చేస్తుందని వెల్లడి**
**గోదావరిపై 4.3 కిలోమీటర్ల పొడవైన రైల్వే వంతెన నిర్మాణం**

ఆంధ్రప్రదేశ్‌కు కీలకమైన రైల్వే ప్రాజెక్టుకు కేంద్ర ప్రభుత్వం ఆమోదం తెలపడం పట్ల ముఖ్యమంత్రి చంద్రబాబు హర్షం వ్యక్తం చేశారు. ప్రధాని నరేంద్ర మోదీ అధ్యక్షతన జరిగిన ఆర్థిక వ్యవహారాల కేబినెట్ కమిటీకి ఆయన ఎక్స్ వేదికగా ధన్యవాదాలు తెలిపారు. రాజమండ్రి సమీపంలోని నిడదవోలు నుంచి విశాఖపట్నం సమీపంలోని దువ్వాడ వరకు 3వ, 4వ రైల్వే లైన్ల నిర్మాణానికి కేంద్రం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ఈ ప్రాజెక్టులో భాగంగా గోదావరి నదిపై 4.3 కిలోమీటర్ల పొడవైన రైల్వే వంతెన నిర్మించనున్నారని చంద్రబాబు తన ట్వీట్‌లో పేర్కొన్నారు. దీనివల్ల ఆ మార్గంలో ట్రాఫిక్ రద్దీ గణనీయంగా తగ్గి, ప్రయాణ సమయం ఆదా అవుతుందని వివరించారు.

# మహిళా బిల్లు అడ్డుకోవడం భ్రూణహత్యే



**కాంగ్రెస్,ఎస్పీ, తృణమూల్, డీఎంకెలదే ఈ బాధ్యత**
**కుటుంబ పార్టీలతో మహిళలకు న్యాయం జరగదు**
**అన్ని రాష్ట్రాలకు సమన్యాయం జరిగేలా సవరణ బిల్లు తెచ్చాం**
**రాష్ట్రాలకు అన్యాయం జరుగుతుందని కాంగ్రెస్ దుష్ప్రచారం**
**ఈ పాపం ఆ పార్టీలను వదిలి పెట్టదు...మహిళా శక్తి చూస్తూ ఊరుకోదు**
**జాతిని ఉద్దేశించిన చేసిన ప్రసంగంలో మోడీ ఘాటు విమర్శలు**


2లో


## పవన్ కల్యాణ్‌కు తీవ్ర అస్వస్థత...

**డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్‌కు విజయవంతంగా శస్త్రచికిత్స**
**అధికారులతో సమావేశంలో అస్వస్థతకు గురైన పవన్**
**వారం నుంచి పది రోజులు విశ్రాంతి తీసుకోవాలని వైద్యుల సూచన**
**పూర్తిగా కోలుకోవడానికి సమయం పడుతుందని వెల్లడి**
**పవన్ రాజకీయ కార్యదర్శి హరిప్రసాద్ ప్రకటన**



## దత్తపుత్రుడు జగన్ గారి తెర తొలగింది: షర్మిల

**లోక్ సభలో వీగిపోయిన రాజ్యాంగ సవరణ బిల్లు**
**ఆ బిల్లును అడ్డుకుని ఏం సాధించారంటూ కాంగ్రెస్ సహా విపక్షాలను ప్రశ్నించిన జగన్**
**జగన్ పై తీవ్రస్థాయిలో ధ్వజమెత్తిన ఏపీ కాంగ్రెస్ చీఫ్ షర్మిల**
**జగన్, బీజేపీ మధ్య రహస్య పొత్తు తేటతెల్లమైందని వెల్లడి**
**కేసుల నుంచి రక్షణ పొందేందుకే కేంద్రానికి జగన్ దాసోహమన్నారని వ్యాఖ్యలు**
**వైఎస్ఆర్ ఆశయాలకు జగన్ తూట్లు పొడిచారని తీవ్ర విమర్శ**



# జర్నలిస్టులు ఉగ్రవాదులా?:

సీనియర్ జర్నలిస్టులైన పూడి శ్రీహరి, కేవీఆర్‌లపై ప్రభుత్వం వ్యవహరిస్తున్న తీరును తీవ్రంగా ఖండిస్తున్నట్టు జగన్ తెలిపారు. "బీసీ వర్గానికి చెందిన సీనియర్ జర్నలిస్ట్ పూడి శ్రీహరి చేసిన తప్పేంటి? అతనిపై అక్రమ కేసులు పెట్టి, ఇంట్లో సోదాలు చేయడానికి అతనేమైనా ఉగ్రవాదా? టెర్రరిస్టా?" అని జగన్ ప్రశ్నించారు. అదేవిధంగా, తెలంగాణకు చెందిన సీనియర్ జర్నలిస్ట్ కేవీఆర్ ఇంట్లో లేని సమయంలో ఆయన కుటుంబ సభ్యులను భయభ్రాంతులకు గురిచేయడం రెడ్‌బుక్ పాలనకు నిదర్శనమని ఆరోపించారు. పొలిటికల్ గవర్నెన్స్ ముసుగులో ఇలాంటి అరాచకాలకు పాల్పడతారా అని నిలదీశారు. గడిచిన రెండేళ్లలో మహిళలు, బాలికలపై జరిగిన ఎన్నో దాడుల ఘటనల్లో నిందితులపై చర్యలు తీసుకోని ప్రభుత్వం, తమను ప్రశ్నించిన వారిపై మాత్రం వెంటనే కేసులు పెడుతోందని జగన్ విమర్శించారు. "మీ పార్టీకి చెందిన నాయకులు, కార్యకర్తలు మహిళలపై అత్యాచారాలు, హత్యలు చేసినా వారిపై చర్యలు తీసుకోలేదు. కానీ, వాస్తవాలు మాట్లాడితే మీకు ఎందుకు అంత ఉలుకు?" అని ప్రశ్నించారు. పౌరులకు రక్షణ కల్పించడంలో విఫలమై, స్వార్థ రాజకీయాల కోసం వ్యవస్థలను దుర్వినియోగం చేయడం సుపరిపాలన అవుతుందా అని జగన్ అన్నారు. ముఖ్యమంత్రి హోదాలో చంద్రబాబు రాజ్యాంగ ఉల్లంఘనలకు పాల్పడుతున్నారని, ఈ చర్యలకు కచ్చితంగా మూల్యం చెల్లించుకోక తప్పదని హెచ్చరించారు. "మీరు చేస్తున్న దుర్మార్గాలకు దేవుడు, ప్రజలు బుద్ధి చెప్పే రోజు దగ్గర్లోనే ఉంది" అని జగన్ తన ప్రకటనలో పేర్కొన్నారు. ఈ కక్ష సాధింపు చర్యలు, అక్రమ అరెస్టులు శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తున్నాయని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు.

# మహిళా బిల్లు అడ్డుకోవడం భ్రూణహత్యే

భారత నారీశక్తి ఎదగకుండా కాంగ్రెస్ తదితర విపక్షాలు అడ్డుకున్నాయని ప్రధాని మోదీ ఆక్షేపించారు. భారత మహిళల కలలను ధ్వంసం చేశారని విమర్శించారు. 131వ రాజ్యాంగ సవరణ బిల్లు లోక్‌సభలో వీగిపోయిన నేపథ్యంలో.. దేశ ప్రజలను ఉద్దేశించి శనివారం మోదీ ప్రసంగించారు. ఈ సందర్భంగా ప్రధాని దేశ ప్రజలకు క్షమాపణలు చెప్పారు. ఈ బిల్లును ఆమోదింపచేయకపోవడం తనకు బాధ కలిగించిందన్నారు. ఇది ముమ్మాటికీ భ్రూణ హత్యేనని అన్నారు. దేశ హితమే తమకు అత్యంత ముఖ్యమని, కొందరికి మాత్రం దేశం కంటే రాజకీయాలే ముఖ్యమని విమర్శించారు. దేశ హితం కోసం, నారీ శక్తి హితం కోసం బిల్లు తెచ్చామన్న ఆయన.. మహిళా శక్తిని ఈ దేశం ఇంకా చూడాల్సి ఉందన్నారు. స్వార్థ రాజకీయాల కోసం నారీ శక్తిని అడ్డుకున్నారని అన్నారు. మహిళా బిల్లును కాంగ్రెస్, డీఎంకే, టీఎంసీ అడ్డుకున్నాయని, అలాంటి కుటుంబ పార్టీలు మహిళలను ఎదగనీయవన్నారు. ఆ పార్టీలు ఓడించింది బిల్లును కాదు.. మహిళా శక్తిని. తమకు జరిగిన అన్యాయాన్ని మహిళలు ఎప్పటికీ మర్చిపోరు. కాంగ్రెస్, దాని మిత్రపక్షాలు కలిసి మహిళల ఆత్మగౌరవాన్ని దెబ్బతీశాయని అన్నారు. మహిళా బిల్లును అడ్డుకున్న పార్టీలకు తప్పకుండా శిక్ష పడుతుంది. మహిళా రిజర్వేషన్ బిల్లును అడ్డుకున్న పాపం వారిని వదిలిపెట్టదన్నారు. అన్ని విషయాలను మహిళలు గమనిస్తూనే ఉన్నారు. మహిళలు తమ హక్కు కోసం 40 ఏళ్లుగా పోరాడుతున్నారు. రిజర్వేషన్ల కోసం ఎందరో మహిళలు పోరాటం చేశారు. ఎంతో నిజాయతీతో తెచ్చిన బిల్లును ప్రతిపక్ష నేతలు అడ్డుకున్నారు. మహిళా బిల్లు క్రెడిట్ తీసుకోవాలని విపక్ష నేతలకు విజ్ఞప్తి చేశాం. అన్ని రాష్ట్రాలకు సమాన బలం దక్కేలా బిల్లు తీసుకొచ్చాం. మహిళా బిల్లును అడ్డుకొని విపక్షాలు భ్రూణహత్యకు పాల్పడ్డాయి. ఈ భ్రూణహత్యలో ప్రధాన పాపం కాంగ్రెస్, టీఎంసీ, డీఎంకే, ఎస్పీ పార్టీలదే. మహిళలకు రిజర్వేషన్ ఇవ్వడం విపక్షాలకు ఇష్టం లేదు. కాంగ్రెస్, దాని మిత్రపక్షాలు ప్రాయశ్చిత్తం చేసుకోవాలి. కాంగ్రెస్ పార్టీ.. మహిళా రిజర్వేషన్ బిల్లును గతంలో చాలాసార్లు అడ్డుకుంది. మహిళా బిల్లును అడ్డుకొని విపక్ష పార్టీలు నిజస్వరూపం చూపించాయి. కాంగ్రెస్ పార్టీ పరాన్న జీవిలా బతికేస్తోంది. స్థానిక పార్టీలపై ఆధారపడి ఆ పార్టీ జీవిస్తోంది. మహిళా బిల్లుపై అవే కుట్రలు, కుతంత్రాలు చేశారు. కాంగ్రెస్, తృణమూల్, సమాజ్‌వాదీ, డీఎంకేకు ప్రజలు బుద్ధి చెబుతారు. నారీశక్తి వందన్ అధినియం బిల్లు వ్యతిరేకులు తగిన మూల్యం చెల్లించుకుంటారు.డీలిమిటేషన్‌పై కాంగ్రెస్, దాని మిత్రపక్షాలు అసత్యాలు ప్రచారం చేశాయి. స్వార్థ రాజకీయాలతో ఆయా రాష్ట్రాల ప్రజలనూ మోసం చేస్తున్నాయి. డీలిమిటేషన్ వల్ల ఏ రాష్ట్రానికీ నష్టం జరగదని స్పష్టంగా చెప్పాను. అన్ని రాష్ట్రాలకు లోక్‌సభలో ప్రాతినిధ్యం పెరుగుతుందని హామీ ఇచ్చాను. బిల్లు ఆమోదం పొందితే అన్ని రాష్ట్రాల్లో సీట్లు పెరిగేవి. సీట్లు పెరిగితే కాంగ్రెస్, టీఎంసీ, ఎస్పీ వంటి అన్ని పార్టీలకు ప్రయోజనమే. రామ్ మనోహర్ లోహియా స్వప్నాలను సమాజ్‌వాదీ పార్టీ తుంగలో తొక్కింది. కాంగ్రెస్ పార్టీ సంస్కరణలకు ఎప్పుడూ వ్యతిరేకమే. జన్‌ధన్, డిజిటల్ పేమెంట్స్, జీఎస్టీని, ఆర్టికల్ 370 రద్దు, ట్రిపుల్ తలాక్ రద్దును కూడా కాంగ్రెస్ వ్యతిరేకించిందని ఈ సందర్భంగా మోడీ ప్రస్తావించారు. ఉగ్రవాదం, నక్సలిజం విషయాల్లోనూ కాంగ్రెస్ వైఖరి మర్చిపోలేం. సంస్కరణ పేరు వింటే చాలు.. కాంగ్రెస్ వెంటనే వ్యతిరేకిస్తుందని మండిపడ్డారు. ఆ పార్టీవన్నీ నెగటివ్ రాజకీయాలు. ఏ సంస్కరణ వచ్చినా కాంగ్రెస్ అడ్డుకుంటుంది.. దుష్ప్రచారం చేస్తుంది. ప్రజలను తప్పుదోవ పట్టించడం కాంగ్రెస్‌కు వెన్నతో పెట్టిన విద్య అని అన్నారు. దేశానికి మేలు చేసే ప్రతి నిర్ణయాన్నీ అడ్డుకోవడం కాంగ్రెస్ నైజం. సైనికుల వన్ ర్యాంక్, వన్ పెన్షన్‌ను 40 ఏళ్లపాటు కాంగ్రెస్ అడ్డుకుంది. దేశంలోని మహిళలు, యువతులు కలిసి కాంగ్రెస్‌కు గట్టిగా జవాబిస్తారని మోదీ అన్నారు.

## ఇరాన్ మమ్మల్ని బ్లాక్‌మెయిల్ చేయలేదు: ట్రంప్ కీలక వ్యాఖ్యలు

ఒకవైపు హర్మూజ్ జలసంధి, ఇరాన్ నౌకాశ్రయాలను అమెరికా దిగ్బంధించడం, మరోవైపు జలసంధిని మూసివేసినట్లు ఇరాన్ ప్రకటించడం మరోసారి ప్రపంచవ్యాప్తంగా చమురు ఆందోళనలకు కారణమైంది. ఈ నేపథ్యంలో అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ కీలక వ్యాఖ్యలు చేశారు. హర్మూజ్ జలసంధిని మూసివేయడం ద్వారా ఇరాన్ తమపై ఒత్తిడి తెచ్చే ప్రయత్నం చేస్తోందని, కానీ ఇలాంటి వాటిని ఉపేక్షించేది లేదని అన్నారు.ఇరాన్ తమను బ్లాక్‌మెయిల్ చేయలేదని హెచ్చరించారు. "టెహ్రాన్ దశాబ్దాలుగా ఇలాగే వ్యవహరిస్తోంది. కానీ వారు మమ్మల్ని బ్లాక్ మెయిల్ చేయలేరు" అని వైట్ హౌస్ లో విలేకరుల సమావేశంలో ట్రంప్ అన్నారు. ఇరుపక్షాల మధ్య చర్చలు కొనసాగుతున్నాయని ఆయన తెలిపారు. ఇరాన్‌తో సంప్రదింపులు కొనసాగుతున్నాయని తెలిపారు. ఈరోజు ముగిసే సమయానికి సంప్రదింపులకు సంబంధించి కొంత సమాచారం లభిస్తుందని వెల్లడించారు. హర్మూజ్ జలసంధిని తెరుస్తున్నట్లు ఇరాన్ తొలుత ప్రకటించింది. ఇరవై నాలుగు గంటలు తిరగక ముందే తిరిగి మూసివేస్తున్నట్లు ప్రకటించింది. తమ ఓడరేవుల చుట్టూ అమెరికా తన దిగ్బంధనాన్ని కొనసాగిస్తున్నందువల్లే ఈ నిర్ణయం తీసుకున్నట్లు ఇరాన్ తెలిపింది.

## ఆటల ద్వారా ఆక్టివిటీస్ ద్వారా పిల్లలలో మేదోభివృద్ధి చెందుతుంది సూపర్వైజర్ పార్వతి

**ఆళ్లగడ్డ ప్రతినిధి ఏప్రిల్ 18 నంది పత్రిక** పోషణ పక్వాడ భాగంగా ఆళ్లగడ్డ మండలంఓబులంపల్లి గ్రామంలోని మూడవ అంగన్వాడి కేంద్రం నందు ఆట ఆధారిత విద్యలో భాగంగా పిల్లల చేత ఆటలు మరియు ఆక్టివిటీస్ చేయడం జరిగింది. ఆటల ద్వారా ఆక్టివిటీస్ ద్వారా పిల్లలలో మేధోభివృద్ధి జరుగుతుంది అంతేకాక సమగ్ర అభివృద్ధికి పునాది వేయగలం పిల్లలు ఆటలు అంటే యాక్టివిటీస్ అన్నా చాలా శ్రద్ధ చూపిస్తారు ఉత్సాహంగా ఆడడానికి ముందుకు వస్తారు పూర్వ ప్రాథమిక విద్య అంటేనే ఆట ఆటల ద్వారా పిల్లలకు విద్యను బోధించడం 0-6 సంవత్సరాల పిల్లల లో మెదడుఅభివృద్ధి 80% ఉంటుంది కాబట్టి పిల్లలు ఏదైనా ఈ వయసులో త్వరగా నేర్చుకుంటారని సూపర్వైజర్ పార్వతి తెలియజేశారు తర్వాత ఓబులంపల్లి అంగన్వాడి కేంద్రాలను తనిఖీ చేసి రికార్డులు స్టాకు వెరిఫై చేయడమైనది



# మహిళా బిల్లు పేరుతో డీలిమిటేషన్ కుట్ర

మహిళా రిజర్వేషన్ సవరణ బిల్లు పార్లమెంటులో వీగిపోవడంపై కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీ స్పందించారు. మహిళా రిజర్వేషన్ల వెనుక నియోజకవర్గాల పునర్విభజన దాగి ఉందని, రిజర్వేషన్ల పేరుతో పునర్విభజన బిల్లును ఆమోదించుకోవాలని కేంద్రం చూసిందని అన్నారు. ఈ డీలిమిటేషన్ బిల్లుతో తమిళనాడుకు ప్రాతినిధ్యం తగ్గిపోతుందని చెప్పారు. అందుకే దానిని అడ్డుకున్నామని అన్నారు. తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో భాగంగా తిరువళ్లూరు జిల్లా పొన్నేరిలో జరిగిన ర్యాలీలో రాహుల్ శనివారంనాడు పాల్గొన్నారు. తమిళ భాష, సంస్కృతిని దెబ్బతీసేందుకు ఆర్ఎస్ఎస్, బీజేపీ గత కొన్నేళ్లుగా ప్రయత్నిస్తున్నాయని రాహుల్ విమర్శించారు. తమిళనాడుతో తనకున్న అనుబంధాన్ని వివరిస్తూ 'చాలా ఏళ్లుగా తమిళనాడు ప్రజలతో నాకు అనుబంధం ఉంది. నేను తమిళనాడులో పుట్టలేదు. నా కుటుంబం కూడా తమిళనాడు నుంచి వచ్చినది కాదు. అయినప్పటికీ ఇది నా సొంతిల్లులా అనిపిస్తుంది. తమిళ భాష, సంస్కృతిపై ఆర్ఎస్ఎస్, బీజేపీ దాడికి ప్రయత్నిస్తున్నాయి. వీళ్లకెంత ధైర్యం అని నాకు అపిస్తుంటుంది' అని రాహుల్ అన్నారు. పార్లమెంటులో పరిణామాలపై మాట్లాడుతూ, కొత్త బిల్లు పేరుతో వాళ్లు పార్లమెంటు ముందుకు వచ్చారని, దానిని మహిళా బిల్లు అని చెబుతున్నారని, అయితే మహిళా బిల్లును 2023లోనే ఆమోదించడం జరిగిందని తెలిపారు. బిల్లు వెనుక అసలు ఉద్దేశం నియోజకవర్గాల పునర్విభజనేనని అన్నారు. పార్లమెంటులో తమిళనాడుకు ప్రాతినిధ్యం తగ్గించడం, దక్షిణాది, ఈశాన్య రాష్ట్రాలను బలహీనపరచడం బిల్లు ఉద్దేశమని, అందువల్లే ఆ బిల్లును తాము ఓడించామని చెప్పారు. భారతదేశం రాష్ట్రాల యూనియన్ అనీ, అన్ని రాష్ట్రాల ను సమానంగా చూడాలని, కేంద్రంలో ప్రతి రాష్ట్రానికి మాట్లాడే అవకాశం, భాష, సంప్రదాయాలను స్వేచ్ఛగా ప్రకటించుకునే వీలుండాలని అన్నారు. బీజేపీ పాలనా విధానం ఇందుకు భిన్నంగా ఉందని, ప్రధానమంత్రి ఒకే దేశం, ఒకే నేత, ఒకే భాష, ఒకే ప్రజ అంటూ రాజ్యాంగంపై దాడి చేస్తున్నారని విమర్శించారు. కేంద్రం గుత్తాధిపత్యాన్ని తమ కూటమి అడ్డుకుంటుందని చెప్పారు. ఢిల్లీ నుంచి తమిళనాడును శాసించాలని బీజేపీ, ఆర్ఎస్ఎస్ అనుకుంటున్నాయని రాహుల్ విమర్శించారు. అయితే ఇందుకు తాము ఎంతమాత్రం అనుమతించేది లేదన్నారు. తమిళనాడు తన భవిష్యత్తును తానే నిర్దేశించుకుంటుందని, తమిళ సంస్కృతి, హక్కులు, భాషా పరిరక్షణలో తాము ప్రజలకు బాసటగా ఉంటామని చెప్పారు. తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ ఏప్రిల్ 23న జరుగనుండగా, మే 4న ఫలితాలు వెలువడతాయి.

## మహిళా సాధికారతకు,పరిపాలనా బలానికి ప్రాతినిధ్య విస్తరణ అవసరం: బీజేపీ నాయకులు గంగుల ఫణి కృష్ణారెడ్డి

### -భవిష్యత్ నియోజకవర్గాల విస్తరణతో మహిళా రిజర్వేషన్ ప్రభావం పెరుగుతుంది: బిజెపి నాయకులు గంగుల ఫణి కృష్ణారెడ్డి



**ఆళ్లగడ్డ ప్రతినిధిఏప్రిల్ 18 నంది పత్రిక** పార్లమెంట్లో మహిళా రిజర్వేషన్ మరియు పరిపాలనా పునర్వ్యవస్థీకరణపై జరుగుతున్న చర్చల నేపథ్యంలో బీజేపీ నాయకులు గంగుల ఫణి కృష్ణ రెడ్డి సమగ్ర దృష్టికోణాన్ని వ్యక్తం చేశారు. ఆయన శనివారం మాట్లాడుతూభారతదేశ పరిపాలనా వ్యవస్థ ఎప్పటికప్పుడు అభివృద్ధి చెందుతూ వచ్చిందని, చిన్న రాష్ట్రాల ఏర్పాటు, జిల్లాల విభజన, స్థానిక సంస్థల విస్తరణ ప్రజలకు చేరువ కావడమేనని ఆయన పేర్కొన్నారు.నియోజకవర్గాల విస్తరణ అవసరమైన చోట పరిపాలనా విభజనను ప్రజాస్వామ్య విస్తరణలో భాగంగా చూడాలని అన్నారు.మహిళా రిజర్వేషన్లను ప్రస్తావిస్తూప్రస్తుతం 543 స్థానాల్లో 33 శాతం రిజర్వేషన్ అమలు చేస్తే సుమారు 181 మహిళా ఎంపీలు మాత్రమే ఉంటారన్నారు. భవిష్యత్తులో 750-900 స్థానాల విస్తరణ తర్వాత అదే రిజర్వేషన్ అమలు చేస్తే 250300 మహిళా ఎంపీలు ఉండే అవకాశం ఉందని వివరించారు. అలాగే, బీజేపీ మరియు దాని మిత్రపక్షాల్లో ఇప్పటికే మహిళల ప్రాతినిధ్యం గణనీయంగా ఎక్కువగా ఉండటం వారి కట్టుబాటును సూచిస్తుందన్నారు. నియోజకవర్గాల విస్తరణ ద్వారాప్రజలకు నాయకుల చేరువ పెరుగుతుందని పరిపాలనా భారం తగ్గడంతో పాటు బాధ్యతాయుత పాలన మెరుగుపడుతుందని తెలిపారు దక్షిణ రాష్ట్రాల ప్రాతినిధ్యం యథాతథంగా కొనసాగుతుందని ఆయన స్పష్టం చేశారు. దేశ భవిష్యత్తు దృష్ట్యా ఈ సంస్కరణలను విస్తృత దృష్టితో పరిశీలించాలని గంగుల ఫణి కృష్ణారెడ్డి అన్నారు.

## ప్రజల దాహర్తి కి జనసేన చలివేంద్రం

### చలివేంద్రం ప్రారంభోత్సవం సందర్భంగా అన్నదాన కార్యక్రమం



**కోవెలకుంట్ల ఏప్రిల్ 18నందిపత్రిక** వేసవి ఎండల తీవ్రత నేపథ్యంలో ప్రజల దాహార్తిని కొంతవరకైనా తీర్చేందుకు జనసేన పార్టీ నాయకులు నడుంబిగించారు. శనివారం కోవెలకుంట్ల జనసేన పిఓసి పత్తి సురేష్, నాయకులు భాస్కర్, దొడియం గుర్రప్ప, కోవెలకుంట్ల వ్యవసాయ మార్కెట్ డైరెక్టర్ చెన్నకృష్ణుడు, నాగ ప్రసాద్ ఆధ్వర్యంలో జమ్మలమడుగు సర్కిల్ లో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం ఎదురుగా శనివారం డొక్కా సీతమ్మ చలివేంద్రం ఏర్పాటు చేశారు. చలివేంద్రం ప్రారంభోత్సవం సందర్భంగా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. వేసవికాలంలో ప్రజల దాహార్తిని దృష్టిలో పెట్టుకొని చలివేంద్రం ఏర్పాటు చేసినట్లు జనసేన నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో కోవెలకుంట్ల టిడిపి నాయకులు మురళి, కొమ్మురాజు, యేసయ్య, నారాయణ, అల్లా బకాష్, అవుకు మండల జనసేన నాయకులు అజిత్ రెడ్డి, బనగానపల్లి జనసేన మండల నాయకులు షేక్షావలి, సంజామల మండల జనసేన నాయకులు చంద్రశేఖర్ మరియు జన సైనికులు లింగం,చందు,శంకర్,దిలీప్, విజయ్ మరియు హమాలీ యూనియన్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# మహిళలను మోసం చేయడంలో కాంగ్రెస్ ఫస్ట్

మహిళా రిజర్వేషన్ బిల్లును ఇండియా కూటమి వ్యతిరేకించినందుకు నిరసనగా శనివారం నిడదవోలులో ఎన్డీఏ కూటమి పక్షాల ఆధ్వర్యంలో నిరసన ర్యాలీ చేపట్టారు. ఈ ర్యాలీలో సీఎం చంద్రబాబు, బీజేపీ ఏపీ అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్, మంత్రులు నిమ్మల రామ్మోహన్ నాయుడు, క ందుల దుర్గేశ్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు ప్రసంగించారు. మహిళలు సరిగా చేయలేరని కొందరు విమర్శిస్తున్నారని, ఆడబిడ్డలే మగవారికంటే ఎక్కువగా సంపాదిస్తున్నారంటే అది మహిళల శక్తి కాదా అని అన్నారు. తల్లికి వందనం, స్త్రీ శక్తి కార్యక్రమాల ద్వారా మహిళలకు చేయూతనిస్తున్నట్లు చెప్పారు. కాంగ్రెస్, మిత్రపక్షాలు సహకరిస్తే మహిళా బిల్లు ఆమోదం పొందేది. మహిళా బిల్లును ఎందుకు ఆమోదించలేదో చెప్పాలని విపక్షాలను నిలదీస్తున్నా. 1996లో దేవెగౌడ హయాంలో బిల్లుకు కాంగ్రెస్ మద్దతిచ్చినా వాళ్లు ఒప్పుకోలేదు. ఆ తర్వాత నాలుగుసార్లు బిల్లు వచ్చినా ఆమోదం పొందకుండా కాంగ్రెస్ అడ్డుకుంది. యూపీఏ హయాంలో రాజ్యసభలో బిల్లు ఆమోదించారు. రాజ్యసభలో భాజపా సమర్థించింది.. మరి అప్పుడు లోక్‌సభలో ఎందుకు తీసుకురాలేదు. అప్పుడే లోక్‌సభలో తీసుకువచ్చి ఉంటే ఆ క్రెడిట్ కాంగ్రెస్‌కే దక్కేది కదా అని అన్నారు. 2023లో మహిళా బిల్లు వచ్చినా.. 2026లో జనగణన జరగాల్సి ఉంది. జనగణన, డీలిమిటేషన్ తర్వాత మహిళా బిల్లుపై ముందుకెళ్లాలి. దక్షిణాది రాష్ట్రాలకు అన్యాయం జరుగుతుందని ఆరోపిస్తున్నారు. వాజ్‌పేయీ హయాంలో 1971 జనాభా లెక్కల ప్రకారం ముందుకెళ్లారు. ప్రజలను తప్పుదోవ పట్టించి మహిళలకు రిజర్వేషన్లు దక్కకుండా చేశారు. ఇది దేశద్రోహం.. మహిళలకు చేసిన దగా, మోసమని హెచ్చరిస్తున్నా అని చంద్రబాబు ఆగ్రహం వ్యక్తం చేశారు. మహిళా సాధికారతలో ఏపీ ముందంజలో ఉందని సీఎం చంద్రబాబు వ్యాఖ్యానించారు. మహిళలకు చట్టసభల్లో రిజర్వేషన్లు పెట్టాలని కేంద్ర ప్రభుత్వం భావిస్తే కాంగ్రెస్ అడ్డుపడిందని పేర్కొన్నారు. ఈ పోరాటానికి దేశవ్యాప్త నిరసన నిడదవోలు నుంచి మొదలైందని తెలిపారు. నిడదవోలు పర్యటన చరిత్రలో నిలిచిపోతుందని చెప్పుకొచ్చారు. మహిళా రిజర్వేషన్ బిల్లును ప్రధానమంత్రి నరేంద్రమోదీ 2023లో తీసుకువచ్చారని సీఎం చంద్రబాబు ప్రస్తావించారు. ఈ బిల్లు అమల్లోకి రావాలంటే, 2026లో జనగణన జరగాల్సి ఉందని తెలిపారు. అలాంటి బిల్లుకు ఇండియా కూటమి నేతలు ఎందుకు మద్దతు ఇవ్వలేదని నిలదీశారు. దక్షిణాది రాష్ట్రాలకు నియోజకవర్గాల పునర్విభజన బిల్లుతో నష్టం జరుగుతోందని ఇండియా కూటమి నేతలు అంటున్నారని.. ఈ విషయంలో ప్రధాని మోదీ, కేంద్ర హోంమంత్రి అమిత్ షా సమాధానం చెప్పారని తెలిపారు. ప్రస్తుత పరిణామాలు చూస్తుంటే తనకు బాధ వేస్తోందని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు. మహిళలకు స్థానిక సంస్థల ఎన్నికల్లో రిజర్వేషన్లు, సమాన ఆస్తి హక్కును దివంగత మాజీ సీఎం నందమూరి తారక రామారావు కల్పించారని ఉద్ఘాటించారు. ఏపీ డ్వాక్రా మహిళలు దేశ వ్యాప్తంగా నెంబర్ వన్‌గా పనిచేస్తున్నారని ప్రశంసించారు. వరకట్న సమస్య పోయిందని చెప్పుకొచ్చారు. ఆడబిడ్డలే భర్త కంటే ఎక్కువ సంపాదిస్తున్నారంటే, అది ఆడబిడ్డల శక్తి అని తెలిపారు. కాంగ్రెస్, దాని మిత్రపక్షాలు అనుకుని ఉంటే మహిళా రిజర్వేషన్ బిల్లు పార్లమెంట్‌లో పాసయ్యేదని.. కానీ ఎందుకు అడ్డుకున్నారని ప్రశ్నించారు. మహిళా రిజర్వేషన్ల బిల్లు ఈ నాటిది కాదని చెప్పుకొచ్చారు. మహిళలకు ఎప్పుడు న్యాయం చేయని పార్టీ, ద్రోహం చేస్తున్న పార్టీ కాంగ్రెస్ అని సీఎం చంద్రబాబు ధ్వజమెత్తారు. మహిళలకు రిజర్వేషన్లు వచ్చేవరకు పోరాటం చేస్తానని స్పష్టం చేశారు.

# ఏపీకి కొత్త రైల్వే లైన్లు..

ఈ కొత్త లైన్లు రాష్ట్రంలోని వివిధ ప్రాంతాలను అనుసంధానిస్తూ ప్రయాణికులకు, సరుకు రవాణాకు ఎంతో ప్రయోజనకరంగా ఉంటాయని తెలిపారు. అంతేకాకుండా, అన్నవరం, అంతర్వేది, ద్రాక్షారామం వంటి ప్రముఖ ఆధ్యాత్మిక క్షేత్రాలకు వెళ్లే భక్తులకు మెరుగైన ప్రయాణ సౌకర్యం అందుబాటులోకి వస్తుందని ముఖ్యమంత్రి అన్నారు. ఈ ప్రాజెక్టు రాష్ట్ర పారిశ్రామిక వృద్ధికి, ఓడరేవు ఆధారిత ఆర్థిక వ్యవస్థల అభివృద్ధికి కీలకమని అభిప్రాయపడ్డారు. స్వర్ణాంధ్ర, వికసిత్ భారత్ లక్ష్యాల సాధన దిశగా ఈ ప్రాజెక్టులు మరో ముందడుగు అని చంద్రబాబు పేర్కొన్నారు.

# పవన్ కల్యాణ్‌కు తీవ్ర అస్వస్థత...

ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి, జనసేన అధినేత పవన్ కల్యాణ్‌కు శనివారం సాయంత్రం శస్త్రచికిత్స జరిగింది. గత కొంతకాలంగా అనారోగ్య సమస్యలతో బాధపడుతున్న ఆయన, శుక్రవారం ఉదయం అధికారులతో సమావేశంలో ఉండగా తీవ్ర అస్వస్థతకు గురయ్యారు. దీంతో ఆయనను వెంటనే ఆసుపత్రికి తరలించారు.వ్యక్తిగత వైద్యుల సూచన మేరకు శుక్రవారం నాటి అధికారిక కార్యక్రమాలను కూడా పవన్ కల్యాణ్ రద్దు చేసుకున్నారు. ఆసుపత్రిలో ఆయనకు వైద్య పరీక్షలతో పాటు ఎంఆర్ఐ కూడా నిర్వహించారు. రిపోర్టులను సమీక్షించిన వైద్యులు, శస్త్రచికిత్స అవసరమని నిర్ధారించి విజయవంతంగా పూర్తి చేశారు.వారం నుంచి పది రోజుల పాటు విశ్రాంతి తీసుకున్న తర్వాత పవన్ కల్యాణ్ తిరిగి అధికారిక కార్యక్రమాల్లో పాల్గొనవచ్చని వైద్యులు తెలిపారు. అయితే, ఆయన పూర్తిస్థాయిలో కోలుకోవడానికి గణనీయమైన సమయం పడుతుందని, దీర్ఘకాలికంగా జాగ్రత్తలు పాటించాల్సి ఉంటుందని స్పష్టం చేశారు. ఈ వివరాలను జనసేన అధ్యక్షుడి రాజకీయ కార్యదర్శి పి. హరిప్రసాద్ ఒక ప్రకటనలో వెల్లడించారు. కాగా, పవన్ కల్యాణ్‌కు హైదరాబాద్ అపోలో ఆసుపత్రిలో శస్త్రచికిత్స నిర్వహించినట్టు తెలుస్తోంది.

## దత్తపుత్రుడు జగన్ గారి తెర తొలగింది: షర్మిల

వైసీపీ అధ్యక్షుడు జగన్ పై ఏపీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. బీజేపీతో జగన్ అక్రమ పొత్తు బట్టబయలైందని, విపక్షం ముసుగులో ఉన్నది ఆర్ఎస్ఎస్ పక్షమేనని తేలిపోయిందని ఆమె ధ్వజమెత్తారు. "దత్తపుత్రుడు జగన్ గారి తెర తొలగింది" అంటూ ఘాటు వ్యాఖ్యలు చేశారు. రాజ్యాంగ పరిరక్షణ కంటే బీజేపీ భజనే జగన్‌కు ముఖ్యమా అని ఆమె ప్రశ్నించారు. పార్లమెంటులో ప్రవేశపెట్టిన అక్రమ డీలిమిటేషన్ బిల్లుకు మద్దతు పలికినందుకు జగన్ సిగ్గుపడాలని అన్నారు.తన ఐదేళ్ల పాలనలో చేసిన అవినీతి, కేసుల నుంచి రక్షణ పొందేందుకే జగన్ బీజేపీకి బానిసగా మారారని షర్మిల తీవ్ర ఆరోపణలు చేశారు. "కేసుల నుంచి రక్షణ కోసం బానిసగా బ్రతకాలా? బీజేపీ బిల్లులకు గొర్రెలా గుడ్డిగా తలాడించాలా? మోదీ మెప్పుకోసం సొంత కాకిలెక్కలు అల్లాలా?" అని నిలదీశారు. మహానేత వైఎస్ఆర్ సిద్ధాంతాలను, విలువలను జగన్ మంటగలిపారని, దీనిపై ఆయన ఆత్మవిమర్శ చేసుకోవాలని హితవు పలికారు. రాజ్యాంగానికి విఘాతం కలిగించే బిల్లును విపక్షాలు అడ్డుకుంటే, ఆ బిల్లును అడ్డుకోవడం ద్వారా ఏం సాధించారని జగన్ ప్రశ్నించడం హాస్యాస్పదంగా ఉందని ఎద్దేవా చేశారు. ఈ దొంగ బిల్లుకు ఓటేసి జగన్ ఏం సాధించారని, కోట్లాది ఆంధ్రప్రదేశ్ ప్రజల మనోభావాలను గాయపరిచారని మండిపడ్డారు. మహిళా రిజర్వేషన్ బిల్లును డీలిమిటేషన్‌కు ముడిపెట్టడం జగన్ అవివేకానికి నిదర్శనమని షర్మిల అన్నారు. మహిళల 33 శాతం రిజర్వేషన్లకు కాంగ్రెస్ పార్టీ సహా ఎవరూ వ్యతిరేకం కాదని, కానీ బీజేపీ ప్రభుత్వం దాని అమలును ఆలస్యం చేసేందుకే డీలిమిటేషన్, జనాభా లెక్కలు అనే నిబంధనలు పెట్టిందని ఆరోపించారు. మహిళా రిజర్వేషన్లు, నియోజకవర్గాల పునర్విభజనపై తమ పార్టీ వైఖరి స్పష్టంగా ఉందని తెలిపారు. 2026 జనాభా లెక్కలు, కులగణన పూర్తయ్యాక, ఆ గణాంకాల ఆధారంగా ఎస్సీ, ఎస్టీ, ఓబీసీలకు న్యాయం చేస్తూ రిజర్వేషన్లు అమలు చేయాలని డిమాండ్ చేశారు. తక్షణమే ప్రస్తుతమున్న 543 లోక్‌సభ స్థానాలకే మహిళా రిజర్వేషన్లను వర్తింపజేయాలని కాంగ్రెస్ పార్టీ కోరుతోందని వివరించారు. అధికారిక గణాంకాలు లేకుండానే సీట్లు పెంచి దేశాన్ని ఉద్ధరిస్తున్నామని బీజేపీ చెబితే, జగన్ గుడ్డిగా నమ్మడం రాష్ట్ర ప్రజలను మోసం చేయడమేనని షర్మిల అన్నారు. ఆంధ్రప్రదేశ్‌లో బీజేపీ అంటే బాబు, జగన్, పవన్ అని, ఈ మూడు పార్టీలూ మోదీ మెప్పుకోసమే పనిచేస్తున్నాయని ఆరోపించారు. రాష్ట్రంలో నిజమైన ప్రతిపక్షం కాంగ్రెస్ పార్టీ మాత్రమేనని, ప్రజల హక్కుల కోసం పోరాడుతున్నది తామేనని ఆమె పేర్కొన్నారు.

## అంగన్వాడి టీచర్ పద్మ మృతి బాధాకరం....

**చాగలమర్రి ఏప్రిల్ 18 నంది పత్రిక** మండల కేంద్రమైన చాగలమర్రిలోని బుగ్గరస్తా వీధి 5 వ అంగన్వాడి కేంద్రం అంగన్వాడి టీచర్ పద్మ మృతి బాధాకరమని ఏఐటియుసి అనుబంధ సంస్థ అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ అసోసియేషన్ రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ చంద్రకళ అన్నారు. శనివారం మృతి చెందిన పద్మ ఇంటికి చేరుకుని నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అంగన్వాడి టీచర్ పద్మ 24 సంవత్సరాల నుండి టీచరుగా విధులు నిర్వహిస్తూ లబ్ధిదారుల పట్ల ఓర్పు సహనం కలిగి పౌష్టికాహారం, ఆరోగ్య సలహాలు, పలు సూచనలు ఇవ్వడంలో ఆసక్తి కలిగి విధుల పట్ల అంకిత భావం కలిగి ఉండేదన్నారు. పద్మావతి పట్ల ఆళ్లగడ్డ ఐసిడిఎస్ ప్రాజెక్టు అధికారిని తేజేశ్వరి, సంతాపం తెలుపుతూ ప్రభుత్వం నుండి మంజూరయ్యే నిధులను మంజూరు చేస్తామని కుటుంబ సభ్యులకు తెలిపారు. సూపర్వైజర్ సుశీల, అంగన్వాడి టీచర్లు హసీనా వహీదా, ఇందుమతి, మై మూన్, రహమత్, మండల కేంద్రంలోని పలువురు టీచర్లు, వివిధ గ్రామాల అంగన్వాడి టీచర్లు సంతాపం తెలిపారు. కుటుంబ సభ్యులను ఓదార్చారు.



# బిడ్డల విజయం వెనుక తల్లిదండ్రుల త్యాగం వెలకట్టలేనిది.





## శ్రీ శాంతినికేతన్ విద్యార్థుల ఐఐటి ఒలింపియాడ్ స్టేట్ ర్యాంకుల ప్రభంజనం

**నంద్యాల సిటీ బ్యూరో ఏప్రిల్ 18 (నంది పత్రిక )** నంద్యాల పట్టణంలోని క్రాంతినగర్ క్యాంపస్ శ్రీ శాంతినికేతన్ గ్రూప్ ఆఫ్ స్కూల్స్ విద్యార్థులు రాష్ట్ర స్థాయి ఐఐటి ఒలింపియాడ్ పరీక్షల్లో అఖండ విజయం సాధించారు. ఈ అద్భుత విజయాన్ని పురస్కరించుకుని పాఠశాల ప్రాంగణంలో విజయీభవ పేరిట మెరిట్ అవార్డుల ప్రదానోత్సవాన్ని అత్యంత వైభవంగా నిర్వహించారు.

**విజయీభవ: ఐఐటి ఒలింపియాడ్ విజేతలకు నగదు పురస్కారాల వెల్లువ** విద్యార్థుల అసాధారణ ప్రతిభను గుర్తించిన పాఠశాల చైర్మన్ సుధాకర్ విజేతలకు భారీ నగదు బహుమతులను అందజేశారు. ఐఐటి ఒలింపియాడ్‌లోని ఏకంగా 5 విభాగాల్లో స్టేట్ ర్యాంకులు సాధించి రికార్డు సృష్టించిన జె.సి. సంతోష్ (8వ తరగతి) కు ₹10,000/- నగదు పురస్కారాన్ని అందజేశారు. అలాగే, ఖ-ూూ లో స్టేట్ ఫస్ట్ ర్యాంక్ సాధించిన ఎన్. కార్తీక్ (7వ తరగతి) మరియు మూడు ఒలింపియాడ్లలో స్టేట్ ర్యాంకులు సాధించిన ఎస్. హరిచరణ్ (9వ తరగతి) లకు తలా ₹5,000/- నగదు బహుమతులు అందజేసి సత్కరించారు.

**విజయీభవ: ఆత్మీయ సన్మానంలో తల్లిదండ్రులు** ఈ వేడుకలో భాగంగా ఐఐటి ఒలింపియాడ్ రాష్ట్ర స్థాయి ర్యాంకులు సాధించిన సుశాంత్, మబాషా, సంతోష్, రామ తేజస్వర్, డేవిడ్ రాజు, జస్వంత్ రెడ్డి, మహిధర్, అఖిల్, లోహిత్ నాయక్ మరియు హర్షలను వారి తల్లిదండ్రులతో సహా ఘనంగా సన్మానించారు. "బిడ్డల విజయం వెనుక తల్లిదండ్రుల త్యాగం వెలకట్టలేనిది" అని ఈ సందర్భంగా చైర్మన్ సుధాకర్ పేర్కొన్నారు. విజయానికి సంకేతంగా చైర్మన్ గారు మరియు విద్యార్థులు కలిసి సక్సెస్ కేక్ కట్ చేశారు. అనంతరం విద్యార్థులందరూ ఏకకంఠంతో చేసిన విజయీభవ నినాదాలతో పాఠశాల ప్రాంగణం మారుమోగిపోయింది. పాఠశాల కరస్పాండెంట్ రమ్య రెడ్డి గారు ప్రిన్సిపాల్ మరియు ఉపాధ్యాయ బృందం పాల్గొన్న ఈ కార్యక్రమం విద్యార్థుల్లో సరికొత్త ఉత్సాహాన్ని నింపింది. శాంతినికేతన్ అందిస్తున్న నాణ్యమైన ఐఐటి ఫౌండేషన్ శిక్షణ వల్లే రాష్ట్ర స్థాయి ర్యాంకులు సాధించగలిగామని తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేశారు.





# విద్యార్థులనుప్రభుత్వ బడుల్లో చేర్పించండి ..

## ఎంఈఓ వెంకటస్వామి రెడ్డి.




**రుద్రవరం ప్రతినిధి ఏప్రిల్ 18 (నంది పత్రిక):** విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తుకు ప్రభుత్వ పాఠశాలల్లోనే విద్యార్థులను చేర్పించాలని మండల విద్యాశాఖ అధికారి వెంకటస్వామి రెడ్డి అన్నారు. శనివారం మండలం లోని కోటకొండ మరియు మండల కేంద్రమైన రుద్రవరంలో 'బడిబాట' కార్యక్రమంలో భాగంగా ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంఈఓ మాట్లాడుతూ, ప్రభుత్వం కల్పిస్తున్న ఉచిత విద్య, నాణ్యమైన వసతులను ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలని కోరారు. గ్రామంలోని వీధివీధినా తిరుగుతూ, పిల్లలను ప్రభుత్వ బడుల్లోనే చేర్పించాలని తల్లిదండ్రులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో కోటకొండ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు గుర్రప్ప ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని నినాదాలు చేశారు.




# శ్రీశైలం దేవస్థానం లో వెండి నాగాభరణం





**శ్రీశైలం ఏప్రిల్ 18 ( నంది పత్రిక)** శ్రీ యం. నవ్యరవీంద్రారెడ్డి, హైదరాబాద్ వారు అయిదు శిరస్సులతో కూడిన వెండి నాగాభరణాన్ని దేవస్థానమునకు సమర్పించారు. వెండి నాగాభరణం బరువు 2 కేజీల 400 గ్రాములు.ఆలయ ప్రాంగణములోని ఆశీర్వచన మండపములో దాతలు వీటిని అమ్మవారి ఆలయ ప్రధానార్చకులు విజయస్వామి, ఉప ప్రధానార్చకులు యం. శివశంకరయ్య, పర్యవేక్షకులు గంజి రవి, అమ్మవారి ఆలయం ఇన్‌స్పెక్టర్ కె. మల్లికార్జునలకు అందజేశారు. అనంతరం వీరికి తగు రశీదును అందజేసి వేదాశీర్వచనముతో శ్రీస్వామిఅమ్మవార్ల శేషవస్త్రాలను, ప్రసాదాలు అందజేయడం జరిగింది.

# జలసంరక్షణ మనందరి బాధ్యత.

## ఎమ్మెల్యే ఆరణి.



**తిరుపతి బ్యూరో చీఫ్ ఏప్రిల్ 18నంది పత్రిక** జల సంరక్షణ మనందరి బాధ్యత అని, ఆ దిశగా అందరూ కృషి చేయాలని తిరుపతి ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు పిలుపునిచ్చారు. స్వర్ణ ఆంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర లో భాగంగా శనివారం చెన్నారెడ్డి కాలనిలోని కృష్ణమ నాయుడు పుష్కరిణి జలధార - జల హారతి కార్యక్రమాన్ని నిర్వహించి హారతులు సమర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రతి శనివారం రాష్ట్ర ప్రభుత్వం పిలుపు మేరకు జలధార - జల హారతి కార్యక్రమాన్ని నిర్వహించామని తెలిపారు. ప్రతి శనివారం ఒక నినాదంతో ముందుకు వచ్చి ప్రజల్లో శుభ్రతపై చైతన్యం కలిగితున్నామని తెలుప్పారు. ఈ నెల వర్షపు నీటి పరిరక్షణ, ఇంకుడు గుంతల ఏర్పాటు, భూగర్భ జలాల పరిరక్షణ పై ప్రజలకు అవగహన కల్పిస్తున్నామని తెలిపారు. స్వర్ణ ఆంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర లో అందరూ భాగస్వాములై పరిసరాల పరిశుభ్రతతో పాటు ఇండ్లు కూడా శుభ్రంగా ఉంచుకోవాలని తెలిపారు. అదనపు కమిషనర్ శారదా దేవి మాట్లాడుతూ నీటి పరిరక్షణతో మానవ మనుగడ సాధ్యమని, నీరు ఎక్కడ అందుబాటులో ఉంటే అక్కడ అభివృద్ధి జరిగితుందని తెలిపారు. భూగర్భ జలాల పెంపు, వర్షపు నీటిని నిల్వ చేసేందుకు ఇంకుడు గుంతలు ఏర్పాటు చేసుకోవాలని తెలిపారు. వీటిపై అవగాహన కల్పిస్తూ నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో కృష్ణమ నాయుడు పుష్కరిణిలో జలధార - జలహారతి కార్యక్రమం నిర్వహించామని తెలిపారు. వేసవిలో నీటిని వృధా చేయకుండా పొదుపుగా వాడుకోవాలని ప్రజలకు పిలుపునిచ్చారు. నీటి సంరక్షణ, భూగర్భ జలాల పెంపుకు కృషి చేస్తామని ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో యాదవ కార్పొరేషన్ చైర్మన్ నరసింహ యాదవ్, రాష్ట్ర నాయీ బ్రాహ్మణ కార్పొరేషన్ చైర్మన్ రుద్రకోటి సదాశివం, మాజీ డిప్యూటీ మేయర్ ఆర్.సి.మునికృష్ణ, నరేంద్ర, డిప్యూటీ కమిషనర్ అమరయ్య, సూపరింటెండెంట్ ఇంజనీర్ శ్యాంసుందర్, మునిసిపల్ ఇంజినీర్లు తులసి కుమార్, గోమతి, హెల్త్ ఆఫీసర్ డాక్టర్ యువ అన్వేష్, రెవిన్యూ అధికారులు సేతు మాధవ్, రవి, హార్టికల్చర్ ఆఫీసర్ హరికృష్ణ, ఫైర్ ఆఫీసర్ శ్రీనివాసులు, సిబ్బంది, ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# తల్లి బిడ్డల ఆరోగ్యమే లక్ష్యంగా పోషణ్ పక్వాడ.



**రుద్రవరం ప్రతినిధి ఏప్రిల్ 18 (నంది పత్రిక):** అంగనవాడి కేంద్రాలలో తల్లి బిడ్డల ఆరోగ్యం లక్ష్యంగా పోషణ్ పక్వాడా కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని అంగన్వాడి కార్యకర్తలు సునీత, సుబ్బలక్ష్మి అన్నారు. శనివారం పోషణ్ పక్వాడ కార్యక్రమంలో భాగంగా నరసాపురం 1, నరసాపురం 2 అంగన్వాడి కేంద్రాలలో కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ కార్యకర్తలు మాట్లాడుతూ తల్లి బిడ్డ ల ఆరోగ్యం మే లక్ష్మగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కృషి చేస్తున్నా యి ఈ నెల 9తేది నుండి 29 వరకు నిర్వహించేందుకు ఏ ర్పాట్లు చేశారు. అంగన్వాడీ లో ఉన్నపిల్ల లకు కచ్చితమైన ఆరోగ్యం అందించే విదంగా పోశకాలు వున్న ఆహారం ఇవ్వడమే కాకుండా 5 సంవత్సరాలు పూర్తి చేసుకున్న చిన్నారుల ను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించే విదంగా కృసి చేయాలనీ ఇప్పటికే అధికారులు సూచించారు. ప్రస్తుతం పిల్లలు అధిక జంక్ ఫుడ్ కు దగ్గరై ఆరోగ్యనికి దూరంగా మారుతున్న రు ఈ క్రమం లో నే ఎక్కువ మంది ఉభాకాయం దృష్టి లోపం బలహీనత కు దారి తీస్తున్నాయి. వీటన్నిటిని అధికమించాలంటే మహిళా గర్భం దాల్చినప్పటి నుండి అంగన్వాడీ లో పర్యవేక్షణ ఉండాలి ప్రారంభం దశనునుంచే పోశకాలు అందించే ఆహారం గర్భిణీ కి ఇవ్వాలి అందువల్ల నే తల్లి బిడ్డ ఆరోగ్యం గ వుంటారు. ఈ కార్యక్రమంలో హెల్త్ అసిస్టెంట్ సుబ్బ నరసమ్మ ఆశ, ఆయాలు తల్లులు చిన్నారులు పాల్గొన్నారు.

# థెరిసా కళాశాల విద్యార్థులను అభినందించిన ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర రెడ్డి గారు.



ఇటీవల విడుదలైన ఇంటర్మీడియట్ ఫలితాల్లో రాష్ట్ర స్థాయిలో ఉత్తమ ప్రతిభ కనబరచిన ఆత్మకూరు పట్టణానికి చెందిన థెరిసా జూనియర్ కళాశాల విద్యార్థినిలు ూా. వెంకట గౌరీ ( 989/1000 ), దీ. సుప్రజ ( 986 / 1000 ), ూ. తనుశ్రీ (449 / 455 ) లను శ్రీశైలం ఎమ్మెల్యే శ్రీ బుడ్డా రాజశేఖర రెడ్డి గారు వేల్పనూరు నందు అభినందించి, సత్కరించారు. లక్ష్య సాధనలో విద్యార్థులు చూపే పట్టుదలే వారిని ఉన్నత శిఖరాలకు చేరుస్తుంది అని ఎమ్మెల్యే గారు ఈ సందర్భంగా విద్యార్థుల్లో ఉత్సాహం నింపారు. మెరుగైన విద్యతోనే సమాజంలో గొప్ప మార్పు సాధ్యమని, ఇతర విద్యార్థులకు వీరు స్ఫూర్తిగా నిలవాలని ఆయన పేర్కొన్నారు. ఈ విజయంలో కీలక పాత్ర పోషించిన కళాశాల చైర్మన్ వసుంధర, డైరెక్టర్ సాయి ప్రణీత్, అధ్యాపక బృందాన్ని ఆయన ప్రశంసించారు.

## పిల్లలను మంచి వాతావరణం లో పెంచాలి... సూపర్వైజర్ సుశీల.

**చాగలమర్రి ఏప్రిల్ 18 నంది పత్రిక** గర్భస్థ శిశువు నుండి తల్లితోపాటు తండ్రి కూడా ప్రశాంతమైన వాతావరణం లో ఉంటూ మాతా శిశువు మానసికంగా, శారీరకంగా అభివృద్ధి చెందే విధంగా కుటుంబ సభ్యులు సహకరించాలని ఐసిడిఎస్ మండల సూపర్వైజర్ సుశీల తెలియజేశారు. శనివారం ముత్యాలపాడు గ్రామంలో చెరువు కట్టమీద గంగమ్మ దేవాలయం దగ్గర ప్రజలు, అధికారులను సమావేశపరిచి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు మాతా శిశు సంరక్షణపై విడుదల చేసిన అను కార్యక్రమాలను తెలియజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కాలా అనుగుణంగా పిల్లలకు అవసరమయ్యే ఆహారం ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామంలోని రైతులు, మహిళలతో పాటు అధికారులు అంగన్వాడి టీచర్లు, అంగన్వాడి సహాయకులు పాల్గొన్నారు.

# రెండో విడత జనగణ పై శిక్షణా తరగతులు



**జూపాడుబంగ్లా :ఏప్రిల్: 18: (నంది పత్రిక)** మండల కేంద్రమైన ప్రభుత్వ పాఠశాలలో జనగణ పై తాసిల్దార్ చంద్రశేఖర్ నాయక్ ఎంపీడీవో గోపికృష్ణ ఎన్యూమటేటర్లు, సూపర్వైజర్లకు శిక్షణ తరగతులు నిర్వహించారు. మొత్తం 41 మందికి మందికి శిక్షణ అందిస్తుండగా తొలిరోజు పూర్తిస్థాయిలో శిక్షణతో హాజరైన ఎన్యూమటేటర్లు మరియు సూపర్వైజర్లు పాల్గొన్నారు. క్షేత్రస్థాయిలో శిక్షణ బృందం హెచ్ ఎల్ ఓ యాప్ పై శిక్షణ ఇవ్వనున్నట్లు ఫీల్డ ట్రైలర్ల షాజాద్, స్వామి నాదన్ తెలిపారు. క్షేత్రస్థాయిలో జనగణ పక్కగా జరిగేలా జాగ్రత్తలు తీసుకోవాలని తాసిల్దార్ చంద్రశేఖర్ నాయక్ ఎంపీడీవో గోపికృష్ణ డిప్యూటీ ఉపగనాంక అధికారి నాగరాజు తెలిపారు. ఇండ్ల గణను విజయవంతం చేయాలని డీటీలు సత్యదీప్ నాగన్న లో కోరారు. తమ ఇంటికి ఎన్యుమరైటర్లకు ఆ నెంబర్లు చూపించి గణన పూర్తి చేసుకోవాలని తెలిపారు.

## ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య..

**చాగలమర్రి ఏప్రిల్ 18 నంది పత్రిక** మండల పరిధిలోని మద్దూరు గ్రామంలో బడి పిలుస్తోంది'కార్యక్రమంలో భాగంగా శనివారం గ్రామ పురవీధులలో విద్యార్థులతో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా మండల విద్యాశాఖ అధికారి శేషశైనా రెడ్డి మాట్లాడుతూ కార్పొరేట్ పాఠశాలలకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య అందించడం జరుగుతోందని విద్యార్థినీ విద్యార్థులను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలని గ్రామస్తులను కోరారు. ఈ సందర్భంగా ప్రభుత్వ పాఠశాలల యొక్క ప్రత్యేకతలను వివరించే కరపత్రములను పిల్లల తల్లిదండ్రులకు ఇంటింటా పంపిణీ చేయడం జరిగిందన్నారు. ఈ ర్యాలీలో ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు మహబూబ్ బాషా, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రవీంద్రారెడ్డి, ఉపాధ్యాయులు రవిశంకర్ రెడ్డి, మౌలాలి, షరీఫ్, సురేష్ బాబు, శ్రీనివాసమూర్తి, సుధా కుమారి, కవిత తదితరులు పాల్గొన్నారు.

# విహెచ్ పీ ఆధ్వర్యంలో నిరసన ప్రదర్శన

**నంద్యాల ప్రతినిధి. ఏప్రిల్ 18. (నంది పత్రిక ):** మహారాష్ట్ర రాష్ట్రంలోని నాసిక్ లో ఉన్న సాఫ్ట్వేర్ కంపెనీలో లవ్ జిహాద్ పేరుతో వ్యవస్థీకృతంగా హిందూ అమ్మాయిలని టార్గెట్ చేసుకొని మతమార్పిడులు చేసిన సంఘటన భారతదేశంలోని హిందూ సమాజాన్ని కుదిపివేసింది.ఈ సందర్భంగా విహెచ్ పీ నంద్యాల నగరంలో నిరసన ప్రదర్శన చేస్తూ డిఎస్పీ కి వినతి పత్రం అందజేశారు.అమ్మాయిలు లవ్ జహాత్ బారిన పడకుండా తల్లిదండ్రులు అమ్మాయిలకు తగు సూచనలు చేయాలని అధ్యక్షులు బుగ్గన చంద్రమౌళి తెలిపారు.అమ్మాయిలకు సరైన వయసులో పెళ్లి చేయడం వల్ల నష్ట నివారణ చేసుకోవచ్చని ఈ సందర్భంగా వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు వర్ధన్ రెడ్డి రాష్ట్ర బజరంగ్దళ్ కన్వీనర్ పోలేపల్లి సందీప్ జిల్లా బజరంగ్దళ్ కన్వీనర్ సమతం రాజశేఖర్ రెడ్డి పాల్గొన్నారు.



# మొక్కుబడిగా పాజిటివ్ ఆంధ్ర ప్రోగ్రాం





## ప్రజల భాగస్వామ్యం నిల్

**బండి ఆత్మకూరు నంది పత్రిక ఏప్రిల్ 18 :** నీటి సంరక్షణపై ప్రజలకు అవగాహన కల్పించాలి. అన్ని గ్రామ పంచాయతీలలో వాటర్ పాజిటివ్ అనే తీమ్ తో తప్పనిసరిగా కార్యక్రమాన్ని చేపట్టాలి. స్వచ్ఛ ఆంధ్ర స్వస్థ ఆంధ్ర లో భాగంగా వాటర్ పాజిటివ్ ఆంధ్ర కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించాలంటూ రాష్ట్ర పంచాయతీరాజ్ కమిషనర్ ఉత్తర్వులు జారీ చేశారు. వర్షపు నీటి సంగ్రహణ పద్ధతులు, పునరుద్ధరణ చెరువులు కుంటలు శుభ్రపరచడం, మరియు సంరక్షణ సోప్ పిట్స్, డ్రైనేజీ నిర్వహణ, నీటి వృధా నివారణ చర్యలు, ప్రత్యేకించి నీటి సంరక్షణ పై ప్రజలకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని కమిషనర్ ఆదేశాలలో పేర్కొన్నారు. అయితే కమిషనర్ ఉత్తర్వులు బేఖాతరు అయ్యాయి. బండి ఆత్మకూరు మండలంలో ఈ కార్యక్రమం పై సంబంధిత అధికారులు అలసత్వంగా అవగాహనరాహిత్యంగా ప్రవర్తించారు. గ్రామాలలో ఈ కార్యక్రమాన్ని పర్య వేక్షించేందుకుగాను మండల స్థాయిలో ఉన్న అధికారులను గ్రామపంచాయతీలకు ప్రత్యేక అధికారులుగా నియమించారు. వీరి పర్యవేక్షణలోనే కార్యక్రమం జరగాల్సి ఉండగా చాలా గ్రామపంచాయతీలకు సంబంధించిన కొందరు ప్రత్యేక అధికారులు కార్యక్రమానికి డుమ్మా కొట్టారు. బండి ఆత్మకూరులో వాటర్ పాజిటివ్ ఆంధ్ర కార్యక్రమాన్ని చిన్న చెరువు వద్ద చేపట్టారు. కార్యక్రమానికి స్పెషల్ ఆఫీసర్ లీలావతి వస్తున్నారని తెలిసి, తాసిల్దార్ పద్మావతమ్మ, రెవిన్యూ సిబ్బంది, సచివాలయ సిబ్బంది గంట ముందుగానే ఆ ప్రాంతానికి చేరుకున్నారు. అప్పటికే సూర్య భగవానుడు తన ప్రతాపాన్ని చూపుతూ ఉండటంతో, అధికార యంత్రాంగం ఎండ వేడిమికి తాళలేక తల్లడిల్లిపోయారు. తాసిల్దార్ పద్మావతమ్మ గొడుగు నీడన సేద తీరాల్సి వచ్చింది. తర్వాత వచ్చిన స్పెషల్ ఆఫీసర్ లీలావతి అధికారులతో కలిసి ప్రతిజ్ఞ కార్యక్రమంలో పాల్గొన్నారు. అవగాహన కార్యక్రమాలకు గుర్తింపు ఉండాలి కాబట్టి, చెరువుగట్లపై పిచ్చి మొక్కలు కోస్తున్నట్లుగా ఫోటోలు దిగారు. ప్రతి గ్రామంలో ప్రజల భాగస్వామ్యంతో నిర్వహించిన పనులు సాస పోగ్రామ్ లో అప్లోడ్ చేయాలి కాబట్టి ఈ తంతును నిర్వహించారు. జరిగిన కార్యక్రమంలో అధికార యంత్రాంగం, హరిత రాయబారులు తప్ప ప్రజలెవరు పాల్గొనలేదు. చిన్న చెరువు వద్ద కు స్పెషల్ ఆఫీసర్ వస్తున్నారు కాబట్టి, ఆయా గ్రామాలకు ప్రత్యేక అధికారులుగా నియమితులైన అధికారులు కొందరు తమకు కేటాయించిన గ్రామాలను వదిలి చిన్న చెరువు వద్ద జరిగిన కార్యక్రమంలో పాల్గొనిన సంఘటన విమర్శలకు దారితీసింది. మండలంలో కొన్ని గ్రామాల అధికారులు కార్యక్రమాన్ని పరవాలేదు అన్న రీతిలో నిర్వహించారు. ఏ కోడూరు గ్రామంలో ప్రత్యేక అధికారి వాసుదేవుడు ఆధ్వర్యంలో పంచాయతీ కార్యదర్శి భార్గవి గ్రామంలో పలుచోట్ల నీటి సరఫరాకు సంబంధించిన లీకులకు మరమ్మతులు చేయించారు. పంట కాలువలలో మట్టి తొలగించే చేపట్టారు. గ్రామంలో డ్రైనేజీలలో పూడుకున్న పూడికను తీయించారు. నీటిని వృధా చేయకుండా ప్రజలు సంరక్షించుకోవాలని సూచించారు. గాలి చెన్నయ్యపాలెం గ్రామంలో ప్రత్యేక అధికారి పురుషోత్తం ఆధ్వర్యంలో పారిశుధ్యం పనులను చేపట్టారు. ఎస్సీ కాలనీలో డ్రైనేజీలలో పూడికతీత పనులను చేయించారు. లింగాపురం గ్రామంలో ప్రత్యేక అధికారి మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో దిగుడుబావిలో క్లోరినైజేషన్ చేయించారు. పూడిక తీసే పనులను చేపట్టారు. బి. కో దూరు, వెంగళ్రెడ్డిపేట గ్రామాల పరిధిలో ఉన్న పంట కాలువలను శుభ్రం చేసుకున్నారు. కొన్ని గ్రామాల పంచాయతీలలో పోస్టర్లు ఫోటోలతోనే సరిపుచ్చారు కానీ వాటర్ పాజిటివ్ ఆంధ్ర కార్యక్రమంపై ప్రత్యేక అధికారులు శ్రద్ధ వహించలేదు.

**కొరవడుతున్న ప్రజాభాగస్వామ్యం** స్వచ్ఛ్ ఆంధ్ర స్వస్థ ఆంధ్ర కార్యక్రమంపై ప్రభుత్వం నిర్వహిస్తున్న కార్యక్రమంలో ప్రజాభాగస్వామ్యం పూర్తిగా కరువైంది. ప్రతి నెల మూడో శనివారం నాడు ఏదో ఒక కార్యక్రమం పై ప్రభుత్వం వింధ్యునమైన రీతిలో వివిధ కార్యక్రమాలను చేపడుతూ ఉంది. ప్రత్యేకించి కార్యక్రమంలో ప్రజలను భాగస్వామ్యం చేసి ప్రభుత్వం చేసే పనులలో వారికి అవగాహన కల్పించాలని ప్రభుత్వం యొక్క ముఖ్య ఉద్దేశం. ప్రజలను భాగస్వామ్యం చేయడంలో మాత్రం అధికార యంత్రాంగం వైఫల్యం చెందుతూ ఉంది. ఏదో ప్రభుత్వం నుండి ఆదేశాలు వచ్చాయి కాబట్టి మొక్కుబడిగా కార్యక్రమాలను నిర్వహించి చేతులు దులుపుకునే పరిస్థితి ఏర్పడింది. జరిగిన కార్యక్రమం పై ఫోటోలను, సాసాలో అప్లోడ్ చేయాలి కాబట్టి ఈ విషయంలోనూ అధికారులు తంతాలు పడుతున్నారు. కార్యక్రమానికి ఎవరో ఒకరు రావాలి కాబట్టి గ్రామస్థాయి నాయకులను రప్పించుకొని ఫోటోలు దిగి కార్యక్రమాన్ని మమ అనిపిస్తున్నారు. ఎవరు దిక్కులేనట్లుగా కార్యక్రమం నిర్వహించిన ప్రతిసారి ఫోటోలలో ఆ గ్రామానికి సంబంధించిన నాయకులే దర్శనమిస్తున్నారు. శనివారం నాడు జరిగిన పాజిటివ్ ఆంధ్ర ప్రోగ్రాం కు సంబంధించి ఇదే తరహాలో ముగించారు. మండలంలో అధికంగా చెరువులున్న ప్రాంతమైనప్పటికీ ఈ కార్యక్రమంలో మైనర్ ఇరిగేషన్ శాఖకు చెందిన అధికారులు ఎవరూ పాల్గొనలేదు. ఐదేళ్ల వరకు గ్రామ సర్పంచులు గా వ్యవహరించిన గ్రామ ప్రజల పౌరులైన వారిని కూడా కార్యక్రమంలో భాగస్వామ్యం వహించడంలో అధికార యంత్రాంగం విఫలమైంది. మాజీలం అయిపోతే ఏ కార్యక్రమాలకు మేము పనికిరామ అంటూ పలువురు విచారం వ్యక్తం చేస్తున్నారు. చెరువుల వద్ద నిర్వహించిన ఈ కార్యక్రమానికి నీటి సంఘం అధ్యక్షులను కూడా ఆహ్వానించకపోవడం విడ్డూరంగా ఉంది. ప్రభుత్వం అమలు చేసే కార్యక్రమాలలో ప్రజల భాగ్యస్వామ్యం ఉంటేనే ఏ కార్యక్రమమైనా విజయవంతమవుతుందన్న విషయాన్ని అధికారులు గుర్తుంచుకొని ఆ వైపు అడుగులు వేయాల్సిన అవసరం ఎంతైనా ఉంది.





## ఏప్రిల్ 23న జరిగే దళిత హక్కుల పోరాట సమితి జిల్లా సదస్సును జయప్రదం చేయండి.

### డిహెచ్పిఎస్ జిల్లా కార్యదర్శి సి.మహేష్




**కర్నూల్ ప్రతినిధి నంది పత్రిక** కర్నూలు సి ఆర్ భవన్ నందు ముఖ్యుల సమావేశంలో డిహెచ్పిఎస్ జిల్లా కార్యదర్శి సి.మహేష్ మాట్లాడుతూ భారతదేశ్యానికి స్వాతంత్రం సాధించుకొని సుమారు 80 సంవత్సరములు అయినప్పటికీ, దళిత వర్గాల జీవితాలలో చెప్పుకోదగిన మార్పులు రాలేదు. దశాబ్దాలుగా ఆర్థిక. సామాజిక. రాజకీయ. కుల వివక్షతకు గురవుతున్న దళితులు గౌతమ బుద్ధుడు. మహాత్మా జ్యోతిరావు పూలే. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్. బాబు జగ్జీవన్ రావు వంటి మహనీయుల బోధనలతో చైతన్యం చైతన్యవంతులు అవుతున్నారన్నారు. మార్క్సిజం వెలుగులో సామాజిక పోరాటాలు సాధించాలనే లక్ష్యంతో 2006 సంవత్సరంలో విశాఖపట్నంలో ఆవిర్భవించిన దళిత హక్కుల పోరాట సమితి (డి హెచ్ పి ఎస్) అనేక ఉద్యమాలు రూపొందించుకొని అణిచివేతలకు,వివక్షతలకు, దాడులకు గురవుతున్న బాధితుల పక్షాన రాజలేని పోరాటాలను కొనసాగిస్తుండగానే వారన్నారు. ముఖ్యంగా ఈనాడు కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి దుష్ట విధానాల వల్ల యా వత్తు భారత దేశ ప్రజలకు కొండంత రక్షణగా ఉన్న రాజ్యాంగానికి తీవ్ర ప్రమాదం ఏర్పడిందని వారన్నారు. ఈ అంశంపై అనేక సమావేశాలు కార్యక్రమాలను నిర్వహించడం జరిగిందని వారన్నారు. హైకోర్టు సుప్రీంకోర్టులలో న్యాయమూర్తుల నియామకాలలో ఎస్సీ, ఎస్టీ బీసీ మహిళల రిజర్వేషన్లు అమలు చేయాలని ఉన్నత స్థాయిలో చర్చలను జయప్రదంగా నిర్వహించామని అని వారన్నారు. రాష్ట్రంలో దళితులపై దాడులు హింస కాండలు విచ్చలవిడిగా కొనసాగుతున్నాయని వారన్నారు. సంక్షేమ పథకాలపై ఉచితాలు అనే పేరుతో తప్పుడు ప్రచారాన్ని ఉద్దేశపూర్వకంగా కొనసాగిస్తున్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల బడ్జెట్ లో ఉపప్రణాళికల ఊసే కనబడలేదు అన్నారు. అట్రాసిటీ చట్టాల ను బహిరంగంగానే నీరుగాస్తున్నారు. కుల వైశ్యమ్యాల రెచ్చగొట్టే తమ రాజకీయ ప్రయోజనాలను గడుపుకోవడంలో దళితులను పావులుగా ఉపయోగించుకుంటున్నారన్నారు. కులం పేరుతో పరువు హత్యలు జరుగుతున్నప్పటికీ నివారణకు ప్రభుత్వాలు ఎటువంటి చర్యలు తీసుకోవడం లేదని వారు అన్నారు. కుల వ్యవస్థ బలంగా ఉన్న మన సమాజంలో కుల సంఘాలతో రూపతో దళిత వర్గాల ప్రజలు మరింత బలహీనపడి స్వార్థపరులకు బలవకుండా రాజకీయ చైతన్యంతో సంఘటితం అవ్వాల్సిన అవసరం నేడు మరింతగా ఉందని వారన్నారు. ఈ సదస్సు ద్వారా దళితులు మరింత చైతన్య పరచడానికి దూరపడుతుందని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు రామచంద్ర ఉపాధ్యక్షులు బీసన్న.కోశాధికారి సి.కుమార్.నగర కార్యదర్శి కుమార్ రాజా. నాగరాజు డప్పు మాణిక్యం మధు తదితరులు పాల్గొన్నారు.

## మహానంది పుణ్యక్షేత్రంలో బ్రహ్మశ్రీ చాగంటి కోటేశ్వరరావు పూజలు

**మహానంది, ఏప్రిల్ 18 (నంది పత్రిక):–** మహానంది పుణ్యక్షేత్రంలో ప్రభుత్వ సలహాదారు, ప్రవచన చక్రవర్తి బ్రహ్మశ్రీ చాగంటి కోటేశ్వరరావు శనివారం పూజలు నిర్వహించారు. ఆలయానికి వచ్చిన ఈయనకు ఆలయ అధికారులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు.శ్రీ కామేశ్వరి దేవి సహిత మహానందీశ్వర స్వామి అమ్మవార్లను దర్శించుకొని అభిషేకార్చన పూజలు నిర్వహించుకున్నారు.ఈ కార్యక్రమంలో దేవస్థానం అధికారులు,సిబ్బంది పాల్గొన్నారు.



# పునర్విక‌కు పునర్జన్మ

**చిట్టి చెల్లెలు చిరునవ్వుల కోసం అన్నగా మంత్రి నారా లోకేష్ అలుపెరుగని కృషి**

**రూ.16 కోట్ల ఖరీదైన జోల్ జెన్ స్మా ఇంజెక్షన్ విదేశాల నుంచి తెప్పించేందుకు లోకేష్ సాయం**

**మంత్రి నారా లోకేష్ సమక్షంలో హైదరాబాద్ రెయిన్ బో ఆసుపత్రిలో ఇంజెక్షన్ ఇచ్చిన వైద్యులు -**

**నెటిజన్లు, ప్రజల ప్రార్థనలు-సహాయం ఫలించేందుకు అన్నగా అండగా నిలిచిన లోకేష్**

**పునర్విక ప్రాణాలు కాపాడిన మంత్రి లోకేష్, వైద్యులు, ప్రజలకు కుటుంబసభ్యుల కృతజ్ఞతలు**

**కర్నూల్ ప్రతినిధి నంది పత్రిక** కొన్ని నెలల క్రితం మీడియా– సోషల్ మీడియాలో ఎక్కడ చూసినా.. –సేవ్ పునర్విక.. పునర్వికను కాపాడుకుందాం..– అంటూ లక్షల హృదయాలు స్పందించాయి. చేతనైన సాయం చేశాయి. చేయలేని వారు ప్రార్థించారు. ఇంజెక్షన్ కోసం వెల్లువలా విరాళాలు వచ్చాయి. ఇంకా చిన్నారి చిరునవ్వులు వెలగాలంటే 6 కోట్లు కావాలి..అప్పుడే అందింది మంత్రి నారా లోకేష్ రూపంలో ఆపన్నహస్తం. ఇంకా ఎంత అవసరమైతే అంతా తానే సమీకరిస్తానని, అన్ని విధాలా అండగా ఉంటానని పునర్విక తల్లిదండ్రులకు భరోసా ఇచ్చారు. ఇచ్చిన మాటకు కట్టుబడి చిట్టి చెల్లెలు చిరునవ్వుల కోసం అన్నగా అన్నీ తానై వ్యవహరించిన నారా లోకేష్. పునర్వికకు పునర్జన్మను ప్రసాదించే చికిత్సకు సాయం అందించారు. విదేశాల నుంచి రూ.16 కోట్ల ఇంజెక్షన్ తెప్పించేందుకు సహకరించారు. ఇంజెక్షన్ వేసేటప్పుడు చిన్నారి పునర్విక చెంతనే ఉన్నారు. సాయం అందించిన లక్షలాది మంది ప్రార్థనలు ఫలించాయి. పునర్జన్మ పొందిన పునర్విక అన్నయ్య లోకేష్ చేతుల్లోంచి బోసినవ్వులు చిందిస్తోంది.



అరుదైన స్పైనల్ మస్క్యులర్ అట్రోపీ(స్మా టైప్ –1) వ్యాధితో బాధపడుతున్న పునర్వికకు విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ అండతో పునర్జన్మ లభించింది. ఇంజెక్షన్ ను అమెరికా నుంచి హైదరాబాద్ రప్పించేందుకు మంత్రి నారా లోకేష్ చేసిన సాయంతో పునర్విక ప్రాణాలు నిలిచాయి. హైదరాబాద్ జూబ్లీహిల్స్ లోని రెయిన్ బో పిల్లల ఆసుపత్రిలో ఈ ఉదయం మంత్రి నారా లోకేష్ సమక్షంలో వైద్యులు అమెరికా నుంచి తీసుకువచ్చిన జోల్ జెన్ స్మా అనే జీన్ థెరపీ ఇంజెక్షన్ ను చిన్నారికి ఇచ్చారు. అనంతరం మంత్రి లోకేష్.. కుటుంబ సభ్యులను పరామర్శించారు. వైద్యులతో మాట్లాడి చికిత్స వివరాలు అడిగి తెలుసుకున్నారు. చిన్నారి ఏడుస్తుండటంతో కొద్దిసేపు ఎత్తుకుని లాలించారు. చిన్నారిని కాపాడటం తన బాధ్యత అని, అన్ని విధాలా అండగా ఉంటానని తల్లిదండ్రులకు భరోసా ఇచ్చారు. లక్షలాది మంది ఆశీస్సులతో పునర్విక ప్రాణాలు కాపాడుకోగలిగామని లోకేష్ సంతోషం వ్యక్తం చేశారు.

**రూ.16 కోట్ల ఇంజెక్షన్ ఒక్కటే మార్గం** కర్నూలు జిల్లా వెల్దుర్తికి చెందిన ఏడాది వయసున్న పునర్విక ప్రాణాంతకమైన వెన్నెముక కండరాల క్షీణత అనే వ్యాధితో బాధపడుతోంది. చిన్నారి తండ్రి జంపాల మంగళ సురేష్ కుమార్ క్షవర వృత్తి చేసుకుంటూ జీవనం సాగిస్తున్నారు. పునర్విక జన్మించి ఆరు నెలలలైనా శరీరం కదిలించకపోవడంతో కర్నూలులోని ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స చేయించారు. కర్నూలు వైద్యుల సలహా మేరకు చిన్నారిని హైదరాబాద్ లోని రెయిన్ బో చిన్నపిల్లల ఆసుపత్రికి తీసుకెళ్లారు. పునర్వికకు అరుదైన స్పైనల్ మస్క్యులర్ అట్రోఫీ సోకిందని, చిన్నారిని రక్షించుకునేందుకు ఉన్న ఏకైక మార్గం రూ.16 కోట్ల ఖరీదైన జోల్ జెన్ స్మా అనే ఒకసారి మాత్రమే ఇచ్చే జీన్ థెరపీ ఇంజెక్షన్ అని వైద్యులు తెలిపారు.

**ఇచ్చిన మాట నిలబెట్టుకున్న మంత్రి నారా లోకేష్** ఆర్థిక పరిస్థితి అంతంమాత్రం కావడంతో చిన్నారి తల్లిదండ్రులు సురేష్ కుమార్, పుష్పావతి ఈ ఏడాది జనవరి నుంచి దాతల సాయం కోరారు. పునర్వికను కాపాడాలంటూ సోషల్ మీడియాలో వైరల్ కావడంతో ప్రతిఒక్కరూ స్పందించి మానవత్వం చాటుకున్నారు. ఫిబ్రవరి నాటికి విరాళాల ద్వారా రూ.10 కోట్ల వరకు సమకూరాయి. సాయం కోసం ఎక్స్ ద్వారా చిన్నారి తల్లిదండ్రులు మంత్రి లోకేష్ ను విజ్ఞప్తి చేశారు. ఆపదలో అండగా నిలిచే మంత్రి నారా లోకేష్.. పునర్విక ఆరోగ్య పరిస్థితిపై తక్షణమే స్పందించారు. పునర్విక బాధ్యత తీసుకుంటానని, చిన్నారిని కాపాడతామని హామీ ఇచ్చారు. దీంతో ఇచ్చిన మాట నిలబెట్టుకున్నారు.

**ఇంజెక్షన్ కోసం మంత్రి లోకేష్ నిరంతర పర్యవేక్షణ**

అమెరికా నుంచి ఖరీదైన ఇంజెక్షన్ ను త్వరితగతిన హైదరాబాద్‌కు రప్పించే పనిని తన సిబ్బంది ద్వారా నిరంతరం లోకేష్ పర్యవేక్షించారు. ప్రముఖ ఔషధ కంపెనీ నోవార్టిస్, రెయిన్ బో ఆసుపత్రి నిర్వాహకులు, వైద్యులను సమన్వయ పరిచారు. వైద్య పత్రాలు, ఒప్పందాలు పూర్తిచేయడం, ప్రభుత్వ ధృవపత్రాలు, వినతులు తయారీ, చెల్లింపులు, రవాణా అంశాల్లో సహాయ సహకారాలు అందించారు. పునర్విక చికిత్సలో ఎలాంటి ఆలస్యం జరగకుండా మంత్రి లోకేష్ చేసిన కృషితో నిండు ప్రాణాలు నిలిచాయి.

**ఇది పునర్జన్మే..** తాము పునర్వికకు జన్మనిస్తే.. మంత్రి నారా లోకేష్, మానవతాహృదయాల స్పందనతో పునర్జన్మ లభించిందని తల్లిదండ్రులు మంత్రి లోకేష్ కు కృతజ్ఞతలు తెలిపారు. లోకేష్ చేసిన సాయాన్ని జీవింతాంతం గుర్తుపెట్టుకుంటామని భావోద్వేగంతో చెప్పారు. తమ చిన్నారి పునర్విక ప్రాణాలు కాపాడేందుకు సహాయం అందించడమే కాకుండా, భవిష్యత్తులోనూ అన్ని విధాలా అండగా ఉంటానని లోకేష్ భరోసా ఇచ్చారని తెలిపారు. వైద్యం అందించిన డాక్టర్లు, స్పందించిన ప్రతి హృదయానికి, ప్రార్థించిన ప్రతీ ఒక్కరికీ, సాయం అందించిన ప్రతీ ఒక్కరికీ నమస్కారాలు తెలియజేశారు పునర్విక తల్లిదండ్రులు.





## సమయపాలన పాటించకుంటే చర్యలు..
### ఎంపీడీవో గోపికృష్ణ



**జూపాడుబంగ్లా :ఏప్రిల్ :18: (నంది పత్రిక)** స్వర్ణ గ్రామ కార్యాలయ ఉద్యోగులు సమయపాలన పాటిస్తూ ప్రజలకు అందుబాటులో ఉండాలని. నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే చర్యలు తీసుకుంటామని ఎంపీడీవో, (స్పెషల్ ఆఫీసర్ ) గోపికృష్ణ ఆకస్మిక తనిఖీ చేశారు. స్వర్ణ గ్రామ కార్యాలయంలో ఉద్యోగుల హాజరు రిజిస్టర్, మూమెంట్ రిజిస్టర్ పలు రికార్డులు తనిఖీ చేశారు. కొంతమంది ఉద్యోగులు సమయపాలన పాటించకుండా వ్యవహరిస్తూ అటువంటి వారిపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఉదయం 10:30 లోపు ఉద్యోగులందరూ హాజరై తమ హాజరు నమోదు చేసుకోవాలని సాయంత్రం ఐదు గంటల వరకు ప్రజలకు అందుబాటులో ఉంటూ వీధులను బాధ్యతగా నిర్వర్తించాలన్నారు. పనిపై కార్యాలయం నుంచి బయటకు వెళ్లే ఉద్యోగులు మూమెంట్ రిజిస్టర్ లో కారణాలు రాయాలన్నారు. ప్రభుత్వం నిర్దేశించే లక్ష్యాలను చేరుకోవడానికే ప్రతి ఒక్కరూ బాధ్యతగా చేయాలని సూచించారు. విధుల్లో ఉంటూ ప్రజలకు ఉత్తమ సేవలో అందించాలన్నారు. వీఆర్వో అటెండెన్స్ లో సంతకం లేకపోవడంతో వీఆర్వోకు సోకాజ్ నోటీస్ ఇవ్వాలని మండల స్వర్ణ గ్రామాధికారిని ఆదేశించడం జరిగినది. ప్రభుత్వం చేపడుతున్న సర్వేలను సకాలంలో పూర్తి చేయాలన్నారు. గ్రామంలో పరిసరాలను క్రమం తప్పకుండా పరిశుద్ధ కార్మికులు శుభ్రపరచాలని. ఇంటింటి చెత్తను స్వీకరించి డంపింగ్ యార్డ్ కు తరలించాలన్నారు. ఈ కార్యక్రమంలో సచివాలయం ఉద్యోగస్తులు పాల్గొన్నారు.



## స్వర్ణాంధ్రస్వచ్ఛాంధ్రలో భాగంగా నీటి వనరుల సంరక్షణ పనుల పరిశీలన శ్రామికులతో ప్రతిజ్ఞ చేయించిన ఎమ్మెల్యే



**వెలుగోడు, ఏప్రిల్ 18 (నంది పత్రిక):** స్వర్ణాంధ్రస్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో భాగంగా వెలుగోడు గ్రామంలో ఉపాధి హామీ పథకం ద్వారా కొనసాగుతున్న నీటి వనరుల సంరక్షణ, పునరుద్ధరణ పనులను శనివారం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర రెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా గ్రామ పరిధిలోని శ్రీనివాసరెడ్డి పొలం నుండి మంచినీటి వాగుకు వెళ్లే పంట కాలువ పూడికతీత పనులను ప్రత్యక్షంగా పరిశీలించి, పనుల పురోగతిపై అధికారులను అడిగి తెలుసుకున్నారు. కాలువల శుభ్రపరచడం, పూడిక తొలగింపు వంటి చర్యలు చేపట్టడం వల్ల నీటి నిల్వ సామర్థ్యం పెరిగి, రైతులకు సాగునీటి అందుబాటు మెరుగవుతుందని ఎమ్మెల్యే పేర్కొన్నారు.అనంతరం అక్కడ పనిచేస్తున్న శ్రామికులతో మాట్లాడిన ఆయన, నీటి వనరుల సంరక్షణ ప్రాధాన్యతపై అవగాహన కల్పించారు. గ్రామీణాభివృద్ధికి నీటి వనరుల పరిరక్షణ, ప్రతి ఒక్కరూ ఈ బాధ్యతను స్వీకరించాలని కోరారు. ఈ సందర్భంగా శ్రామికులతో కలిసి "స్వచ్ఛాంధ్ర" కార్యక్రమం కింద పరిశుభ్రత, పర్యావరణ పరిరక్షణకు కట్టుబడి ఉంటామని ప్రతిజ్ఞ చేయించారు.ఉపాధి హామీ పథకం ద్వారా గ్రామాల్లో చేపడుతున్న పనులు కేవలం ఉపాధి కల్పనకే కాకుండా, గ్రామ అభివృద్ధికి దోహదపడే విధంగా ఉండాలని ఎమ్మెల్యే సూచించారు. పనులపై ఎటువంటి రాజీ లేకుండా, సమయానికి పూర్తి చేయడానికి సంబంధిత అధికారులకు.ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేకాధికారి (ఫిషరీస్) హీర నాయక్, మండల పరిషత్ అభివృద్ధి అధికారి మధుసూదన్ రెడ్డి, తహసీల్దార్ శ్రీనివాసగౌడ్, ఈ.ఓ.మల్లి నరేంద్ర, ఏ.పీ.ఓ. నాగజ్యోతి.నీటి సంఘం అధ్యక్షుడు శ్రీనివాసరెడ్డి, మండల అధ్యక్షులు ఎం.ఏ. కలాం, పట్టణ అధ్యక్షుడు మోమిన్ రసూల్, డా. జాకీర్ హుస్సేన్, రఘుస్వామి రెడ్డి,మండ్ల శంకర్ రెడ్డి,అమీర్ హంజా, వీరభద్రుడు, బలుసా రాము, సంబంధిత మండల అధికారులు, మండల నాయకులు, ఉపాధి సిబ్బంది పాల్గొన్నారు.



## బేతంచెర్ల లో స్వర్ణాంధ్ర - స్వచ్ఛాంధ్ర.



**బేతంచెర్ల ఏప్రిల్ ( 18 నంది పత్రిక ).** కేంద్ర ప్రభుత్వం, రాష్ట్ర ప్రభుత్వం, కమీషనర్ డైరెక్టర్ ఆఫ్ మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ వారు, గౌరవ జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు, ప్రతినెల మూడవ శనివారం నిర్వహించబడే స్వర్ణాంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా, జలం- జీవం (మంత్లీ థీమ్) కార్యక్రమాన్ని పుర స్కరించు కొని,బేతంచెర్ల నగర పంచాయతీ కార్యాలయం నుండి కొత్త బస్టాండ్ వరకు ర్యాలీగా వెళ్లడం జరిగింది. ఈ కార్యక్రమానికి కమీషనర్ డి.హరి ప్రసాద్ ముఖ్య అతిథిగా హాజరై, నీటి సంరక్షణ,పరిశుభ్రత,పరిరక్షణ, పర్యావరణ పరిరక్షణపై విద్యార్థులకు, ప్రజలకు అవగాహన కల్పించి, వారి చేత ప్రతిజ్ఞ చేయించడం జరిగింది. అనంతరం సాయి ధరణిలో ఉన్నటువంటి సంపు దగ్గర జలదారకి పూజలు చేసి హారతులు ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసిల్దార్ మారుతి, ఎంఈఓ సోమశేఖర్ ఎంఈఓ- 2 అబ్రహం,ఐసిడిఎస్ సూపర్వైజర్లు, వార్డు కౌన్సిలర్లు,సచివాలయ సిబ్బంది,నగర పంచాయిత సిబ్బంది,మెప్మా సిబ్బంది, బ్యాంక్ మేనేజర్లు,అంగన్వాడీ వర్కర్లు, ఆశ వర్కర్లు,జిల్లా పరిషత్ హై స్కూల్ విద్యార్థినులు తదితరులు ఆందరూ ఉత్సాహంగా పాల్గొన్నారు. స్వర్ణాంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాల ద్వారా సమాజంలో పరిశుభ్రత, పర్యావరణ పరిరక్షణ, నీటి సంరక్షణపై ప్రతి ఒక్కరిలో బాధ్యతాభావం పెంపొందు తుందని కమిషనర్ హరిప్రసాద్ తెలిపారు.



# మైనారిటీలకు అండగా ప్రభుత్వం





### విజయవాడ లో హజ్ భవన్ నిర్మిస్తాం
### రాష్ట్రం సుభీక్షంగా ఉండాలని మక్కా లో ప్రార్థించండి
### హజ్ యాత్రికులను కోరిన మైనారిటీ మంత్రి ఎన్ఎండి ఫరూక్
### మొదటి దశలో హజ్ యాత్రకు జెండా ఊపి ప్రారంభించిన మంత్రులు, ఎమ్మెల్యేలు, ఇతర ప్రముఖులు

**అమరావతి, ఏప్రిల్ 18. నంది పత్రిక:**రాష్ట్రంలోని మైనారిటీల సంక్షేమం, ఆర్థిక స్వావలంబన లక్ష్యంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం ప్రణాళికాబద్ధమైన చర్యలు తీసుకుంటూ అండగా నిలుస్తున్నదని రాష్ట్ర మైనారిటీ, న్యాయ శాఖల మంత్రి ఎన్ఎండి ఫరూక్ అన్నారు.శనివారం విజయవాడ ఎంబార్కేషన్ కేంద్రం నుంచి మొదటి దశలో 156 మంది యాత్రికులు హజ్ యాత్రకు బయలుదేరారు. రాష్ట్ర ప్రభుత్వం తరఫున గన్నవరం వద్ద ఎస్ఎం కన్వెన్షన్ సెంటర్లో హజ్ యాత్రికులకు విడిది సౌకర్యాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. మైనారిటీ సంక్షేమ శాఖ నేతృత్వంలో రాష్ట్ర హజ్ కమిటీ పర్యవేక్షణలో విడిది కేంద్రం నుంచి గన్నవరం విమానాశ్రయం వరకు యాత్రికులను తీసుకువెళ్లేందుకు ప్రత్యేకంగా బస్సులు, కార్గో వ్యాన్ల సౌకర్యాన్ని ఏర్పాటు చేశారు. మొదటి దశలో హజ్ యాత్రకు మైనారిటీ మంత్రి ఎన్ఎండి ఫరూక్, ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర, మైనారిటీ వ్యవహారాల సలహాదారుడు ఎంఏ షరీఫ్, హజ్ కమిటీ చైర్మన్ హసన్ భాష, గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు, గుంటూరు తూర్పు ఎమ్మెల్యే నజీర్ అహమ్మద్, మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ ముస్తాక్ అహ్మద్, మైనారిటీ సంక్షేమ శాఖ కార్యదర్శి సిహెచ్ శ్రీధర్, హజ్ కమిటీ సీఈవో గౌస్ పీర్ తదితరులు జెండా ఊపి ప్రారంభించారు.

**మైనారిటీల సంక్షేమానికి అధిక ప్రాధాన్యత- మంత్రి ఫరూక్** హజ్ యాత్రికులను ఉద్దేశించి మైనారిటీ మంత్రి ఎన్ఎండి ఫరూక్ మాట్లాడారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుంచి మైనారిటీల సంక్షేమానికి అత్యధిక ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతున్నదని అన్నారు. దేశంలో ఏ రాష్ట్రంలో కూడా లేనివిధంగా ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో రూ. 6090 కోట్ల భారీ బడ్జెట్ మైనార్టీల సంక్షేమానికి కేటాయించిన ఘనత కూటమి ప్రభుత్వానిదేనని అన్నారు. ఇమాములు, మౌజనులకు గౌరవ వేతనాలు ఇవ్వడం జరుగుతున్నదన్నారు.రాష్ట్ర వ్యాప్తంగా షాదిఖానా ల నిర్మాణం, మసీదుల, ఖబరస్థాన్ల మరమ్మతులకు నిధులు ఖర్చు చేయడం జరుగుతున్నదని అన్నారు. ఉర్దూ పాఠశాలల అభివృద్ధి, మైనారిటీ యువతకు స్వయం ఉపాధి కోసం ప్రత్యేకంగా శిక్షణ ఏర్పాట్లు, పోటీ పరీక్షలకు ఉచితంగా శిక్షణ తదితర ఎన్నో సంక్షేమ కార్యక్రమాలను ముఖ్యమంత్రి చంద్రబాబు నేతృత్వంలో కూటమి ప్రభుత్వం అమలు చేస్తూ మైనారిటీల పక్షపాతి ప్రభుత్వంగా కూటమి పాలన సాగిస్తున్నదని అన్నారు. విజయవాడలో అన్ని సౌకర్యాలు, అత్యాధునిక మౌళిక సదుపాయాలతో హజ్ భవన్ నిర్మించేందుకు కూటమి ప్రభుత్వం ఇప్పటికే నిర్ణయం తీసుకుందని, త్వరలోనే నిర్మాణ కార్యాచరణ చేపట్టడం జరుగుతుందని మంత్రి ఫరూక్ పేర్కొన్నారు. రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని, ప్రజలందరూ సుఖ సంతోషాలతో జీవించేందుకు దైవానుగ్రహం ప్రసాదించాలని హజ్ యాత్రలో పవిత్ర మక్కా స్థలంలో ప్రార్థించాలని హజ్ యాత్రికులను మంత్రి ఫరూక్ కోరారు. ప్రస్తుత ఏడాదిలో ఆంధ్రప్రదేశ్ నుంచి దాదాపు 2000మంది హజ్ యాత్రకు బయలుదేరుతున్నారని అన్నారు. విజయవాడ ఎంబార్కేషన్ కేంద్రం నుంచి రెండు దశల్లో 333 మంది హజ్ కి బయలుదేరుతుండగా, మొదటి దశలో 156 మంది, రెండవ దశలో (19 వ తేది, ఆదివారం నాడు)177 మంది మదీనా కు వెళ్తారని మంత్రి ఫరూక్ వెల్లడించారు. గన్నవరం నుంచి బయలుదేరే ప్రతి హజ్ యాత్రికుని కి కూటమి ప్రభుత్వం రూ. లక్ష ఆర్థిక సాయం అందించడం జరుగుతున్నదని మంత్రి ఫరూక్ అన్నారు.

**చిత్తశుద్ధికి నిదర్శనం ప్రభుత్వ పథకాలు- మంత్రి కొల్లు రవీంద్ర**

రాష్ట్ర ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర మాట్లాడుతూ ముస్లిం సోదరులు అత్యంత పవిత్రంగా భావిస్తూ జీవితంలో ఒక్కసారి అయినా మక్కా వెళ్లాలని కోరుకుంటారని అలాంటి హజ్ యాత్ర ప్రారంభోత్సవానికి హాజరు కావడం ఎంతో సంతోషంగా ఉందని ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర అన్నారు.మైనారిటీ సోదరుల పట్ల ఉన్న చిత్తశుద్ధికి కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలే నిదర్శనమని అన్నారు.రాష్ట్ర మైనారిటీ వ్యవహారాల సలహాదారుడు ఎంఏ షరీఫ్, హజ్ కమిటీ చైర్మన్ హాసన్ భాష మాట్లాడుతూ గన్నవరం విమానాశ్రయం నుంచి బయలుదేరుతున్న యాత్రికులకు అన్ని రకాలుగా ప్రభుత్వం చర్యలు తీసుకుందని, విడిది కేంద్రం వద్ద సౌకర్యాలతో పాటు, హజ్ యాత్రలో ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా ప్రత్యేకంగా పర్యవేక్షణ ఏర్పాట్లను కూడా ఏర్పాటు చేయడం జరిగిందని వెల్లడించారు.ఈ కార్యక్రమంలో ఉర్దూ అకాడమీ చైర్మన్ ఫారూక్ షుబ్లీ, మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ ముస్తాక్ మౌలానా,వక్ఫ్ బోర్డు చైర్మన్ అబ్దుల్ అజీజ్, షేక్ కార్పొరేషన్ చైర్మన్ ముక్తియార్, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.






## ప్రతి మూడవ శనివారం నిర్వహించే "యస్ ఏ యస్ ఏ " కార్యక్రమంలో భాగంగా నీటి సంరక్షణపై అవగాహన మరియు డైట్ ప్రాంగణంలో మొక్కల నాటే కార్యక్రమం విజయవంతం ప్రభుత్వ సర్వజన వైద్యశాల సూపర్డెంట్ కే వెంకటేశ్వర్లు



**కర్నూల్ ప్రతినిధి నంది పత్రిక** కర్నూలు ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో ప్రతి మూడవ శనివారం నిర్వహించే యస్ ఏ యస్ ఏ కార్యక్రమాన్ని ఆసుపత్రి సిబ్బంది శనివారం విజయవంతంగా నిర్వహించారు. ఈ నెల "సేవ్ వాటర్" (నీటి సంరక్షణ) అనే థీమ్‌తో పాటు పర్యావరణ పరిరక్షణలో భాగంగా డైట్ (డైట్ ) ప్రాంగణంలో మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టారు.ఈ సందర్భంగా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ కె . వెంకటేశ్వర్లు మాట్లాడుతూ :-ఆసుపత్రి వంటి పెద్ద సంస్థలలో నీటి వినియోగం ఎక్కువగా ఉంటుంది. ప్రతి నీటి చుక్కను పొదుపు చేయడం మనందరి బాధ్యత. ఆసుపత్రి సిబ్బంది, రోగులు మరియు వారి సహాయకులు నీటిని వృథా చేయకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు.పర్యావరణాన్ని కాపాడుకోవడంలో భాగంగా ఈరోజు డైట్ ప్రాంగణంలో మొక్కలను నాటడం జరిగిందన్నారు. నీటిని పొదుపు చేయడంతో పాటు, నాటిన ప్రతి మొక్కను సంరక్షించి ఆసుపత్రి ప్రాంగణాన్ని పచ్చదనంతో నింపడమే మా లక్ష్యం అన్నారు. ఈ యస్ ఏ యస్ ఏ ప్రోగ్రామ్ ద్వారా సిబ్బందిలో సామాజిక స్పృహను పెంపొందిస్తున్నాం అన్నారు.ఈ కార్యక్రమంలో ఆసుపత్రి సూపరింటెండెంట్ తో పాటు డిప్యూటీ సూపరింటెండెంట్ డా లక్ష్మీ భాయి గారు,సి యస్ ఆర్ యం ఓ డా పద్మజ, అడ్మినిస్ట్రేషన్ అధికారులు సింధు సుబ్రహ్మణ్యం, డా శివ బాల, డా కిరణ్ కుమార్, డా సునీల్ ప్రశాంత్, డా క్లింటన్, గ్రేడ్ 2 నర్సింగ్ సూపరింటెండెంట్ గౌరీ , అలాగే నర్సింగ్ విద్యార్థినిలు మరియు పారిశు ధ్య కార్మికులు, ఇతర ఆసుపత్రి సిబ్బంది పెద్ద ఎత్తున పాల్గొనడం జరిగింది.




## జన గణన బేతంచెర్లలో ప్రారంభం.



**బేతంచెర్ల ఏప్రిల్ ( 18 నంది పత్రిక ).** భారత జనాభా లెక్కల గణాంకాల కార్యక్రమం బేతంచెర్ల పట్టణంలో ప్రారంభం అయ్యిందని బేతంచర్ల నగర పంచాయతీకమషనర్ డి. హరిప్రసాద్ శనివారం తెలిపారు. నగర పంచాయితీ కార్యాలయం నందు జన గణన (సెంసుస్ -2027) లో భాగంగా సూపర్వైజర్లకు మరియు ఇన్యూమరేటర్లకు మే-1-2026 నుండి -మే-30,2026 వరకు జరిగే గృహముల గణాంకాల లెక్కింపు గురించి, ఏప్రిల్ 18, 19, 20 ఈ 3 రోజులు శిక్షణా కార్యక్రమం ఉంటుందని,టౌన్ చార్జ్ ఆఫీసర్ శ్రీ హరి ప్రసాద్ తెలియజేశారు. ఇందులో ఫీల్డ్ ట్రైనర్స్ అయినా నాగరాజు మరియు జనార్దన్ సూపర్వైజర్లు ఇన్యూమరేటర్లు పాల్గొన్నారు.

## మీ స్థాయికి దిగజారలేను: ప్రకాశ్ రాజ్‌కు నాగబాబు కౌంటర్

ప్రముఖ నటుడు ప్రకాశ్ రాజ్‌పై జనసేన ఎమ్మెల్సీ, మెగా బ్రదర్ నాగబాబు తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. జనసేన అధినేత పవన్ కల్యాణ్‌ను ఉద్దేశించి ప్రకాశ్ రాజ్ చేసిన వ్యాఖ్యలకు నాగబాబు ఘాటుగా బదులిచ్చారు. ఈ మేరకు ఆయన సోషల్ మీడియా వేదికగా సుదీర్ఘమైన, సూటి వ్యాఖ్యలు చేశారు."మిమ్మల్ని మీరు క్రిస్టియన్ నాస్తికులు అని చెప్పుకుంటారు. మీ తల్లి అంత్యక్రియల సమయంలో ఆమె నమ్మకాన్ని గౌరవించారు. ఒక కొడుకుగా మీ బాధ్యతను మేం గౌరవిస్తున్నాం. అదే స్ఫూర్తితో కోట్లాది మంది నమ్మకాలను కూడా మీరు గౌరవించాలి" అని నాగబాబు హితవు పలికారు. నాస్తికత్వం అంటే దేవుళ్లను, విశ్వాసాలను గేలిచేయడం కాదని, అదొక హేతుబద్ధమైన ఆలోచనా విధానమని స్పష్టం చేశారు.

# మహిళా రిజర్వేషన్లపై టీడీపీ, వైసీపీ కపటత్వం

**డీ లిమిటేషన్ తో నష్టం అంటూనే బిల్లుకు అనుకూలంగా ఓటు**

**అమిత్ మాటలను ఎలా నమ్మారు**

**సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి శ్రీనివాసరావు**

**నంద్యాల ఏప్రిల్ 18** మహిళా రిజర్వేషన్లపై టీడీపీ, వైసీపీ కపటత్వం ప్రదర్శిస్తున్నాయని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి శ్రీనివాసరావు పేర్కొన్నారు. నంద్యాలలో సిపిఎం జిల్లా కార్యాలయంలో శనివారం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. డీ లిమిటేషన్ బిల్లు వల్ల రాష్ట్రానికి నష్టమని టీడీపీ ఎంపీ లావు కృష్ణదేవరాయలు, వైసీపీ ఎంపీ మిథున్ రెడ్డి చెప్పారని, అయినా అమిత్ షా ఇచ్చిన హామీ మేరకు బిల్లును బలపరచామని చెబుతున్నారని, మాట తప్పే నైజం ఉన్న బీజేపీలోని అమిత్ షా మాటలను ఎలా నమ్మారని ప్రశ్నించారు. ఇచ్చిన మాటను అమలు చేసిన చరిత్ర బీజేపీకి ఉందా అని ఎండగట్టారు. ప్రత్యేక హోదా, విభజన హామీలు వంటి ఇచ్చిన హామీలన్నీ అమలు చేయకుండా ఉల్లంఘించారన్నారు. శుక్రవారం పార్లమెంట్ లో జరిగిన ఘట్టాన్ని చూస్తే రాబోయే రోజుల్లో దేశానికి ఎంత ప్రమాదం పొంచి ఉందో అర్థం అవుతుందన్నారు. 2023లోనే ఆమోదం పొందిన మహిళా రిజర్వేషన్ బిల్లుకు డీ లిమిటేషన్ లింక్ పెట్టి దాన్ని ఆమోదించుకోవాలని చూశారన్నారు. మెజారిటీ లేనప్పుడు ప్రతిపక్షంతో సంప్రదించకుండా ఏకపక్షంగా ఎలా పెట్టారన్నారు. రాజ్యాంగ సవరణ బిల్లు ఓడిపోతే మహిళా రిజర్వేషన్ బిల్లు ఓడిపోయినట్లు ప్రచారం చేస్తున్నారన్నారు. 2023లోనే ఆమోదించిన బిల్లును అమలు చేయకుండా అలాగే పెట్టారని, తాము 2024 ఎన్నికల్లోనే అమలు చేయాలని చెప్పామని తెలిపారు. డీ లిమిటేషన్ బిల్లును బలపరచకుండా మహిళలకు అన్యాయం చేశారని చంద్రబాబు మాట్లాడుతున్నారని, ఆయన మహిళలకు ఇచ్చిన ఏ హామీని అమలు చేయకుండా మోసం చేశారని ఎద్దేవా చేశారు. తప్పుడు ప్రచారాన్ని ప్రజలు నమ్మకుండా తిప్పికొట్టాలన్నారు. ఎన్ని స్థానాలు పెరగాలనేది డీ లిమిటేషన్ కమిషన్ 2011 జనాభా ప్రాతిపదికన ప్రతిపాదిస్తుందని బిల్లులో ఉందన్నారు. 2029 ఎన్నికల్లో మహిళా రిజర్వేషన్ బిల్లును అమలు చేయాలని డిమాండ్ చేశారు. దాని కోసం దేశ వ్యాప్త ఉద్యమానికి సమాయత్తం అవుతామన్నారు. తండ్రి మాట కోసం రాముడు అడవికి వెళ్ళాడని, అధికారం కోసం మాట తప్పడం బీజేపీ నైజమని, వాళ్ళకు రాముడికి పోలిక లేదని వ్యాఖ్యానించారు. మోడీకి తలొగ్గి టీడీపీ, వైసీపీ రాష్ట్ర ప్రయోజనాలను ఫణంగా పెడుతున్నాయన్నారు. మోడీ మాట విని బాగుపడిన రాష్ట్రం, పార్టీ లేదన్నారు. మోడీ రాజకీయం కోసం ఆడుతున్న నాటకంలో టీడీపీ, వైసీపీ భాగస్వామ్యం అయ్యాయన్నారు. ఇప్పటికైనా డీ లిమిటేషన్ బిల్లును వ్యతిరేకిస్తూ ముందుకు రావాలన్నారు. సమావేశంలో సిపిఎం జిల్లా కార్యదర్శి టి రమేష్ కుమార్, జిల్లా నాయకులు నరసింహ పాల్గొన్నారు.



## అంగన్వాడీ పోస్టుల భర్తీకి దరఖాస్తుల ఆహ్వానం

**వెలుగోడు, ఏప్రిల్ 18 (నంది పత్రిక):** ఐసిడిఎస్ ప్రాజెక్ట్ ఆత్మకూరులో ఖాళీగా ఉన్న అంగన్వాడీ కార్యకర్తలు మరియు ఆయాల పోస్టుల భర్తీకి అర్హులైన అభ్యర్థుల నుండి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు ఐసిడిఎస్ శిశు అభివృద్ధి సేవా పథకాధికారిణి కోటేశ్వరమ్మ ఒక ప్రెస్ నోట్‌లో తెలిపారు. ఈ సందర్భంగా ఆమె వివరించిన ప్రకారం, వెలుగోడు వారి గట్టుతండా అంగన్‌వాడి కేంద్రాన్ని వెలుగోడుకు మార్చడం జరిగింది. ఈ మార్పు నేపథ్యంలో గట్టుతండా పూర్తిస్థాయిలో ఖాళీగా ఉన్న ఆయా పోస్టుకు వెలుగోడులో ఎస్టీ (గిరిజన) వర్గానికి చెందిన అర్హులైన మహిళలు దరఖాస్తు చేసుకోవచ్చని సూచించారు. అభ్యర్థుల ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా అవసరమైన అర్హతలు ఉండాలని, సంబంధిత ధృవపత్రాలతో దరఖాస్తులను సమర్పించాలని సూచించారు. స్థానిక అభ్యర్థులకు ప్రాధాన్యత ఇవ్వబడుతుందని, నియామకం పారదర్శకంగా నిర్వహించబడుతుంది. అంగన్వాడీ కేంద్రాల ద్వారా గర్భిణీలు, బాలింతలు మరియు చిన్నారులకు పోషకాహారం, ఆరోగ్య సేవలు అందించే కీలక బాధ్యతలు నిర్వహిస్తున్నారని, అందువల్ల ఈ పోస్టులకు అర్హత కలిగిన వారు ముందుకు రావాలని ఆమె పేర్కొన్నారు.



## స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం

**కర్నూలు నంది పత్రిక బ్యూరో.....** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపీఎస్ ఆదేశాల మేరకు మూడో శనివారం సందర్భంగా జిల్లా వ్యాప్తంగా పోలీసు అధికారులు , సిబ్బంది కలిసి స్వచ్ఛత కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా పోలీసు అధికారులు, సిబ్బంది తమ తమ పోలీస్ స్టేషన్లు, కార్యాలయాల పరిసరాలను శుభ్రపరిచారు. చెత్తాచెదారాలను తొలగించడం, శుభ్రపరచడం, పిచ్చిమొక్కలను తొలగించడం వంటి చర్యలు చేపట్టారు. స్వచ్ఛతతో ఆరోగ్యం సాధ్యమని, ప్రతి ఒక్కరూ తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని పోలీసు అధికారులు సూచించారు. ఈ కార్యక్రమంలో డిఎస్పీలు, సిఐలు, ఎస్సైలు మరియు సిబ్బంది ఉత్సాహంగా పాల్గొన్నారు.



# రైతు బజార్ ద్వారా రైతులు తమ ఉత్పత్తులను విక్రయించుకునేలా తగిన చర్యలు తీసుకోవాలి





**నిర్ణీత ధరలకు ఉత్పత్తులను విక్రయించుకోవాలి**

**రైతులకు మాత్రమే స్టాళ్లను కేటాయించాలి**

**జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి**

**కర్నూలు, నంది పత్రిక బ్యూరో....**రైతు బజార్ ద్వారా రైతులు తమ ఉత్పత్తులను విక్రయించుకునేలా తగిన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి అధికారులను ఆదేశించారు. శనివారం స్వచ్ఛాంధ్ర - స్వర్ణాంధ్ర కార్యక్రమంలో భాగంగా నగరంలోని సి క్యాంప్ రైతు బజార్ ను పరిశీలించారు. రైతు బజార్ లో కూరగాయలను విక్రయిస్తున్న వారు, వినియోగదారులతో మాట్లాడి రైతు బజార్ పని తీరును కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. వ్యర్థమైన కూరగాయలు, ఆకు కూరలతో బయో కంపోస్ట్ పద్ధతి ద్వారా తయారు చేస్తున్న ఎరువుల విధానాన్ని కలెక్టర్ పరిశీలించారు.

ఈ సందర్భంగా కలెక్టర్ రైతు బజార్ లో రైతులకు, వినియోగదారులకు తగిన మౌలిక వసతులు ఏర్పాటు చేయాలని, రైతు బజార్ ను పరిశుభ్రంగా ఉంచాలని అధికారులను ఆదేశించారు. కూరగాయలు విక్రయిస్తున్న రైతులతో మాట్లాడుతూ ఇక్కడ మీకు అంతా బాగుందా, సరైన చోటు దొరుకుతుందా, టాయిలెట్ వసతులు ఎలా ఉన్నాయి అని కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. మీకు ఎంత పొలం ఉంది ? ఎన్ని రకాల పంటలు పండిస్తున్నారు? వాటికి ఎంత ఖర్చు వస్తుంది? పెట్టుబడి పోను ఎంత ఆదాయం వస్తుంది? ప్రతి రోజు ఎంత అమ్మకాలు చేస్తున్నారన అడిగి తెలుసుకున్నారు. అదే విధంగా ప్రభుత్వం నుండి సంక్షేమ పథకాలు ఏమైనా అందుతున్నాయా అని అడిగి తెలుసుకున్నారు. రైతులకు ఏవైనా సమస్యలు ఉన్నాయా అని అడిగినప్పుడు, కొంతమంది స్టాళ్ల కొరత ఉందని చెప్పారు. రైతుల నుండి సమస్యల వివరాలు తీసుకుని, పరిష్కరించగలిగే సమస్యల జాబితాను ఇవ్వాలని కలెక్టర్ కర్నూలు ఆర్డీఓ ను ఆదేశించారు. వినియోగదారులతో కూడా కలెక్టర్ మాట్లాడారు. తాజా కూరగాయలు అందుతున్నాయా, నిర్ణీత ధరలకు విక్రయిస్తున్నారా, తూకాల్లో ఏమైనా లోపాలు ఉన్నాయా అని అడిగి తెలుసుకున్నారు. రైతులకు స్టాళ్లను ఎలా కేటాయిస్తున్నారని కలెక్టర్ రైతు బజార్ అధికారులను ఆరా తీశారు. రైతు మా వద్ద నుండి అప్లికేషన్ తీసుకువెళ్లి, దానిపై ఎ=ూ, వీ=ూ మరియు గ్రామ సచివాలయం అధికారుల నుండి ధృవీకరణ పొందిన తర్వాత రైతు బజార్ అధికారులు ఫీల్డ్ ఎంక్వైరీ చేసి, అతను నిజంగా రైతే అని నిర్ధారించుకున్నాక లోపల స్టాల్ కేటాయిస్తామని రైతు బజార్ అధికారులు కలెక్టర్ కి వివరించారు.. కూరగాయలు అమ్మే వారిలో దళారీలు ఉండకూడదని, రైతులు మాత్రమే తమ ఉత్పత్తులను విక్రయించుకునేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులకు స్పష్టం చేశారు. రైతు బజార్ అధికారులను ప్రశ్నించారు.. అనంతరం వ్యర్థమైన కూరగాయలతో, ఆకు కూరలతో బయో కంపోస్ట్ ఏ విధంగా తయారు చేస్తున్నారని కలెక్టర్ యంత్రాన్ని పరిశీలించారు. తయారు చేసిన వర్మీ కంపోస్ట్ లను రైతులకు అందచేసే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో కర్నూలు ఆర్డీఓ సందీప్ కుమార్, మున్సిపల్ కమిషనర్ విశ్వనాథ్, డిప్యూటీ కమిషనర్ సతీష్ కుమార్ రెడ్డి, రైతు బజార్ ఎస్టేట్ అధికారి కళ్యాణి, తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి సహాయనిధి నిరుపేదలకు వరం

**టీడీపీ ఇన్చార్జ్ ఎన్. రాఘవేంద్ర రెడ్డి**



**మంత్రాలయం , న్యూస్ :-** ముఖ్యమంత్రి సహాయ నిధి నిరుపేదలకు వరమని మంత్రాలయం టిడిపి ఇన్చార్జి ఎన్ రాఘవేంద్ర రెడ్డి అన్నారు. శనివారం మండల పరిధిలోని మాధవరం గ్రామంలోని తెదేపా కార్యాలయంలో మంత్రాలయం , కౌతాళం , కోసిగి , పెద్దకడుబూర్ నాలుగు మండలాలకు మంజూరైన రూ. 9.92లక్షల ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేద బాధిత కుటుంబాలకు తక్షణ ఉపశమనం కల్పిస్తున్న రాష్ట్ర ప్రభుత్వానికి ప్రజల తరఫున కృతజ్ఞతలు తెలిపారు. ప్రజల కష్టాలను తమ కష్టాలుగా భావిస్తూ అవసరమైన సమయంలో ముఖ్యమంత్రి సహాయనిధి అందిస్తున్న రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వం ఆదర్శనీయమన్నారు. ఇలాంటి పథకాల వల్ల వేలాది కుటుంబాలకు సీఎం సహాయ నిధి భరోసా ఇస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో నాలుగు మండలాల టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

## మహిళా నాయకత్వాన్ని అనిచివేస్తున్న కాంగ్రెస్ పార్టీ, మిత్రపక్షాలు ..

**మహిళా బిల్లును అడ్డుకోవడం సరైన విధానం కాదు**

**ఆదోని మండలం భారతీయ జనతా పార్టీ అధ్యక్షుడు ఉషా రాజు**

**నంది పత్రిక ఆదోని ప్రతినిధి** మహిళ నాయకత్వాన్ని అనచి వేస్తున్న కాంగ్రెస్ పార్టీ మరియు మిత్రపక్షాలు, మహిళ బిల్లు అడ్డుకోవడంసరైన విధానం కాదని ఆదోని మండలం భారతీయ జనతా పార్టీ అధ్యక్షులు ఉషా రాజు అన్నారు **మహిళలంటే కేవలం...** శ్రీమతి సోనియా గాంధీ గారుశ్రీమతి ప్రియాంక గాంధీ గారు వారి కుటుంబ సభ్యులు మాత్రమే మహిళలుగా కాంగ్రెస్ పార్టీ పరిగణిస్తుంది మిగతా మహిళ మూర్తులను ఓట్ బ్యాంకు రాజకీయాల కోసం వాడుకుంటుంది అన్నారు కాంగ్రెస్ పార్టీ వాటి మిత్రపక్ష పార్టీల వైఖరిని నేను తీవ్రంగా వ్యతిరేకిస్తున్నాను అని అన్నారు



## ఉపాధి హామీ పనులు తనిఖీ చేసిన.. ఎంపీడీవో గోపికృష్ణ




**జూపాడుబంగ్లా :ఏప్రిల్ :18: (నంది పత్రిక )** మండల పరిధిలోని తంగడంచ గ్రామంలో జరుగుతున్న ఉపాధి హామీ పనులను శనివారం ఎంపీడీవో గోపి కృష్ణ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ ఎండలు పెరుగుతున్నందున ఉదయం ఉపాధి హామీ పనికి తొందరగా ఉదయం 6 గంటలకు పనికి వెళ్లి 10 గంటలకు పని పూర్తి చేసుకొని ఇంటికి వెళ్లాలన్నారు. అనంతరం కూలీల హాజరు మాస్టర్ రోల్స్ తనిఖీ కూలీలకు సకాలంలో వేతనాలు అందేలా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీవో రేష్మ, ఈసీ అశోక్ పాల్గొన్నారు.

## ఏప్రిల్ 25 వ తేదీన నిర్వహించనున్న పాలిటెక్నిక్ (పాలీసెట్) ప్రవేశపరీక్షకు పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలి

**జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి**




**కర్నూలు, నంది పత్రిక బ్యూరో....**ఏప్రిల్ 25 వ తేదీన నిర్వహించనున్న పాలిటెక్నిక్ (పాలీసెట్) ప్రవేశపరీక్ష నిర్వహణకు పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి సంబంధిత అధికారులను ఆదేశించారు. శనివారం కలెక్టరేట్ మినీ కాన్ఫరెన్స్ హాల్ లో ఏప్రిల్ 25 వ తేదీన నిర్వహించనున్న పాలిటెక్నిక్ (పాలీసెట్) ప్రవేశపరీక్ష ఏర్పాట్లపై సంబంధిత అధికారులతో జిల్లా స్థాయి సమన్వయ కమిటీ సమావేశాన్ని కలెక్టర్ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఈ నెల 25 వ తేదిన నిర్వహించే పాలిటెక్నిక్ (పాలీసెట్) ప్రవేశపరీక్ష ఉదయం 11 నుండి మధ్యాహ్నం 1 గంట వరకు జరుగుతుందన్నారు. పరీక్షల పర్యవేక్షణ కోసం ఒక సీనియర్ నోడల్ ఆఫీసర్‌ను నియమించడం జరిగిందన్నారు. జిల్లా అంతటా 21 పరీక్షా కేంద్రాలలో 6904 విద్యార్థులు పరీక్షకు హాజరు కానున్నారన్నారు.. పరీక్షా కేంద్రాలలో విద్యుత్ సరఫరాలో అంతరాయం లేకుండా చూడాలని కలెక్టర్ విద్యుత్ శాఖాధికారులను ఆదేశించారు. విద్యార్థులు పరీక్షా కేంద్రాలకు చేరుకోవడానికి వీలుగా అవసరమైన ప్రాంతాలలో ఆర్టీసీ (=ుజ) బస్సులను నడపాలని కలెక్టర్ ఆర్టీసీ అధికారులను ఆదేశించారు. ప్రతి పరీక్షా కేంద్రం వద్ద మెడికల్ ఫస్ట్ ఎయిడ్ కిట్‌లు మరియు ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉంచాలని కలెక్టర్ వైద్య సిబ్బందిని ఆదేశించారు. పరీక్ష కేంద్రాల వద్ద త్రాగునీటి సౌకర్యం మరియు పరిశుభ్రతను మెయింటైన్ చేయాలన్నారు. పరీక్షా పత్రాల తరలింపు మరియు భద్రతపై కూడా ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు. పరీక్షా కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలు చేయాలన్నారు.. పరీక్షా సమయంలో కేంద్రాల చుట్టుపక్కల ఉన్న జిరాక్స్ సెంటర్లు మరియు ఇతర దుకాణాలను మూసివేసే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. సమావేశంలో ఇంచార్జి డిఆర్ఓ చిరంజీవి, గవర్నమెంట్ పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపల్ ప్రసాద్, డిప్యూటీ కమిషనర్ సతీష్ కుమార్ రెడ్డి, ఏపీఎస్పీడీసీఎల్, విద్యుత్ శాఖ, పోలీస్ శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి నీటి చుక్కను పొదుపు చేయడం మనందరి బాధ్యత.

**ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ ఖ. వెంకటేశ్వర్లు**

**కర్నూలు నంది పత్రిక బ్యూరో....** ప్రతి మూడవ శనివారం నిర్వహించే "=ూూ=ూ" కార్యక్రమంలో భాగంగా నీటి సంరక్షణపై అవగాహన మరియు డైట్ ప్రాంగణంలో మొక్కల నాటే కార్యక్రమం విజయవంతం...కర్నూలు ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో ప్రతి మూడవ శనివారం నిర్వహించే =ూూ=ూ కార్యక్రమాన్ని ఆసుపత్రి సిబ్బంది ఈరోజు విజయవంతంగా నిర్వహించారు. ఈ నెల "సేవ్ వాటర్" (నీటి సంరక్షణ) అనే థీమ్‌తో పాటు పర్యావరణ పరిరక్షణలో భాగంగా డైట్ ప్రాంగణంలో మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ ఖ. వెంకటేశ్వర్లు మాట్లాడుతూ :- ఆసుపత్రి వంటి పెద్ద సంస్థలలో నీటి వినియోగం ఎక్కువగా ఉంటుంది. ప్రతి నీటి చుక్కను పొదుపు చేయడం మనందరి బాధ్యత. ఆసుపత్రి సిబ్బంది, రోగులు మరియు వారి సహాయకులు నీటిని వృథా చేయకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. పర్యావరణాన్ని కాపాడుకోవడంలో భాగంగా ఈరోజు డైట్ ప్రాంగణంలో మొక్కలను నాటడం జరిగిందన్నారు. నీటిని పొదుపు చేయడంతో పాటు, నాటిన ప్రతి మొక్కను సంరక్షించి ఆసుపత్రి ప్రాంగణాన్ని పచ్చదనంతో నింపడమే మా లక్ష్యం అన్నారు. ఈ ప్రోగ్రామ్ ద్వారా సిబ్బందిలో సామాజిక స్పృహను పెంపొందిస్తున్నాం అన్నారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి సూపరింటెండెంట్ తో పాటు డిప్యూటీ సూపరింటెండెంట్ డా లక్ష్మీ భాయి ,డా పద్మజ, అడ్మినిస్ట్రేషన్ అధికారులు సింధు సుబ్రహ్మణ్యం, డా శివ బాల, డా కిరణ్ కుమార్, డా సునీల్ ప్రశాంత్, డా క్లింటన్, గ్రేడ్ 2 నర్సింగ్ సూపరింటెండెంట్ గౌరీ , అలాగే నర్సింగ్ విద్యార్థినిలు మరియు పారిశుధ్య కార్మికులు, ఇతర ఆసుపత్రి సిబ్బంది పెద్ద ఎత్తున పాల్గొనడం జరిగింది.




## జల సంరక్షణ మనందరి బాధ్యత ..

**డా.చిట్టి నరసమ్మ.. ఎడియంఇ & ప్రిన్సిపల్, కర్నూల్ మెడికల్ కాలేజ్...**

**కర్నూలు నంది పత్రిక బ్యూరో.....** జల సంరక్షణ అందరి బాధ్యత అని ప్రతి విద్యార్థి నీటిని పొదుపుగా ఉపయోగించాలని వృధా చేయరాదని తెలుపుతూ వాటర్ బడ్జెట్ గురించి విద్యార్థులకు ప్రిన్సిపల్ వివరించారు. శనివారం రాష్ట్ర ప్రభుత్వ స్వర్ణ ఆంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా మెడికల్ కాలేజీ యందు ప్రత్యేక కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ మాట్లాడుతూ విద్యార్థులందరూ నీటి సంరక్షించుకోవాలి మానవాళి మనుగడకు నీరే ఆధారమని వివరించారు. అనంతరం మొక్కలు నాటడం జరిగింది. విద్యార్థుల చే నేటి సంరక్షణ స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం పై ప్రతిజ్ఞ చేయించడం జరిగింది. అనంతరం ర్యాలీ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలోవైస్ ప్రిన్సిపల్ లు డాక్టర్ హరి చరణ్, డాక్టర్ సిందియా శుభప్రద, కమ్యూనిటీ మెడిసిన్ అసోసియేషన్ ప్రొఫెసర్లు డాక్టర్ అరుణ డాక్టర్ రేణుక డాక్టర్ ప్రసన్న రాణి డాక్టర్ రవి నాయక్ డా. పుష్పలత డాక్టర్ వైష్ణవి, లెక్చరర్ సురేష్ కుమార్ , పీజీ యూజీ విద్యార్థులు పాల్గొన్నారు.



# జిల్లాలో బాల్యవివాహాలు, టీనేజీ ప్రెగ్నెన్సీ లను పూర్తిగా నివారించాలి



## బాల్యవివాహాలు చేస్తే బాధ్యులైన వారికి లక్ష రూపాయల జరిమానా, రెండు సంవత్సరాల కారాగార శిక్ష

### జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ.సిరి

**కర్నూలు నంది పత్రిక బ్యూరో....**జిల్లాలో టీనేజ్ ప్రెగ్నెన్సీ, బాల్య వివాహాల నివారణకు కఠిన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ. సిరి అధికారులను ఆదేశించారు.శనివారం కలెక్టరేట్ మినీ కాన్ఫరెన్స్ హాల్ లో టీనేజ్ ప్రెగ్నెన్సీ, బాల్య వివాహాల నివారణ పై జిల్లా కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు.. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... జిల్లాలో ఇంకా బాల్యవివాహాలు,టీనేజీ ప్రెగ్నెన్సీ లు నమోదు అవుతున్నాయని, వీటిపై నిరంతరం నిఘా ఉంచి పూర్తిగా అరికట్టాలని అధికారులను ఆదేశించారు. గ్రామ సచివాలయ మహిళా పోలీస్ , ఏఎన్ఎం, ఆశ సిబ్బంది వారి పరిధిలో కౌమార దశలో ఉన్న బాలికలను, వారి తల్లిదండ్రులతోనూ సంప్రదిస్తూ బాల్య వివాహాలు చేయకుండా, టీనేజ్ గర్భం దాల్చకుండా వారికి సరైన సూచనలు చేయాలని,ఇందువల్ల జరిగే ఉండాలని, దుష్పరిణామాలను వివరించాలని ఆదేశించారు. బాల్య వివాహాలు చేస్తే బాధ్యులైన వారికి లక్ష రూపాయల జరిమానా, రెండు సంవత్సరాల కారాగార శిక్ష ఉంటుందని, బాల్య వివాహాలు చేసిన వారికి బాల్య వివాహ చట్ట ప్రకారం శిక్ష కాకుండా, నిర్భయ చట్టం కూడా అమలు చేస్తారని, కేసు బుక్ చేస్తే బెయిల్ కూడా రాదని తల్లిదండ్రులకు అవగాహన కల్పించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. జిల్లాలోని 361 పాఠశాలలలో బాలికలతో సఖ్యతతో ఉండే మహిళా టీచర్ (ఫ్రెండ్లీ టీచర్ ) ను నోడల్ అధికారిగా ఏర్పాటు చేసుకుని, బాల్య వివాహాలు జరగకుండా అవగాహన కల్పించే విధంగా చర్యలు తీసుకావాలని డీఈవో సుధాకర్ ను ఆదేశించారు..ప్రతి పాఠశాలలో చైల్డ్ హెల్ప్ లైన్ నంబర్ 1098 ను ఏర్పాటు చేయించాలన్నారు. అలాగే పాఠశాలల్లో బాల్య వివాహాల నిర్మూలనపై విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించాలన్నారు. అలాగే అబ్బాయిలకు ఫోక్సో చట్టం గురించి పోలీసు అధికారులు అవగాహన కల్పించాలన్నారు. ప్రతి గ్రామంలో అవగాహన సదస్సులు నిర్వహించేలా అన్ని శాఖల అధికారులు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు.అమ్మాయిలు చిన్న వయసులోనే గర్భం దాల్చడం వలన జరిగే నష్టాలను, ఇబ్బందులను కర్నూలు జిల్లా వైద్య విద్యార్థినుల ద్వారా జిల్లాలోని అన్ని పాఠశాలల్లో అవగాహన కల్పించే కార్యక్రమాలను నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని



డిఎంహెచ్వో, జిజిహెచ్ సూపరింటెండెంట్ లను ఆదేశించారు. బాల్య వివాహాలు జరగకుండా, టీనేజీ ప్రెగ్నెన్సీలు నమోదు కాకుండా చైతన్యం తీసుకు వచ్చేలా కళాజాత బృందాలను, బాల్య వివాహ ముక్త్ భారత్ ప్రచార రథము, సోషల్ మీడియా ద్వారా విస్తృతంగా ప్రచారం కల్పించాలని ఐసిడిఎస్ పిడి విజయ ను ఆదేశించారు.అమ్మాయిలకు , అబ్బాయిలకు విడివిడిగా సెక్స్ ఎడ్యుకేషన్ పై అవగాహన కల్పించే కార్యక్రమాలు ఏర్పాటు చేయడానికి జూలై నెలలోపు కార్యాచరణ తీసుకురావాలని కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు.సమావేశంలో కర్నూలు సర్వజన ఆసుపత్రి సూపర్డెంట్ డాక్టర్ వెంకటేశ్వర్లు , డిసిహెచ్ఎస్ డాక్టర్ జఫ్రుల్లా , డిఎం హెచ్ ఓ డాక్టర్ కామేశ్వరరావు , ఐ సి డి ఎస్ పిడి విజయ మెడికల్ కాలేజ్ గైనకాలజీ ప్రొఫెసర్ డాక్టర్ సావిత్రి సుధాకర్ , జిల్లా చైల్డ్ ప్రొటెక్షన్ ఆఫీసర్ శారద , మలేరియా ఆఫీసర్ డాక్టర్ నూకరాజు , ఆదోని ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ నాగరాజు , డిఆర్డిఏ పిడి రమణారెడ్డి మొదలగు వారు పాల్గొన్నారు.

# ఆదోని మండల నికి నీటి సమస్యను పరిష్కరించండి

### సలకలకొండ ప్రతాపరెడ్డి




**నంది పత్రిక ఆదోని ప్రతినిధి** ఆదోని మండలంలోని అన్ని గ్రామాలకు నీటి సమస్యను పరిష్కరించాలని సలకలకొండ ప్రతాప్ రెడ్డి రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకి విజ్ఞప్తి చేశారు శుక్రవారం మంగళగిరి తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయంలో శుక్రవారం జరిగిన క్లస్టర్ మీటింగ్లో మాజీ ఎమ్మెల్యే మీనాక్షి నాయుడు అన్న గారి ఆదేశాలుమేరకు ఆదోని నియోజకవర్గం నుండి క్లస్టర్ మెంబర్స్ హాజరవడం జరిగింది ఆ మీటింగ్ అనంతరం ఆదోని నీటి సమస్యను పరిష్కరించాలని ఆయన కోరారు అందుకు స్పందించి ఆదోని నీటి సమస్యను పరిష్కరిస్తానని ప్రతాప్ రెడ్డికి చంద్రబాబు హామీ ఇచ్చారు

# స్వచ్ఛగ్రామాలను తయారు చేసుకుందాం

### - ప్రత్యేకాధికారి సోషల్ వెల్ఫేర్ డీడీ చింతామణి




**కొత్తపల్లి - నంది పత్రిక :** పరిసరాల పరిశుభ్రతను పాటిస్తూ గ్రామాలను స్వచ్ఛగ్రామాలుగా తయారు చేసుకుందామని మండల ప్రత్యేకాధికారి సోషల్ వెల్ఫేర్ డీడీ చింతామణి సూచించారు. శనివారం మండల కేంద్రంలో ఎంపీడీఓ మేరి అధ్యతన స్వర్ణాంధ్ర- స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం నిర్వహించారు. అదేవిధంగా గువ్వలకుంట్లలో ఏఓ అమిరున్నీసా బేగం, శివపురంలో ఏపీఎం పుల్లయ్య, దుద్యాల గ్రామంలో ఎంఈఓ -1 నాగరాజులు స్వర్ణాంధ్ర-స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాలను చేపట్టారు. పరిశుభ్రతను పాటిస్తూ స్వచ్ఛగ్రామాలను చేసుకోవాలన్నారు. అదేవిధంగా తడి, పొడి చెత్తను వేరుగా వేరుగా వేయాలని, ప్లాస్టిక్ ను నిషేదించేందుకు ప్రతి ఒక్కరు ముందుకు రావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో డీప్యూటీ తహసీల్దార్ అరుణ, ఏపీఓ విమలమ్మలు, డీప్యూటీ ఎంపీడీఓ కేపీఆర్ శర్మ, ఆయా శాఖల అధికారులు పాల్గొన్నారు.



# నీటి భద్రత - జలధార - జలహారతి ద్వారా చెరువులు, వాగులు, వంకలలో పూడిక తొలగింపు, అడ్డంకుల నివారణ చర్యలు చేపట్టాం



## నీటి నిల్వ ద్వారా భూగర్భ జలమట్టం పెంపు ప్రధాన లక్ష్యం.

### జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి

**కర్నూలు, నంది పత్రిక బ్యూరో....**నీటి భద్రత - జలధార జలహారతి ద్వారాచెరువులు, వాగులు, వంకలలో పూడిక తొలగింపు, అడ్డంకుల నివారణ చర్యలు చేపట్టామని జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి తెలిపారు.శనివారం "స్వర్ణాంధ్ర స్వచ్ఛాంధ్ర" కార్యక్రమంలో భాగంగా కోడుమూరు మండలం ఆమడగుంట్ల గ్రామంలో "జలధార - జలహారతి" థీమ్ తో వీబీ జీ రామ్ జీ పథకం కింద పోచమ్మ చెరువులో పూడిక తీత పనులకు కలెక్టర్ భూమి పూజ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో వర్షపు నీటిని నిల్వ చేసేందుకు, తద్వారా భూగర్భ జలమట్టాన్ని పెంచేందుకు ప్రభుత్వం "నీటి భద్రత - జలధార - జలహారతి" అనే కార్యక్రమాన్ని చేపట్టిందన్నారు. ఇందులో భాగంగా పాత చెరువులు, వాగులు వంకలలో పేరుకుపోయిన పూడికను తీయడం, అడ్డుగా ఉన్న పిచ్చి మొక్కలు, పొదలు రాళ్లను తొలగించి నీరు సాఫీగా ప్రవహించేలా చేసి నీటిని నిల్వ చేయడం ప్రధాన లక్ష్యంగా చర్యలు తీసుకుంటున్నామన్నారు. నిల్వ చేసిన నీరు భూమిలోకి ఇంకడం ద్వారా భూగర్భ జల మట్టాన్ని పెంచుకోగలమన్నారు. ఈ ప్రాజెక్టు ద్వారా జిల్లాలో భూగర్భ జలమట్టాన్ని 3 మీటర్ల మేర పెంచడమే ప్రధాన లక్ష్యం అన్నారు. ప్రస్తుతం జిల్లాలో సగటున 6.6 మీటర్ల లోతులో నీరు లభ్యమవుతుండగా, కొన్ని ప్రాంతాల్లో అది 10 మీటర్ల వరకు ఉందన్నారు. ఈ 100 రోజుల ప్రణాళిక ద్వారా భూగర్భ జల మట్టాన్ని మెరుగుపరిచి, కనీసం 3 మీటర్ల లోతులోనే నీరు లభించేలా చేయడమే ప్రభుత్వ లక్ష్యం అన్నారు. ఎండల తీవ్రత దృష్ట్యా, కూలీలు ఉదయం 6 గంటల నుండి 10 గంటల లోపు పని పూర్తి చేసుకోవాలన్నారు. పని చేసే చోట మెడికల్ కిట్లు, నీటి వసతి మరియు నీడను ప్రభుత్వం కల్పిస్తుందన్నారు. ఎండలు 42-43 డిగ్రీలు నమోదవుతున్నందున, తగినన్ని నీళు తాగాలన్నారు. మాంసాహారాన్ని తగ్గించి శాకాహారం, మజ్జిగ మరియు కొబ్బరి నీళ్ల తీసుకోవాలన్నారు. గర్భిణీలు మరియు చిన్న పిల్లలు, ముసలివారు ఎండలో బయటకు రాకుండా జాగ్రత్త పడాలన్నారు. ఇంకా ఎవరైనా పనికి రాకుండా ఉంటే వారిని తీసుకురావాలని, చెల్లింపులు కూడా త్వరగా జరుగుతాయని మరియు కేటాయించిన 100 పని దినాలను పూర్తి చేయాలన్నారు. మనం పరిశుభ్రంగా ఉండటమే కాకుండా, మన చుట్టుపక్కల పరిసరాలను కూడా పరిశుభ్రంగా ఉంచుకోవాలనే ఉద్దేశ్యంతో రాష్ట్ర ప్రభుత్వం స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాన్ని చేపడుతోందన్నారు. వంట చేసే ముందు, తినే ముందు చేతులను శుభ్రంగా. ప్రతిరోజూ తప్పనిసరిగా స్నానం చేయాలన్నారు. గోర్లను నీట్‌గా కత్తిరించుకోవాలన్నారు. వంట చేసిన తర్వాత పాత్రలపై మూతలు పెట్టాలని మరియు వండిన వెంటనే తినేయాలన్నారు. వండిన ఆహారాన్ని రెండు రోజుల వరకు ఉంచి తినకూడదన్నారు. ముఖ్యంగా ఎండాకాలంలో ఇది చాలా ప్రమాదం అన్నారు. ప్లాస్టిక్‌ను ఎక్కువగా వాడకూడదన్నారు. కర్నూలు పట్టణంలోని కె.సి. కెనాల్‌ను ఉదాహరణగా తీసుకుంటే ఆ కాలువలో మంచి నీరు ప్రవహిస్తుంది, కానీ ప్రజలు అందులో కూడా చెత్త వేస్తున్నారన్నారు. ప్రభుత్వం ఎంతవరకు అని చేస్తుందనీ, బాధ్యత కేవలం ప్రభుత్వానిదేనా? ప్రజలకు బాధ్యత లేదా? అని కలెక్టర్ ప్రశ్నించారు?? మనమందరం ఆ కె.సి. కెనాల్ నీటినే తాగుతున్నాం కాబట్టి దానిని శుభ్రంగా ఉంచుకోవడం మనందరి బాధ్యత అన్నారు. మన ఇంట్లో కూడా తడి చెత్తను, పొడి చెత్తను వేరు చేసి ఉదయాన్నే పారిశుధ్య సిబ్బంది వచ్చినప్పుడు ఆ చెత్తను వారికి అందించి సహకరించాలన్నారు. పాజిటివ్ పబ్లిక్ పర్సెప్షన్ లో కాల్ వచ్చినపుడు వాస్తవమే చెప్పాలన్నారు. చెత్తను ఎక్కడపడితే అక్కడ పడేయకూడదన్నారు. ప్లాస్టిక్ మట్టిలో కలిస్తే వేల సంవత్సరాల వరకు అలాగే ఉంటుందన్నారు. మట్టి ఆరోగ్యంగా ఉంటేనే మన ఆరోగ్యం కూడా బాగుంటుందన్నారు. ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించి, దానికి బదులుగా జ్యూట్ బ్యాగులను వాడటం మంచిదన్నారు. అలాగే నీటిని కూడా చాలా జాగ్రత్తగా వాడుకోవాలన్నారు.



ప్రపంచవ్యాప్తంగా మనం ఒక్కొక్కరు కొంచెం నీటిని పొదుపు చేసినా అది చాలా పెద్ద మార్పుకు కారణమవుతుందన్నారు. అలాగే మన కర్నూలు జిల్లాలో అడవుల శాతం చాలా తక్కువగా ఉందన్నారు. మన భూభాగంతో పోలిస్తే కేవలం 6% మాత్రమే అడవులు ఉన్నాయన్నారు. అందుకే మనం చెట్లను పెంచడంపై కూడా దృష్టి పెట్టాలన్నారు. ఈ ఏడాది ప్రతి ఒక్కరికి ఒక్కొక్క మొక్క ఇస్తామని, జాగ్రత్తగా దయచేసి మీ ఇంటి దగ్గర పెంచుకోవాలన్నారు. కలుషితాన్ని తగ్గించాలి అంటే మొక్కలు కంపల్సరీగా నాటాలన్నారు. బహిరంగంగా మల విసర్జన చేయకూడదన్నారు. ఎట్టి పరిస్థితుల్లోనూ టాయిలెట్లు ఉపయోగించాలన్నారు. టాయిలెట్లను నీట్ గా ఉంచుకోవాలన్నారు. ఆడపిల్లలకు 10వ తరగతి అవ్వగానే పెళ్లిళ్లు చేయడం వల్ల కలిగే నష్టాలను (ఆరోగ్య సమస్యలు, కుటుంబ భారం) కలెక్టర్ వివరించారు. ఆడపిల్లలను కనీసం డిగ్రీ వరకు చదివించాలని, అప్పుడే వారు తమ కుటుంబాన్ని మెరుగ్గా చూసుకోగలరని కలెక్టర్ సూచించారు. ఆ కుటుంబం బాగుపడాలన్నా, ఆ ఇంట్లో వెలుగు నిండాలన్నా మీ ఇంట్లో అమ్మాయి చదువుకోవాలన్నారు. ఏ ఇంట్లో అయితే ఆడపిల్ల చదువుకుంటుందో ఆ కుటుంబం, ఆ పిల్లలు అంతా కూడా బాగుంటారన్నారు. ఇంటర్ పర్సెంటేజ్ ఉత్తీర్ణత శాతం లో అమ్మాయిలే 10% ఎక్కువగా పాస్ అయ్యారన్నారు. ఎక్కువ మార్కులతో, ఎక్కువ మంది పాస్ అయ్యారన్నారు. కాబట్టి దయచేసి ఆడపిల్లలను భారం అని అనుకోవద్దన్నారు. అనంతరం అక్కడే ఏర్పాటు చేసిన సభలో పాల్గొని ఉపాధి కూలీలతో కలెక్టర్ "స్వర్ణాంధ్ర స్వచ్ఛాంధ్ర" ప్రతిజ్ఞ చేయించి వారికి అవగాహన కల్పించారు.కార్యక్రమంలో ఇరిగేషన్ ఎస్ఈ బాలచంద్రారెడ్డి, కర్నూలు ఆర్డీఓ సందీప్ కుమార్, డ్వామా పిడి నరసింహా రెడ్డి, డి పి ఓ భాస్కర్, తదితరులు పాల్గొన్నారు.

# స్వీయ గణనలో ప్రజల ముందడుగు అవసరం

### ఎమ్మెల్యేలు గౌరు చరితరెడ్డి, బొగ్గుల దస్తగిరి



**కర్నూలు నంది పత్రిక బ్యూరో.....** దేశాభివృద్ధిలో కీలకమైన జనగణనలో భాగంగా జరుగుతున్న స్వీయ గణన ప్రక్రియలో ప్రజల ముందడుగు అవసరమని ఎమ్మెల్యేలు గౌరు చరితరెడ్డి, బొగ్గుల దస్తగిరి పిలుపునిచ్చారు. ప్రతి కుటుంబం తమ వివరాలను స్వయంగా నమోదు చేసుకోవడం ద్వారా ఈ ప్రక్రియను విజయవంతం చేయాలని తెలిపారు. శనివారం నగరంలోని మాధవి నగర్‌లో గౌరు చరితరెడ్డి, పసుపుల గ్రామంలో బొగ్గుల దస్తగిరి తమ నివాసాల వద్ద మొబైల్ ఫోన్ల ద్వారా డిజిటల్ విధానంలో స్వీయ గణన నమోదు చేసుకున్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యేలు మాట్లాడుతూ.. ఏప్రిల్ 16 నుండి 30 వరకు నిర్వహిస్తున్న స్వీయ గణనలో ప్రజలు స్వచ్ఛందంగా పాల్గొనాలని సూచించారు. వెబ్‌సైట్‌లో 33 ప్రశ్నలకు సమాధానాలు నమోదు చేయాలని తెలిపారు. అనంతరం మే 1 నుండి 30 వరకు ఎన్యూమరేటర్లు గృహాలను సందర్శిస్తారని, ఆ సమయంలో ఎస్ఈ నంబర్ ఇవ్వాల్సి ఉంటుందని వివరించారు. అదే సమయంలో నమోదు చేసిన వివరాల్లో ఏవైనా తప్పులుంటే సరిచేసుకునే అవకాశం ఉంటుందని తెలిపారు.కార్యక్రమంలో సెన్సస్ బాధ్యులు ఎస్.ఇశ్రాయేలు, సూపర్వైజర్లు స్వర్ణలత, వాజిద్, శివశంకర్, రాజు తదితరులు పాల్గొన్నారు.



# కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులకు శుభవార్త.. పెరిగిన కరవు భత్యం

కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులు, పెన్షనర్లకు ఊరటనిస్తూ కేంద్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ప్రధాని నరేంద్ర మోదీ అధ్యక్షతన నేడు సమావేశమైన కేంద్ర కేబినెట్, ఉద్యోగుల కరవు భత్యం (డీఏ)ను 2 శాతం పెంచేందుకు ఆమోదం తెలిపింది. ఈ పెంపుతో ఉద్యోగుల జీతాలు, పెన్షనర్ల భత్యం పెరగనుంది. సాధారణంగా ఫిబ్రవరి లేదా మార్చిలో రావాల్సిన ఈ ప్రకటన ఈ ఏడాది ఆలస్యమైంది.

# డిజిటల్ సేవలను వినియోగించుకోవాలి

### - మండల వ్యవసాయాధికారి అమిరున్నీసా బేగం

**కొత్తపల్లి - నంది పత్రిక:** రైతులు వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించే డిజిటల్ సేవలను వినియోగించుకోవాలని మండల వ్యవసాయాధికారి అమిరున్నీసా బేగం సూచించారు. శనివారం మండల పరిధిలోని గువ్వలకుంట్ల గ్రామ రైతుసేవా కేంద్రాన్ని తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రైతులకు వ్యవసాయం గిట్టుబాటుగా మారడానికి నూతన సాంకేతికతల ఏఐ డిజిటల్ సేవలను రైతులు వినియోగించుకోవాలని సూచించారు. ఏపీఏఐఎంఎస్ వంటి యాప్ని రైతులు వాడాలన్నారు. ఫార్మర్ రిజిస్ట్రేషన్, ప్రతి రైతుకు తప్పనిసరి అని సూచించారు. అనంతరం రైతులకు డిజిటల్ సేవలపై అవగాహన కల్పించారు.



# పట్టణ పారిశుధ్యంపై కఠిన చర్యలు తీసుకోవాలి

**నంద్యాల బ్యూరో, ఏప్రిల్ 18(నంది పత్రిక):-** నంద్యాల పట్టణంలో పారిశుధ్యాన్ని కట్టుదిట్టంగా అమలు చేయాలని జిల్లా కలెక్టర్ మరియు మున్సిపల్ స్పెషల్ అధికారి జి. రాజకుమారి స్పష్టం చేశారు. శనివారం రాత్రి మున్సిపల్ కార్యాలయ సమావేశ భవనంలో మున్సిపల్ అధికారులతో సంపూర్ణ పరిశుభ్రత చర్యలపై సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశంలో మున్సిపల్ కమిషనర్ శేషన్న, మున్సిపల్ ఇంజనీర్లు, శానిటరీ ఇన్స్పెక్టర్లు, శానిటేషన్ సెక్రటరీలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పట్టణ పారిశుధ్యాన్ని మరింత మెరుగుపరచడం కోసం సమగ్ర కార్యాచరణ అవసరమని తెలిపారు. ముఖ్యంగా చెత్త కుప్పలు తొలగింపు, మురుగు కాల్వల శుభ్రతపై ప్రత్యేక దృష్టి సారించాలని అధికారులను ఆదేశించారు. పట్టణంలో ఎక్కడా చెత్త పేరుకుపోకుండా క్రమబద్ధమైన చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్లాస్టిక్ నిషేధంపై కఠినంగా వ్యవహరించాలని, దాని దుష్ప్రభావాలపై ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించాలని కలెక్టర్ పేర్కొన్నారు. రాబోయే స్వచ్ఛ సర్వేక్షణ్‌ను దృష్టిలో ఉంచుకొని సమగ్ర ప్రణాళిక రూపొందించి, పట్టణాన్ని మెరుగైన స్థాయికి తీసుకెళ్లేలా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ఇంటింటికీ చెత్త సేకరణ విధానాన్ని మరింత సమర్థవంతంగా అమలు చేయాలని, తడి మరియు పొడి చెత్తను వేర్వేరుగా సేకరించే విధానాన్ని కచ్చితంగా పాటించాల్సిందిగా సూచించారు. హోటళ్లు, ఫంక్షన్ హాళ్లు వంటి బల్క్ వ్యర్థ ఉత్పత్తిదారులు నిబంధనలు తప్పనిసరిగా పాటించేలా పర్యవేక్షణ పెంచాలని తెలిపారు. పారిశుధ్య నిర్వహణలో భాగంగా వాహనాల సామర్థ్యం, సిబ్బంది లభ్యత, వయోపరిమితి దాటిన కార్మికుల స్థానంలో కొత్త సిబ్బంది నియామకం వంటి అంశాలపై సమగ్రంగా వివరాలు అడిగి తెలుసుకున్నారు. డోర్-టు-డోర్ చెత్త సేకరణలో ప్రస్తుతం ఉపయోగిస్తున్న తోపుడు బండ్లు సరిపోవడం లేదని, వాటి స్థానంలో ఆటోలు ఏర్పాటు చేస్తే అయ్యే వ్యయంపై సమగ్ర నివేదిక సమర్పించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. కమర్షియల్ ప్రాంతాల్లో రాత్రి వేళల్లో కూడా చెత్త సేకరణను అమలు చేసే అంశంపై పరిశీలన చేయాలని సూచించారు. అలాగే మహిళా సంఘాల భాగస్వామ్యాన్ని పెంచి, ప్రజల్లో పరిశుభ్రతపై చైతన్యం కల్పించడంతో పాటు సమస్యలను వేగంగా పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు.



# నంద్యాలలో బయోడైజెస్టర్ ప్రారంభం

# తడి చెత్తకు శాశ్వత పరిష్కారం





**24 గంటల్లోనే చెత్త నుండి ఎరువు తయారీ**

**రోజుకు 1000 కేజీల తడి చెత్త ప్రాసెసింగ్ సామర్థ్యం**

**వ్యవసాయం, హార్టికల్చర్‌కు నాణ్యమైన ఎరువు**

**జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి**

**నంద్యాల బ్యూరో, ఏప్రిల్ 18(నంది పత్రిక):–** నంద్యాల పట్టణంలో తడి చెత్త నిర్వహణను శాస్త్రీయంగా, సమర్థవంతంగా చేపట్టేందుకు ఆధునిక బయోడైజెస్టర్ (బయో –డిగెస్టర్ ) సౌకర్యాన్ని ఏర్పాటు చేసినట్లు జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి తెలిపారు. శనివారం నంద్యాల పట్టణంలోని పొన్నాపురం కాలనీలో నిర్వహించిన "స్వర్ణాంధ్ర – స్వచ్ఛాంధ్ర" కార్యక్రమంలో భాగంగా 17 లక్షలతో నిర్మించిన బయోడైజెస్టర్ (దీఅశీబయో –డిగెస్టర్) యంత్రాన్ని కలెక్టర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ ఈ బయోడైజెస్టర్ సౌకర్యం ద్వారా రోజుకు సుమారు 1000 కిలోల తడి చెత్తను వినియోగించి, కేవలం 24 గంటల వ్యవధిలోనే అధిక నాణ్యత గల ఎరువుగా మారుస్తుందని తెలిపారు. ఈ ఎరువును వ్యవసాయ భూముల్లో, పండ్ల తోటలలో, అలాగే గృహ స్థాయిలో పెంచుకునే మొక్కలకు ఉపయోగించుకోవచ్చని తెలిపారు. తయారైన ఎరువును మరింత మెరుగైన నాణ్యతతో పొందేందుకు సుమారు 30 రోజులపాటు ప్రత్యేక గుంతల్లో నిల్వ ఉంచితే, అది మెత్తటి పొడి రూపంలోకి మారుతుందని, అనంతరం ప్రజలకు అందుబాటులోకి తీసుకువచ్చేలా చర్యలు చేపడతామని కలెక్టర్ తెలిపారు. పట్టణంలోని చిన్న, పెద్ద హోటళ్ల యజమానులు తమ వద్ద ఉత్పత్తి అయ్యే తడి చెత్తను ఈ బయోడైజెస్టర్ ద్వారా కంపోస్ట్‌గా మార్చుకోవాలని కలెక్టర్ విజ్ఞప్తి చేశారు. ఈ దిశగా హోటల్ యాజమాన్యాలకు అవగాహన కల్పించేందుకు త్వరలో ప్రత్యేక సదస్సులు నిర్వహించనున్నట్లు తెలిపారు. అదేవిధంగా, పట్టణంలోని హాస్టల్స్ నుండి ఉత్పత్తి అయ్యే తడి చెత్తను కూడా ఈ కేంద్రానికి తరలించి ఎరువుగా మార్చుకునే అవకాశాన్ని వినియోగించుకోవాలని కలెక్టర్ సూచించారు. ఈ ఆధునిక సౌకర్యాన్ని మున్సిపల్ అధికారులు సమర్థంగా వినియోగించుకుని, పట్టణంలో తడి చెత్త నిర్వహణను మెరుగుపరచాలని కలెక్టర్ ఆదేశించారు. పట్టణాన్ని శుభ్రంగా, పర్యావరణహితంగా ఉంచడంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని ఆమె పిలుపునిచ్చారు. మొత్తంగా, బయోడైజెస్టర్ సౌకర్యం ద్వారా తడి చెత్తను విలువైన వనరుగా మార్చుకుంటూ, నంద్యాలను స్వచ్ఛమైన, సుస్థిర పట్టణంగా తీర్చిదిద్దే దిశగా ఇది ఒక కీలకమైన అడుగుగా నిలుస్తుందన్నారు. పట్టణ స్వచ్ఛతను మరింత బలోపేతం చేయడంలో ఇది కీలకమైన ముందడుగు అవుతుందని కలెక్టర్ పేర్కొన్నారు.

# నంద్యాలలో జలధార-

# జలహారతి కార్యక్రమం వేగవంతం

**కాలువల శుభ్రతకు కలెక్టర్ ప్రత్యేక దృష్టి - సమగ్ర యాక్షన్ ప్లాన్ సిద్ధం చేయండి**

**కాలువల వద్ద సీసీ కెమెరాల ఏర్పాటు - చెత్త వేస్తే భారీ జరిమానాలు - కఠిన చర్యలు**

**జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా**



**నంద్యాల బ్యూరో, ఏప్రిల్ 18(నంది పత్రిక):–** నంద్యాల పట్టణంలో నీటి వనరుల పరిరక్షణకు ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యతనిస్తూ "జలధార–జలహారతి" కార్యక్రమాన్ని సమర్థవంతంగా అమలు చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి అన్నారు. శనివారం పట్టణంలోని పొన్నాపురం కాలనీలో నిర్వహించిన "స్వర్ణాంధ్రస్వచ్ఛాంధ్ర" కార్యక్రమంలో భాగంగా కేసీ కాల్వలో పూడికతీత, పరిశుభ్రత కార్యక్రమాలలో కలెక్టర్ స్వయంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పట్టణంలోని అనేక కాలువలు పూడికతో నిండిపోవడంతో నీటి ప్రవాహం ఆడంకానికి గురవుతోందని తెలిపారు. కాలువల్లో మొక్కలు, పొదలు అధికంగా పెరగడం వల్ల మురుగు నీటి నిల్వలు ఏర్పడి పారిశుధ్య సమస్యలు తీవ్రతరమవుతున్నాయని పేర్కొన్నారు. కాలువల శు భ్రతపై మున్సిపల్ అధికారులు తక్షణ చర్యలు చేపట్టాలని కలెక్టర్ ఆదేశించారు. ఇందుకు సంబంధించి తక్షణమే సమగ్ర ప్రణాళిక సిద్ధం చేసి పట్టణంలోని ప్రధాన కాలువలన్నింటినీ దశలవారీగా శుభ్రపరిచే కార్యక్రమాన్ని ప్రారంభించాలని సూచించారు. భవిష్యత్తులో కాలువల్లో చెత్త వేయకుండా నిరోధించేందుకు ప్రతి ముఖ్య కాలువ వద్ద సీసీ కెమెరాలు ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. నీటి వనరులను కలుషితం చేసే వారిపై భారీ జరిమానాలు విధించడంతో పాటు చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. నీటి వనరుల పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని కలెక్టర్ స్పష్టం చేశారు. రాబోయే తరాలకు స్వచ్ఛమైన నీటిని అందించాలంటే ప్రజల భాగస్వామ్యం అత్యంత అవసరమని అన్నారు. ఈ శు భ్రత కార్యక్రమాల్లో వార్డు ప్రజాప్రతినిధులు, స్థానికులు, స్వచ్ఛంద సంస్థలు చురుకుగా పాల్గొని సహకరించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ శేషన్న ఇరిగేషన్ అధికారులు పారిశుధ్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# స్వర్ణఆంధ్ర - స్వచ్ఛఆంధ్ర సాధనలో ప్రజల భాగస్వామ్యం కీలకం





**చెత్త రహిత నంద్యాల దిశగా సమగ్ర చర్యలు**

**స్వచ్ఛ సర్వేక్షణ్‌లో మెరుగైన ర్యాంక్ లక్ష్యం**

**తడిపొడి చెత్త వేరు చేయడం తప్పనిసరి**

**జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి**

**నంద్యాల బ్యూరో, ఏప్రిల్ 18(నంది పత్రిక):–** స్వర్ణఆంధ్ర – స్వచ్ఛఆంధ్ర కార్యక్రమం విజయవంతం కావాలంటే ప్రజల చురుకైన భాగస్వామ్యం అత్యంత అవసరమని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి పేర్కొన్నారు. శనివారం నంద్యాల పట్టణంలోని పొన్నాపురం కాలనీలో నిర్వహించిన "స్వర్ణఆంధ్రస్వచ్ఛఆంధ్ర" కార్యక్రమంలో కలెక్టర్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ శేషన్న, సంబంధిత శాఖల అధికారులు, సిబ్బంది, స్థానిక ప్రజలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, స్వర్ణఆంధ్ర – స్వచ్ఛఆంధ్ర కార్యక్రమాన్ని గత ఏడాది జనవరిలో ప్రారంభించి, ప్రతి నెల మూడవ శనివారం ప్రత్యేక థీమ్‌తో జిల్లా వ్యాప్తంగా నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమం ద్వారా పరిశుభ్రతతో పాటు ఆరోగ్యకరమైన, ఆహ్లాదకరమైన వాతావరణాన్ని సృష్టించడం లక్ష్యమన్నారు. ఇంటింటి చెత్తను రోడ్లు, కాలువల్లో వేయకుండా, చెత్త సేకరణ వాహనాలు వచ్చిన సమయంలో తడి, పొడి చెత్తను వేరు చేసి అందజేయాలని ప్రజలకు సూచించారు. డంపర్ బిన్స్ ఉన్నప్పటికీ వాటి చుట్టూ చెత్త వేయడం వల్ల పర్యావరణానికి, మూగజీవులకు హాని కలుగుతుందని పేర్కొన్నారు. అందరూ చెత్తను నిర్దేశిత ప్రదేశాల్లోనే వేయాలనే అలవాటు అలవరచుకోవాలని కోరారు. అధిక ఉష్ణోగ్రతలను దృష్టిలో ఉంచుకుని జలధారజలహారతి కార్యక్రమాన్ని సమర్థవంతంగా అమలు చేస్తూ, భవిష్యత్ తరాలకు నీటి వనరులను సంరక్షించడం రాష్ట్ర ప్రభుత్వ ముఖ్య లక్ష్యమని తెలిపారు. ఏప్రిల్ 6న ప్రారంభించిన ఈ కార్యక్రమాన్ని గ్రామీణ ప్రాంతాలతో పాటు పట్టణాల్లో కూడా అమలు చేయాలని ప్రభుత్వం ఆదేశించిందన్నారు. జిల్లాలోని వాగులు, వంకలు పూడికతో నిండిపోవడం వల్ల నీటి ప్రవాహం అడ్డంకులు ఎదుర్కొంటున్నాయని, రెండు నెలల్లో వాటిని శు భ్రపరచాలని లక్ష్యంగా పెట్టుకున్నామని చెప్పారు. ముఖ్యంగా పట్టణంలోని చామకాలువలో చెత్త పేరుకుపోవడం వల్ల డ్రైనేజీ సమస్యలు తలెత్తుతున్నాయని తెలిపారు. ప్రజలు కాలువల్లో చెత్త వేయకుండా సహకరించాలని కోరారు. పట్టణ పరిశు భ్రతను మెరుగుపరచేందుకు సుమారు 130 మంది ఆర్‌పీఎస్ సిబ్బంది ఇంటింటికీ వెళ్లి చెత్త సేకరణతో పాటు వ్యర్థాల వర్గీకరణపై అవగాహన కల్పిస్తున్నారని తెలిపారు. తడి చెత్తను కంపోస్ట్‌గా మార్చడం, పొడి చెత్తను వేరుగా సేకరించడం ద్వారా ఆదాయ వనరులుగా ఉపయోగించుకోవచ్చని వివరించారు. ప్రమాదకర వ్యర్థాలను మాత్రం తప్పనిసరిగా సంబంధిత సిబ్బందికే అప్పగించాలని స్పష్టం చేశారు. దేశవ్యాప్తంగా జరుగుతున్న స్వచ్ఛ సర్వేక్షణ్‌లో నంద్యాల పట్టణానికి మెరుగైన ర్యాంకు సాధించడం లక్ష్యంగా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. డ్రైనేజీల నిర్వహణ, ప్రజా మరుగుదొడ్ల పరిశుభ్రత, వాటి వినియోగంపై ప్రజల అభిప్రాయాలను సేకరించి సేవలను మెరుగుపరచాలని సూచించారు. ప్రస్తుతం పట్టణంలో సుమారు 60 శాతం ప్రజలు పరిశుభ్రతపై సంతృప్తి వ్యక్తం చేస్తుండగా, మిగిలిన 40 శాతం అసంతృప్తిగా ఉన్నారని తెలిపారు. ఈ పరిస్థితిని మార్చేందుకు సుమారు 65 వేల ఇళ్లు, 2.65 లక్షల జనాభా ఉన్న పట్టణంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాల్సిన అవసరం ఉందన్నారు. మున్సిపల్ యంత్రాంగం సమన్వయంతో పనిచేస్తూ, శానిటేషన్ సిబ్బంది, పి.హెచ్ వర్కర్లు, సూపర్‌వైజర్లు తమ బాధ్యతలను సమర్థంగా నిర్వర్తించాలని సూచించారు. ప్రజల నుంచి వచ్చే ఫిర్యాదులను త్వరితగతిన పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. పరిశుభ్రత ఒక నిరంతర ప్రక్రియ అని, దీని కోసం క్రమమైన పర్యవేక్షణ అవసరమని కలెక్టర్ స్పష్టం చేశారు. నంద్యాలను ఆదర్శ పట్టణంగా తీర్చిదిద్దేందుకు ప్రజలు, అధికారులు కలసికట్టుగా పనిచేయాలని పిలుపునిచ్చారు.

# ట్రాలీ వాహనాలల్లో ప్రయాణికులను ఎక్కించుకుంటే చర్యలు తప్పవు

**మంత్రాలయం సిఐ దస్తగిరి బాబు**



**మంత్రాలయం , ఏప్రిల్ 18,** నిబంధనలకు విరుద్ధంగా ట్రాలీ వాహనాలల్లో ప్రయాణికులను ఎక్కించుకుంటే చర్యలు తీసుకుంటామని మంత్రాలయం సిఐ దస్తగిరి బాబు ట్రాలీ వాహనదారులకు హెచ్చరించారు. శనివారం మండల కేంద్రమైన మంత్రాలయం స్థానిక పోలీసు స్టేషన్ ముందు ఎస్ఐ మల్లికార్జున తో కలిసి వస్తువుల , ఇతర రవాణా కోసం వినియోగించాల్సిన వాహనాల్లో ప్రయాణికులను తీసువెళ్తున్న వాహనలను ఆపి మంత్రణం చేసి వాహనంలో పైన వేసి కట్టెలను తొలగించారు. ప్రమాదాలు , రహదారి భద్రత పై అవగాహన కల్పించారు. మరోసారి ప్రయాణికులను ఎక్కించుకుంటే కేసులు నమోదు చేయడం జరుగుతుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ మల్లికార్జున , శ్రీ రాములు , కానిస్టేబుల్ రామకృష్ణ , సిబ్బంది ఉన్నారు.

# నీటి సంరక్షణ చర్యలు చేపట్టండి : పిడి





**శిరివెళ్ల :(నంది పత్రిక)** భవిష్యత్‌లో నీటి సమస్య తలెత్తకూడదన్న సదుద్దేశంతో ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం తీసుకొచ్చిన జలధార జల హారతి పథకాన్ని విస్తృతంగా అమలుపరచాలని డ్వామా పిడి సూర్యనారాయణ పిలుపునిచ్చారు.రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపడుతున్న సాగునీటి భద్రతా కార్యక్రమాల్లో భాగంగా.. ప్రతిఒక్కరూ నిర్దిష్ట లక్ష్యాల మేరకు పనిచేయాలన్నారు.మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ కార్యాలయంలో డిప్యూటీ ఎంపీడీవో ఇన్చార్జి ఈవో అశ్విన్ కుమార్ అధ్యక్షతన స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛంద దివస్ కార్యక్రమంలో భాగంగా నీటి సంరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత కార్యక్రమాన్ని నిర్వహించారు. పిడి సూర్యనారాయణతో పాటు ఎంపీడీవో సి.శివ మల్లేశ్వరప్ప, ఆర్డబ్ల్యూఎస్ ఏఈ త్రీలింగేశ్వర రెడ్డి జల ధార జల హారతి కార్యక్రమం పై ప్రసంగించారు.జల సంరక్షణ కార్యక్రమాల్లో సాగునీటి సంఘాలు కీలకపాత్ర పోషించాలన్నారు. వాగులు వంకలు చెరువులు ఇతర నీటి నిలువను పెంచి వృథాను అరికట్టేందుకు ఉన్న అవకాశాలను గుర్తించాలన్నారు.భూగర్భ జలాల పెరుగుదలకు నీటి సంరక్షణ చర్యలు చేపట్టాలన్నారు.

# శ్రీశైలంలోఆగమ పాఠశాల వార్షిక పరీక్షలు

**శ్రీశైలం ఏప్రిల్ 18(నంది పత్రిక)** దేవస్థానం నిర్వహిస్తున్న వీరశైవ ఆగమపాఠశాల విద్యార్థులకు వార్షిక పరీక్షలు ( 18.04.2026) చంద్రవతి కల్యాణమండపంలో ప్రారంభమయ్యాయి.రెండు రోజుల పాటు నిర్వహించబడుచున్న ఈ వార్షిక పరీక్షలు (19.04.2026) ముగియనున్నాయి.అర్చకప్రవేశ, అర్చకవర కోర్సులకు సంబంధించి ఈ ఆగమ పరీక్షలు నిర్వహించబడుతున్నాయి.ఈ వార్షిక పరీక్షలకు మొత్తం 89 మంది విద్యార్థులు హాజరయ్యారు.అర్చక ప్రవేశ ప్రథమసంవత్సరం పరీక్షలకు 15 మంది, అర్చక ప్రవేశ ద్వితీయ సంవత్సరానికి గాను 15 మంది, అర్చకవర ప్రథమ సంవత్సరానికి 24 మంది, అర్చకవర ద్వితీయ సంవత్సరానికి 35 మంది ఈ పరీక్షలను వ్రాశారు.కాగా ఈ పరీక్షలలో ( 18.04.2026) ఉదయం మొదటి పేపరుగా సంస్కృత భాషా పరీక్ష నిర్వహించబడింది. అదేవిధంగా మధ్యాహ్నం రెండవ పేపరుగా నిత్యారాధనలో పరీక్ష నిర్వహించబడింది. అలాగే రేపు (19.04.2026) ఉదయం మూడవ పేపరుగా ఆహ్నికము, మధ్యాహ్నం మౌఖిక మరియు ప్రయోగ పరీక్ష నిర్వహించబడుతాయి. కాగా ఈ పరీక్ష నిర్వహణకు డా. ఎం. మహంతయ్య, అసోసియేట్ ప్రొఫెసర్, గవర్నమెంట్ డిగ్రీ అండ్ పీజీ కాలేజీ సంగారెడ్డివారు ముఖ్య పరీక్షల అధికారిగా వ్యవహరిస్తున్నారు.అలాగే ఆలయ విభాగపు సహాయ కార్యనిర్వహణాధికారి ఎం. హరిదాసు పరీక్షల ముఖ్య పర్యవేక్షణాధికారిగా, ఎం. శివశంకరయ్య, శ్రీస్వామివార్ల ఉపప్రధానార్చకులు మరియు దేవస్థానం ఆగమపాఠశాల ప్రిన్సిపల్ ముఖ్య పరీక్షాధికారిగా వ్యవహరిస్తున్నారు. అదేవిధంగా దేవస్థానం పర్యవేక్షకులు, డి. రంగన పర్యవేక్షకులుగా వ్యవహరిస్తుండగా, కె. అనురాధ, జూనియర్ అసిస్టెంట్, వి. సరోజ, జూనియర్ అసిస్టెంట్, జి. శ్రీనివాసులు, జూనియర్ అసిస్టెంట్, ఆగమపాఠశాల అధ్యాపకులు ఎం. శివయ్య, డి. లక్ష్మీనారాయణ, ఆగమపాఠశాల ఉపాధ్యాయులు ఇన్విజిలేటర్లుగా వ్యవహరిస్తున్నారు.





# సంఘ సేవ జీవిత కాల సామాజిక బాధ్యత: డాక్టర్ రవి కృష్ణ

**నేషనల్ కంప్యూటర్స్ లో విద్యార్థి వ్యక్తిత్వ వికాస కార్యక్రమం**

**పాతిక సంవత్సరాలుగా నేషనల్ కంప్యూటర్స్ విద్యా సేవలు ప్రశంసనీయం: డాక్టర్ రవి కృష్ణ**

**నంద్యాల సిటీ బ్యూరో ఏప్రిల్ 18 ( నంది పత్రిక )**నేషనల్ కంప్యూటర్స్ కంప్యూటర్ శిక్షణ కేంద్రం లో విద్యార్థులకు వ్యక్తిత్వ వికాస కార్యక్రమం నిర్వహించారు. నేషనల్ కంప్యూటర్స్ వ్యవస్థాపక చైర్మన్ శ్రీరామ గురుమూర్తి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఐఎంఏ జాతీయ కేంద్ర కమిటీ సభ్యులు, రాష్ట్ర ఐఎంఏ మాజీ అధ్యక్షులు, కళారాధన ప్రధాన కార్యదర్శి డాక్టర్ రవి కృష్ణ ముఖ్యఅతిథిగా పాల్గొని" వ్యక్తిగత విజయం– సామాజిక బాధ్యత"అన్న అంశంపై ప్రసంగించారు.

ప్రతి విద్యార్థి జీవితంలో ఒక స్పష్టమైన లక్ష్యాన్ని ఏర్పరచుకుని, ఆ లక్ష్యాన్ని సాధించడం కోసం చక్కటి ప్రణాళిక రూపొందించుకుని, ప్రణాళిక అమలు చేసి విజయాన్ని అందుకోవాలనే బలీయమైన ఆకాంక్షతో,అకుంఠిత దీక్షతో, సంకల్ప బలంతో, అంకిత భావంతో, క్రమశిక్షణతో, సమయపాలనతో, కాలాన్ని సద్వినియోగం చేసుకుంటూ అనుకున్నది సాధించే దిశలో ఎదురయ్యే అడ్డంకులను అధిగమిస్తూ,నిరంతర కృషి చేయాలని అన్నారు. కృషితో నాస్తి దుర్భిక్షం అని కష్టపడే తత్వం ఉన్నవారు తప్పకుండా విజయాలు సాధిస్తారని. వారు సాధించే వ్యక్తిగత విజయం కేవలం తమకు సంపదలు సమకూర్చే విజయంగా మాత్రమే కాకుండా సమాజానికి ఉపయోగపడే విజయంగా మారినప్పుడే ఆ విజయానికి సార్థకత లభిస్తుందని అన్నారు. సహాయ పడే తత్వం,అందరూ బాగుండాలనే దృక్పథం కలిగి ఉండాలని, సంఘ సేవ అనేది ఒకరోజు మాత్రం చేసే కార్యక్రమం కాదని అది జీవితకాల సామాజిక బాధ్యత అని అన్నారు. నేషనల్ కంప్యూటర్స్ చైర్మన్ గురుమూర్తి, సీఈవో షణ్ముఖ శ్రీనివాస్ మాట్లాడుతూ నేషనల్ కంప్యూటర్స్ పట్టణంలో ఉన్న నాలుగు కేంద్రాలలో గత పాతిక సంవత్సరాలుగా దాదాపు 50 వేల మందికి కంప్యూటర్ విద్యలో శిక్షణ ఇవ్వడం జరిగిందని అన్నారు. లాభాపేక్షతో కాకుండా, విద్యార్థులకు చక్కటి కంప్యూటర్ విజ్ఞానాన్ని అందించాలనే లక్ష్యంతో ఈ సంస్థను నిర్వహిస్తున్నామని అన్నారు. విద్యార్థులలో సామాజిక చైతన్యం కలిగించాలనే ఉద్దేశంతో వ్యక్తిత్వ వికాస కార్యక్రమాల నిర్వహణలో భాగంగా డాక్టర్ రవి కృష్ణ ఈ కార్యక్రమంలో పాల్గొని విద్యార్థులలో మంచి స్ఫూర్తిని కలిగించారని అన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ రవి కృష్ణను నేషనల్ కంప్యూటర్స్ తరపున సత్కరించారు. ఈ కార్యక్రమంలో నేషనల్ కంప్యూటర్స్ చైర్మన్ గురుమూర్తి, మేనేజింగ్ డైరెక్టర్ గీత, సీఈవో షణ్ముఖ శ్రీనివాసులతోపాటు శిక్షణ కేంద్రంలో పనిచేస్తున్న సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.





## హైకోర్టు న్యాయమూర్తులను మర్యాదపూర్వకంగా కలిసిన ... నంద్యాలజిల్లా ఎస్పీ సునీల్ షోరాణ్



**నంద్యాల క్రైం, ఏప్రిల్18(నంది పత్రిక):–** ఆంధ్రప్రదేశ్ హైకోర్టు న్యాయమూర్తులు జస్టిస్ బి. కృష్ణ మోహన్, జస్టిస్ కె. శ్రీనివాస రెడ్డి, మరియు జస్టిస్ ఎ. హరి హరనాథ శర్మ నందికొట్కూరు టౌన్ నందు అదనపు జె ఎఫ్ సీ ఎం కోర్టు ప్రారంభ కార్యక్రమానికి విచ్చేసిన సందర్భంగా నంద్యాల జిల్లా ఎస్పీ సునీల్ షోరాణ్ న్యాయమూర్తులను మర్యాదపూర్వకంగా కలిసి పూల మొక్కలను అందజేసి స్వాగతం పలికారు.అనంతరం వారితో కలిసి ప్రారంభ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## బడి ఈడు పిల్లలందరూ బడిలో ఉండాలి

**మహానంది ఏప్రిల్ 18 (నంది పత్రిక):–** బడి ఈడు పిల్లలందరూ బడిలో ఉండాలని ఎంఈవో రామసుబ్బయ్య పేర్కొన్నారు. మహానంది మండలం తిమ్మాపురం గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో హెచ్ఎం చంద్రశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో బడికి పిలుస్తుంది కార్యక్రమం నిర్వహించారు.పాఠశాల విద్యార్థులతో గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. ఎంఈఓ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వము బడిలో చదివే విద్యార్థులకు తల్లికి వందనం, పాఠశాలల్లో గుణాత్మకమైన విద్య అందించడం జరుగుతుందన్నారు.పాఠశాలలో ఆహ్లాదకరమైన వాతావరణము మరియు డొక్కా సీతమ్మ మధ్యాహ్నం భోజనం పథకము సర్వేపల్లి రాధాకృష్ణన్ విద్య మిత్ర కార్యక్రమాల గురించి వివరించారు. ప్రధానోపాధ్యాయుడు చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ బడి ఈడు గలిగిన పిల్లలందరూ బడిలోనే ఉండాలన్నారు.విద్యార్థులకు మంచి విద్యను అందజేస్తామన్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ బృందం మధుసూదన్, పార్వతి, హనుమంతు,సుజాత, రామకృష్ణారెడ్డి ,నాగరాజు అల్తాఫ్ మరియు సీఆర్పి తిమ్మయ్య పాల్గొన్నారు.



## వివిధ పథకాల ద్వారా మహిళా సంఘాలకు స్వయం ఉపాధి కల్పన దిశగా యూనిట్లు మంజూరు చేయించాలి

### స్వయం సహాయక సంఘాల మహిళలకు లక్ష్యాల మేరకు రుణాలను మంజూరు చేయించి జీవనోపాధిని పెంచాలి

### జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ.సిరి



**కర్నూలు, నంది పత్రిక బ్యూరో....**వివిధ పథకాల ద్వారా మహిళా సంఘాలకు స్వయం ఉపాధి కల్పన దిశగా యూనిట్లు మంజూరు చేయించి, మహిళలఆర్థిక సాధికారతకు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ.సిరి అధికారులను ఆదేశించారు.శనివారం కలెక్టర్ కార్యాలయంలో డిఆర్డిఏ,ఏపీఎంఐపి,మెప్మా, పరిశ్రమలు, హార్టికల్చర్ మరియు బ్యాంకు అధికారులతో స్వయం సహాయక సంఘాల మహిళలకు స్వయం ఉపాధి, యూనిట్ల మంజూరు, రుణాల మంజూరుపై జిల్లా కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ సంఘాల మహిళలు ఆర్థిక సాధికారత సాధించేలా వివిధ పథకాల ద్వారా స్వయం ఉపాధి యూనిట్లను మంజూరు చేయించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఒక కుటుంబం–ఒక పారిశ్రామికవేత్త" కింద ప్రతి కుటుంబం నుంచి కనీసం ఒక పారిశ్రామికవేత్తను తయారు చేయడం లో భాగంగా లక్ష్యానికి అనుగుణంగా చిన్న తరహా పరిశ్రమలను ఏర్పాటు చేయించాలని కలెక్టర్ పరిశ్రమల శాఖ, డి ఆర్ డి ఏ, మెప్మా పీడీలను ఆదేశించారు. ప్రధానమంత్రి ఫార్మలైజేషన్ ఆఫ్ మైక్రో ఫుడ్ ప్రాసెసింగ్ ఎంటర్ప్రైజెస్ (పిఎంఎఫ్ఎంఈ) యూనిట్ల కింద జిల్లాకు 200 యూనిట్లను జిల్లా కలెక్టర్ నిర్దేశించడం జరిగిందని, ఈ యూనిట్ల ఏర్పాటుకు డిఆర్డిఏ, మెప్మా పీడీలు, ఫుడ్ ప్రాసెసింగ్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ సంయుక్తంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. అలాగే గత ఆర్థిక సంవత్సరం లో మిగిలిపోయిన యూనిట్ లో ఏర్పాట్లు కూడా పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు.. పీఎంఈజీపీ కింద మహిళా సంఘాలకు రుణాలు మంజూరు చేయించి, యూనిట్లను ఏర్పాటు చేయించాలని పరిశ్రమల శాఖ జిఎం, డిఆర్డిఏ, మెప్మా పీడీలను ఆదేశించారు. స్వర్ణాంధ్ర–స్వచ్ఛఆంధ్ర కార్పొరేషన్ ద్వారా మహిళా సంఘాల సభ్యులకు సర్కులర్ ఎకానమీ కింద వేస్ట్ నుంచి రీసైక్లింగ్ విధానంలో జిల్లాకు కేటాయించిన 200 యూనిట్లను ఆరు నెలల్లోపు ఏర్పాటు చేయాలని కలెక్టర్ అధికారులు ఆదేశించారు. హార్టికల్చర్ డిపార్ట్మెంట్ , అగ్రికల్చర్ డిపార్ట్మెంట్,అనిమల్ హస్బెండరీ డిపార్ట్మెంట్ ల తో అనుసంధానం చేసుకొని మహిళలకు పాడి పశువులు, గేదెలు, ఆవులు,గొర్రెలు, మేకలు , కోళ్ల పెంపకం వంటి అంశాలపై దృష్టి సారించి రుణాలు మంజూరు చేయించాలని కలెక్టర్ అధికారులు ఆదేశించారు. వీటి ద్వారా స్వయం సహాయక బృందాల మహిళల జీవనోపాధి అవకాశాలను అభివృద్ధి చేయాలని జిల్లా కలెక్టర్ అధికారులను ఆదేశించారు.ఎస్ హెచ్ జి బ్యాంక్ లింకేజీ కి సంబంధించి గత ఆర్థిక సంవత్సరంలో లక్ష్యాలను సాధించారని, అలాగే ఈ ఆర్థిక సంవత్సరంలో కూడా లక్ష్యాల మేరకు బ్యాంకు రుణాలు మంజూరు చేయించి, మైక్రో క్రెడిట్ ప్లాన్ ప్రకారం స్వయం ఉపాధి యూనిట్లను ఏర్పాటు చేయించాలని కలెక్టర్ ఆదేశించారు.. అలాగే స్త్రీ నిధి, ఉన్నతి పథకాల కింద రుణాలు మంజూరు చేయించి, జీవనోపాధి కల్పన దిశగా చర్యలు చేపట్టాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. సమావేశంలో డిఆర్డిఏపిడి రమణారెడ్డి , మెప్మా పిడి శ్రీనివాసులు , ఏపీఎంఐపి పిడి మరియు ఫుడ్ ప్రాసెసింగ్ ఈ డీ శ్రీనివాసులు, ఎడి హార్టికల్చర్ రాజ కృష్ణారెడ్డి , జిల్లా పరిశ్రమల అధికారి అశోక్ కుమార్ , ఇన్చార్జి లీడ్ బ్యాంక్ మేనేజర్ పాల్గొన్నారు.

# ఏడాది పాటు భూమి పచ్చదనంతో "భూసారం" మెరుగు..

### తక్కువ పెట్టుబడితో ఎక్కువ ఆదాయం..

### నాగయ్య యాదవ్ స్ఫూర్తి అందరికీ ఆదర్శం..

**నంద్యాల సిటీ బ్యూరో, శిరివెళ్ళ ఏప్రిల్ 18 ( నంది పత్రిక )** రసాయన వ్యవసాయం వల్ల నేల సారశక్తి కోల్పోయి, అధిక పెట్టుబడితో తక్కువ లాభాలు వస్తున్న పరిస్థితుల్లో, ఒక సాధారణ రైతు తన ఆలోచనను మార్చుకుని ప్రకృతి వ్యవసాయం వైపు అడుగు వేస్తే ఎంత గొప్ప ఫలితాలు సాధించగలడో నంద్యాల జిల్లా, శిరివెళ్ల మండలం, చెన్నూరు గ్రామానికి చెందిన నాగయ్య యాదవ్ (65) గారి ప్రయాణం స్పష్టంగా తెలియజేస్తోంది. 10వ తరగతి వరకు విద్యనభ్యసించిన నాగయ్య గారు, 1995 నుండి వ్యవసాయాన్ని వృత్తిగా కొనసాగిస్తున్నారు. మొత్తం 10 ఎకరాల నల్ల రేగడి భూమిలో బోర్‌వెల్ మరియు బావి నీటి సదుపాయంతో సాగు చేస్తూ, ఖరీఫ్ మరియు రబీ సీజన్లలో ముఖ్యంగా మిర్చి, కంది పంటలను సాగు చేసేవారు. అయితే, సంవత్సరాల పాటు యూరియా, డాప్రా, రసాయన పురుగు మందుల అధిక వినియోగం కారణంగా భూమిలో సేంద్రియ కర్బన్ శాతం గణనీయంగా తగ్గిపోవడం, నేల గట్టిపడటం, పంటల పెరుగుదల మందగించడం, నీటి వినియోగం పెరగడం వంటి సమస్యలు ఎదురయ్యాయి. అధిక పెట్టుబడి పెట్టినా దిగుబడులు తగ్గిపోవడంతో పాటు మార్కెటింగ్ సమస్యలు కూడా ఎదురవడంతో, వ్యవసాయం లాభదాయకం కాకుండా పోయింది.

**పి.ఏం.డి.ఎస్. తో ప్రారంభమైన మార్పు:** 2022లో బనగానపల్లె కృషి విజ్ఞాన కేంద్రంలో జరిగిన 3 రోజుల శిక్షణ నాగయ్య గారి జీవితంలో ఒక కీలక మలుపు తీసుకువచ్చింది. రసాయన వ్యవసాయం వల్ల నేలలో కర్బన్ శాతం ఎలా తగ్గిపోతుందో, ఆహారం ద్వారా మన ఆరోగ్యం ఎలా దెబ్బతింటుందో, అధిక పెట్టుబడితో తక్కువ లాభాలు ఎలా వస్తున్నాయో వివరంగా తెలుసుకున్నారు. అదే సంవత్సరం ఆళ్లగడ్డ ఎంపీ డి.ఓ కార్యాలయంలో జరిగిన "రైతు నేస్తం" సమావేశంలో పాల్గొని ప్రకృతి వ్యవసాయం పద్ధతులపై మరింత అవగాహన పొందారు. ఆయన ప్రకృతి సేద్య ప్రస్థానం (ప్రీ–మాన్సూన్ డ్రై సోయింగ్) పద్ధతితో మొదలైంది. పంట కాలంతో సంబంధం లేకుండా, ప్రధాన పంటకు ముందు 20–30 రకాల వివిధ పంటల విత్తనాలను కలిపి పొలంలో వెదజల్లే విధానమే (దీనిని కొన్ని ప్రాంతాల్లో నవధాన్యాల సాగు అని కూడా అంటారు). నాగయ్య పొలానికి ఈ విధానం భూమికి ఆరోగ్యం, రైతుకు సంపూర్ణ బలంగా మారింది. ఈ పద్ధతి ద్వారా ఏడాది పొడవునా నేల మీద సజీవ వేరు వ్యవస్థ ఉండేలా చూసుకున్నారు. జూన్ 2023లో 2 ఎకరాలలో 20 రకాల విత్తనాలు వెదజల్లి, 45 రోజుల తరువాత పంటను రోటావేటర్ తో కలియదున్ని దాని బయోమాస్‌ను నేలలో కలిపేశారు. దీని తరువాత అదే భూమిలో "మిర్చి" నాటారు. నాటే ముందు విత్తన శుద్ధికి బీజామృతం, దుక్కిలో 1600 కిలోల ఘన జీవామృతం, పంట సంరక్షణలో 200 లీటర్ల చొప్పున 3 సార్లు ద్రవ జీవామృతం (15, 45, 65 రోజులకు), 12 లీటర్ల పుల్లటి మజ్జిగ, 4 లీటర్ల పంచగవ్య, 6 లీటర్ల నిమాస్త్రం, 4 లీటర్ల దశపర్ణి కషాయం వాడటం ద్వారా చీడపీడలను సమర్థంగా నియంత్రించారు. ఈ ప్రయోగం అద్భుత ఫలితాలనిచ్చింది: కేవలం 28,000 రూపాయల పెట్టుబడితో 2 ఎకరాల నుంచి 16 క్వింటాళ్ల దిగుబడి వచ్చింది. 1 క్వింటాల్ మిర్చి ₹8,000 చొప్పున విక్రయించి మొత్తం ₹1,28,000 ఆదాయం పొందగా, ₹1,00,000 నికర లాభం సాధించారు. రసాయన వ్యవసాయంలో ఎకరాకు కేవలం 5 క్వింటాళ్ల దిగుబడి మాత్రమే రావడంతో పోలిస్తే, ఇది ఆయనకు పెద్ద మలుపుగా మారింది. ఈ విజయంతో ప్రేరణ పొందిన నాగయ్య ప్రస్తుతం మొత్తం 10 ఎకరాలలో ౖావీణా మోడల్‌ను అమలు చేస్తున్నారు. 2025 ఖరీఫ్ సీజన్‌లో అక్టోబర్ 10న 15 రకాల విత్తనాలతో ౖావీణా వేశారు. (రాగులు, సజ్జలు, కొర్రలు, జొన్నలు, పెసలు, మినుములు, శెనగలు, గోంగూర, కూరగాయలు మొదలైనవి). మంచి వర్షాలు సమృద్ధిగా పడటంతో పంట అద్భుతంగా పెరిగి, జనవరి 21న కోత కోసారు. ఈ పంట నుంచి విత్తనాలను సేకరించి: తదుపరి పీఎండీఎస్ మరియు ఆర్డీఎస్ కోసం నిల్వ ఉంచారు, జిల్లెల్ల గ్రామంలోని మణికంఠ దీ=జ (బాల మద్దిలేటి) కు సరఫరా చేసి, గ్రామంలోని రైతులకు కూడా సరసమైన ధరలకు విక్రయించారు..దీంతో నాగయ్యకు అదనపు ఆదాయం లభించగా, ఇతర రైతులకు కూడా మంచి విత్తనాలు అందాయి.ౖావీణా వెయ్యటం వల్ల ఆయన పొలంలో గమనించిన ముఖ్య మార్పులు ఏవనగా: నేలలో సేంద్రియ కర్బన్ శాతం పెరుగుదల, జీవ వైవిధ్యం విస్తరణ, 365 రోజులు భూమి పచ్చదనంతో ఉండటం, కలుపు నియంత్రణ, నీటి నిల్వ సామర్థ్యం పెరుగుదల, వానపాముల పెరుగుదల, పంటలు వాతావరణ మార్పులకు తట్టుకునే శక్తి పెరగడం, చీడపీడల ప్రభావం తగ్గి, మొత్తం మీద సాగు ఖర్చులు తగ్గి, లాభాలు పెరిగాయి.. ప్రకృతి వ్యవసాయంలోకి మారే సమయంలో నాగయ్య అనేక సవాళ్లు ఎదుర్కొన్నారు. బీఆర్సీ సెంటర్ అందుబాటులో లేకపోవడం వల్ల కషాయాల తయారీలో ఇబ్బందులు ఎదురయ్యాయి. దేశీ ఆవు లేకపోవడం వల్ల జీవ ఉత్ప్రేరకాలు తయారు చేయడం కష్టమైంది. వయస్సు పై బడటం తో స్వతహాగా పని చేసుకునే స్థోమత



లేకపోయిన–కారణంగా కూలీ ఖర్చులు కూడా పెరిగాయి. అయినప్పటికీ పట్టుదలతో ఈ సమస్యలను అధిగమించి, ప్రకృతి వ్యవసాయాన్ని విజయవంతంగా కొనసాగిస్తున్నారు. ఈ పీఎండీఎస్ విధానం లో అనేక రకాలైన విత్తనాలను నిల్వ చేసి, ఆ విత్తనాలను అనేక రైతులకు సరఫరా చేస్తూ నాగయ్య వారికి మార్గదర్శకంగా నిలిచారు. ఆయన విజయాన్ని చూసి గ్రామంలోని 10 మంది రైతులు పీఎండీఎస్ విధానాన్ని నేర్చుకుని అమలు చేస్తున్నారు. నాగయ్య స్వయంగా విత్తనాలు అందిస్తూ, ఇతర రైతులకు మార్గనిర్దేశం చేస్తున్నారు. గ్రామ స్థాయిలోనే సొంత మార్కెటింగ్ చేసుకుంటూ, రైతులకు దిశా నిర్దేశం చేస్తున్నారు. ఈ విధంగా ఎన్ని ఒడిదుడుకులకు లోనైనప్పటికీ పట్టు సడలకుండా భూమి సారం పెంచడం కోసం అనేక విధాలుగా ప్రయోగాలు చేస్తూ తన పొలంను 365 రోజులు పచ్చదనం తో ఉంచడం వల్ల ఆయన క్షేత్రాన్ని రైతు సాధికార సంస్థ జిల్లా ప్రాజెక్ట్ మేనేజర్ శ్రీనివాసులు గారు, అదనపు జిల్లా ప్రాజెక్ట్ మేనేజర్ అబ్దుల్ సలాం గారు సందర్శించి ప్రత్యేకంగా అభినందించారు. "రసాయన వ్యవసాయం అంటే మొదట భయం ఉండేది. పెట్టిన పెట్టుబడి కూడా చేతికి రాకపోడం తో నేను నిరాశకు లోనయ్యాను. ఈ ప్రకృతి వ్యవసాయ విధానాలు అవలంబించడం ద్వారా మంచి దిగుబడులు రావడమే కాకుండా నేల ఆరోగ్యం, మా ఆరోగ్యాలు మెరుగయ్యాయి" అన్నారు. ఆయన సలహా: "ప్రతి ఒకరు కూడా ఇలాంటి ప్రకృతి వ్యవసాయ విధానం లో 365 రోజులు భూమిని కప్పిఉంచడం వలన భూమిలో అనేక మార్పులు సంభవించి మంచి దిగుబడులు వస్తాయి" అని ఆయన తెలిపారు. భవిష్యత్తులో తన గ్రామంలోని ప్రతి రైతును ప్రకృతి వ్యవసాయంలోకి తీసుకురావాలని లక్ష్యంగా పెట్టుకున్నారు..

## దళితుల రిజర్వేషన్ హక్కులను తొలగించడం రాజ్యాంగ స్ఫూర్తికి విరుద్ధం

### రౌండ్ టేబుల్ సమావేశంలో

### డిసిసి అధ్యక్షులు క్రాంతి నాయుడు బోయ



**కర్నూల్ ప్రతినిధి నంది పత్రిక** దళితుల రిజర్వేషన్ హక్కులను తొలగించడం రాజ్యాంగ స్ఫూర్తికి విరుద్ధమని జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు క్రాంతి నాయుడు బోయ తెలియజేశారు. శనివారం జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఎస్సీ సెల్ జిల్లా చైర్మన్ ఎన్సి బజారన్న అధ్యక్షతన, ఓబీసీ సెల్ జిల్లా చైర్మన్ డివి సాంబశివుడు నిర్వహణలో జరిగిన దళిత క్రిస్టియన్ రిజర్వేషన్ ల అంశం గురించి జరిగిన రౌండ్ టేబుల్ సమావేశంలో ముఖ్య అతిథిగా హాజరైన క్రాంతి నాయుడు మాట్లాడుతూ దళితులు క్రైస్తవ మతంలోకి మారితే షెడ్యూల్డ్ కాస్ట్ (ఏ సీ ) హోదా కోల్పోతారని గౌరవ సుప్రీం కోర్టు చేసిన తాజా వ్యాఖ్యలు/తీర్పుపై మేము తీవ్రంగా ఖండిస్తున్నాము. భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 14 సమానత్వ హక్కును, ఆర్టికల్ 15 వివక్ష నిషేధాన్ని, ఆర్టికల్ 17 అంటరానితనం రద్దును, ఆర్టికల్ 25 మత స్వేచ్ఛను హామీ ఇస్తున్న నేపథ్యంలో, కేవలం మత మార్పిడి కారణంగా దళితుల రిజర్వేషన్ హక్కులను తొలగించడం రాజ్యాంగ స్ఫూర్తికి విరుద్ధం. 1950 రాష్ట్రపతి ఉత్తర్వు ద్వారా ఏ సీ హోదాను మతానికి పరిమితం చేయడం, తరువాత సిక్కులు (1956), బౌద్ధులు (1990) వరకు విస్తరించినప్పటికీ క్రైస్తవులు, ముస్లింలను వెలివేయడం అన్యాయం. దళితులపై సామాజిక వివక్ష మతంతో సంబంధం లేకుండా కొనసాగుతుందని రంగనాథ మిశ్రా కమిషన్ (2007) కూడా స్పష్టం చేసింది. కాబట్టి దళిత క్రైస్తవులకు ఏస్సీ హోదాను విస్తరించి, మత పరిమితులను తొలగించి, రాజ్యాంగ విలువలైన సామాజిక న్యాయం, సమానత్వాన్ని కాపాడేందుకు కేంద్ర ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకోవాలని క్రాంతి నాయుడు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రివర్యులు మూలింటి మారెప్ప, సిపిఎం జిల్లా ప్రధాన కార్యదర్శి గౌస్ దేశాయ్ లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు కైలాష్ నాయక్ సిపిఐ నుండి రామకృష్ణారెడ్డి కుల వివక్ష పోరాట సమితి అధ్యక్షులు ఆనందబాబు, బీఎస్పీ పార్టీ జిల్లా అధ్యక్షుడు నుండి అరుణ్ కుమార్, ఎస్టీయు రత్నం యోసేపు, ఎస్ డి పి ఐ నుండి జహంగీర్ చర్చి ఫాస్టర్, ఎమ్మిగనూరు, కోడుమూరు కోఆర్డినేటర్లు ఎం కాశీం వలి, అనంతరత్నం మాదిగ, ఐఎన్టీయూసీ జిల్లా అధ్యక్షులు బి బతుకమ్మ యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు బి మహేంద్ర నాయుడు, మైనార్టీ సెల్ జిల్లా చైర్మన్ షేక్ ఖాజా హుస్సేన్, ఎస్సీ సెల్ మాజీ జిల్లా అధ్యక్షులు ఎండ్లూరి లాజరస్, డిసిసి మాజీ ప్రధాన కార్యదర్శి షేక్ రియాజుద్దీన్, మార్కెట్ యార్డు మాజీ వైస్ చైర్మన్ కే రాఘవేందర్ రెడ్డి, ఐఎన్టీయూసీ సిటీ అధ్యక్షులు రేపల్లె ప్రతాప్, మాజీ కౌన్సిలర్ జి వెంకటస్వామి, షేక్ మాలిక్, ఎమ్మిగనూరు మండల కాంగ్రెస్ అధ్యక్షులు ముల్లా కాసిం వలి మొదలగు వారు పాల్గొన్నారు.

## ఎస్సీ కాలనీలో నీటి సమస్యను పరిష్కరించిన టీడీపీ ఇంచార్జి ఎన్. రాఘవేంద్ర రెడ్డి

**మంత్రాలయం , ఏప్రిల్ 18,** మంత్రాలయం మండలం రచ్చుమర్రి గ్రామంలోని ఎస్సీ కాలనీలో టీడీపీ ఇన్చార్జ్ ఎన్. రాఘవేంద్ర రెడ్డి నీటి సమస్య పరిష్కారినట్లు కాలనీ వాసులు శనివారం తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత కొన్ని సంవత్సరాలుగా మా కాలనీకి పంచాయతీ నీరు సమస్య ఉండేదని , గత ప్రభుత్వం , అప్పటి అధికారులకు ఈ విషయమై పలసార్లు విన్నవించిన పరిష్కరించలేదన్నారు. ఎస్సీ కాలనీకు పంచాయతీ నీరు లేకపోవడంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నామన్నారు. ఈ విషయమై నేడు న్యాయవాది విజయ్ కుమార్, జనసేనా నాయకుడు యోసేపు మంత్రాలయం టిడిపి ఇంచార్జ్ ఎన్. రాఘవేంద్ర రెడ్డి దృష్టికి తీసుకెళ్లగా తన సొంత నిధులతో ఎస్సీ కాలనీకు బోర్ వేయించి నీటి సమస్యలు పరిష్కరించినట్లు వారు తెలిపారు. ఎస్సీ కాలనీవాసులు నీటి సమస్య పరిష్కారమైనందుకు సంతోషం వ్యక్తం చేశారు. సహకరించిన మంచాల సొసైటీ చేరిన రామకృష్ణారెడ్డి కి, రఘునాథ్ రెడ్డి కి, యువ నాయకులు రాకేష్ రెడ్డి కి, రాజా రెడ్డి గారికి కాలనీవాసుల కృతజ్ఞతలు తెలిపారు.



## జిల్లావ్యాప్తంగా అన్ని పోలీస్ స్టేషన్లు, పోలీస్ కార్యాలయాలలో స్వర్ణాంధ్ర స్వచ్ఛ దివస్ కార్యక్రమం నిర్వహణ.....

### మన ఇంటి లాగే మనం పనిచేసే చోట పరిశుభ్రమైన వాతావరణం ఏర్పాటు చేసుకోవాలి..... జిల్లా ఎస్పీ సునీల్ షోరాణ్



**నంద్యాల క్రైం, ఏప్రిల్18(నంది పత్రిక):–** ఆంధ్రప్రదేశ్ లోని ప్రతి 3 శనివారం అన్ని ప్రభుత్వ కార్యాలయాలలో స్వర్ణాంధ్ర స్వచ్ఛ దివస్ ఏర్పాటు చేయాలన్న ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారి యొక్క పిలుపుమేరకు, రాష్ట్రవ్యాప్తంగా అన్ని పోలీస్ స్టేషన్ లు పోలీస్ కార్యాలయాలలో ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర డి.జి.పి హరీష్ కుమార్ గుప్తా ఉత్తర్వులతో, నంద్యాల జిల్లా ఎస్పీ సునీల్ షోరాణ్ ఆదేశాలమేరకు నేడు నంద్యాల జిల్లా వ్యాప్తంగా అన్ని పోలీస్ స్టేషన్ లు పోలీస్ కార్యాలయాలలో స్వర్ణాంధ్ర స్వచ్ఛ దివస్ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా పోలీస్ కార్యాలయంలోని డీసీఆర్బి, స్పెషల్ బ్రాంచ్, పాస్పోర్ట్ కార్యాలయం, సైబర్ క్రైమ్ , ఫ్యాక్షన్ జోన్ కార్యాలయాలు, సాయుధ బలగాల కార్యాలయాలు, మోటార్ వెహికల్ కార్యాలయం, మరియు జిల్లాలోని అన్ని పోలీస్ స్టేషన్లు పోలీస్ కార్యాలయాలలో జిల్లా పోలీసు అధికారులు మరియు సిబ్బంది తమ కార్యాలయాలు మరియు చుట్టు పక్కల ప్రాంగణాలను సమగ్రంగా పరిశుభ్రం చేశారు. పర్యావరణ పరిరక్షణకు అనుగుణంగా మొక్కలను నాటడం ద్వారా పచ్చదనాన్ని పెంపొందించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ విధులు నిర్వహించే చోట వాతావరణాన్ని పరి శుభ్రంగా ఉంచుకోవడం సిబ్బంది ఆరోగ్యానికి మేలు చేస్తుంది. మన ఇంటిని ఏ విధంగా శుభ్రంగా ఉంచుకుంటామో అదేవిధంగా పనిచేసే చోటా పరిశుభ్రమైన వాతావరణాన్ని ఏర్పాటు చేసుకోవాలని తద్వారా అనారోగ్య సమస్యలు అనగా డెంగ్యూ, మలేరియా విషజ్వరాలు వ్యాప్తి చెందకుండా ఉంటాయని, పోలీసులు సమాజానికి ఆదర్శంగా నిలవాలన్నారు.

## జిల్లా వ్యాప్తంగా ఆపరేషన్ వజ్రపహార్ కార్యక్రమంలో భాగంగా నేర నియంత్రణే లక్ష్యంగా కార్డెన్ అండ్ సెర్చ్ ఆపరేషన్ నిర్వహణ....

**అనుమానితులు, నేర చరిత్ర గలవారు,రౌడీ షీటర్ల ఇళ్లలో సోదాలు.....**

**చట్ట వ్యతిరేక కార్యకలాపాలలో పాల్గొంటే చర్యలు తీసుకుంటామని హెచ్చరిక...**

**పోలీస్ వారి సహాయం కొరకు 100/112 టోల్ ఫ్రీ నంబర్లకు కాల్ చేసి సహాయం పొందవచ్చు.....**



**నంద్యాల క్రైం, ఏప్రిల్18(నంది పత్రిక):–** నంద్యాల జిల్లా వ్యాప్తంగా నేర నియంతరణ,శాంతిభద్రతల పరిరక్షణ, మాదకద్రవ్యాల నియంతరణ లక్ష్యంగా మరియు ప్రజల రక్షణ వారి భద్రతకు భరోసా కల్పించేందుకు ఆపరేషన్ వజ్రపహార లో భాగంగా కార్డెన్ అండ్ సెర్చ్ నిర్వహించాలన్న నంద్యాల జిల్లా ఎస్పీ సునీల్ షోరాణ్ ఆదేశాలమేరకు సబ్ డివిజన్ పోలీస్ అధికారుల సూచనలతో పాణ్యం పోలీస్ స్టేషన్ పరిధిలోని సుగాలిమెట్ట గ్రామం, కోవెలకుంట్ల సర్కిల్ పరిధిలోని కంపమల్ల గ్రామం, బేతంచెర్ల టౌన్, పాములపాడు పోలీస్ స్టేషన్ పరిధిలోని ఎర్రగూడూరు గ్రామం నంద ఆయా పోలీస్ స్టేషన్ అధికారులు వారి సిబ్బంది నేటి తెల్లవారుజామున కార్డెన్ అండ్ సెర్చ్ ఆపరేషన్స్ నిర్వహించడం జరిగింది. ఈ ఆపరేషన్ లో సరైన ధ్రువపత్రాలు లేని పలు మోటార్ సైకిల్ లకు జరిమాన విధించడంతోపాటు అక్రమంగా మద్యం కలిగి ఉన్న వ్యక్తులను అరెస్టు చేసి బాటిళ్లను స్వాధీనం చేసుకోవడం జరిగింది. ఈ సందర్భంగా పోలీస్ అధికారులు మాట్లాడుతూ నేరాలను ముందస్తుగా అరికట్టి గ్రామాలలో శాంతి భద్రతలకు భంగం కలిగించే వారిపై నిఘా కొరకు, ప్రజల రక్షణ వారి భద్రతకు పోలీసులు ఉన్నారనే భరోసా కల్పించడం మరియు ప్రతి చోట పోలీసుల నిఘా ఉంటుందని సుస్పష్టంగా కనిపించేలా చర్యలు తీసుకోవడం ద్వారా అసాంఘిక చట్ట వ్యతిరేక కార్యకలాపాలను నిరోధించవచ్చునని, మరియు నిషేధిత వస్తువుల రవాణా మాదకద్రవ్యాల నియంత్రణ లక్ష్యంతో ఈ సోదాలు నిర్వహించడం జరిగిందన్నారు. అనుమానాస్పద వ్యక్తులు, రౌడీ షీటర్లు,మరియు నేర చరిత్ర గలవారి ఇళ్లలో సోదాలు నిర్వహించడం జరిగిందని, రౌడీషీటర్లకు నేరచరిత్ర గల వారికి అక్కడే కౌన్సిలింగ్ నిర్వహించడం జరిగింది. గ్రామంలో ప్రజలతో సమావేశం ఏర్పాటు చేసి సైబర్ క్రైమ్ నేరాలు, రోడ్డు ప్రమాదాలు, చిన్నారులపై జరిగే నేరాలు, బాల్యవివాహాలు మరియు సీసీ కెమెరాల ప్రాధాన్యత మొదలగు వాటిపై అవగాహన కల్పించడంతో పాటు పోలీసు వారి తక్షణ సహాయం కొరకు 100/112 టోల్ ఫ్రీ నంబర్లకు కాల్ చేసి పోలీసు సహాయం పొందవచ్చునని తెలియజేయడం జరిగింది.



## చికిత్స పొందుతూ మరో ఇద్దరు మహిళలు మృతి



**మంత్రాలయం , ఏప్రిల్ 18, :–** మంత్రాలయం మండల పరిధిలోని చిలకలడోణ గ్రామ శివారులో గురువారం తెల్లవారుజామున జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో మృతుల సంఖ్య 11 కు చేరింది. కర్నూలు ప్రభుత్వాసుపత్రిలో చికిత్స పొందుతూ శనివారం కర్ణాటక రాష్ట్రంహాసన్ జిల్లా బేలూరు తాలుకా, శెట్టి గేర్ గ్రామానికి చెందిన ఆర్. శుభ ఏ సుబ్బమ్మ (32 ) ,కర్ణాటక రాష్ట్రం చిక్ మంగళూరు జిల్లా, కన్నెతన హల్లి గ్రామానికి చెందిన జయమ్మ (60 ) మహిళలు చికిత్స పొందుతూ కోలుకోలేక మృతిచెందారు. మృతదేహాలను పోస్టుమార్టం నిర్వహించి కుటుంబ సభ్యులు అప్పగించారు.



# జల సమృద్ధిత స్వచ్ఛ జిల్లాగా మార్చేందుకు అందరూ కృషిచేయాలి..!



## స్వచ్ఛ దివస్ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి

## జలాధార జలహారతిలో భగంగా పోట్లదుర్తి పీఎం జెడ్పి హైస్కూల్ ఆవరణలో "ఇంకుడు కుంట" ఏర్పాటు.

## నీటి సంరక్షణే సుస్థిర ఆంధ్రకు మార్గం

**కడప,బ్యూరో చీఫ్ ఏప్రిల్ 18 నంది పత్రిక** : స్వర్ణాంధ్ర, స్వచ్ఛ ఆంధ్రప్రదేశ్ సాధనలో.. భాగంగా వైఎస్ఆర్ కడప జిల్లాను కాలుష్య రహిత, జల సంమృద్ధిత స్వచ్ఛ జిల్లాగా తీర్చిసిద్దేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి పిలుపునిచ్చారు.

**శనివారం స్వచ్ఛ దివస్ కార్యక్రమంలో భాగంగా..** ఎర్రగుంట్ల మండలం పోట్లదుర్తి గ్రామంలోని పీఎం శ్రీ జెడ్పి హైస్కూలు ప్రాంగణంలో.. "జలధార – జల హారతి" ని పురస్కరించుకుని ఏర్పాటు చేసిన ప్రత్యేక గ్రామసభకు జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్. చెరుకూరి ముఖ్య అతిథిగా హాజరయ్యారు.

ఈ సందర్భంగా పాఠశాల ప్రాంగణంలో ఏర్పాటు చేసిన ఇంకుడు గుంతను జిల్లా కలెక్టర్ పరిశీలించారు. అనంతరం ఏర్పాటు చేసిన గ్రామ సభలో స్వచ్ఛ దివస్ లో భాగంగా "నీటి సంరక్షణే సుస్థిర ఆంధ్రకు మార్గం" అనే నినాదాన్ని తెలుపుతూ... స్వచ్ఛఆంధ్ర స్వర్ణాంధ్ర సాధన అందరి బాద్యతతగా భావించాలని జిల్లా కలెక్టర్ అందరితో ప్రతిజ్ఞ చేయించారు. అంతకుముందు జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన స్వచ్ఛ ఆంధ్రప్రదేశ్, స్వర్ణాంధ్ర ప్రదేశ్ సాధనలో భాగంగా.. జిల్లాలో మనం కూడా స్వచ్ఛత వైపు ఒక ముందడుగు వేశామన్నారు. జిల్లాలో స్వచ్ఛరథం ద్వారా ప్రతి రోజు ప్రతి ఇంటి నుండి తేడీ, పొడి వ్యర్థాలను వేర్వేరుగా సేకరించడం తోపాటు... వ్యర్థాలను సేకరించినందుకు ప్రతిఫలంగా ప్రజలకు అవసరమైన విలువ ఆధారిత నిత్యవసర వస్తువులను కూడా అందివ్వడం జరుగుతోందన్నారు. ఒక విధంగా ఈ విధానం చెత్త నుండి ఆదాయాన్ని గడించడమే అని చెప్పవచ్చు. ఈ విధానం ద్వారా.. గ్రామాలు, పట్టణాలలో వ్యర్థాలను కూడా వృధా చేయకుండా, ఎక్కడ పడితే అక్కడ పారవేయకుండా.. ఒక క్రమ పద్ధతిలో తేదీ, పొడి వ్యర్థాలను వేరు చేసే బాధ్యత కూడా పెరుగుతుందన్నారు. ప్రతి ఒక్కరూ స్వచ్ఛతవైపు బాధ్యతగా అడుగు వేయాలన్నారు. అది మన బాధ్యత అని గుర్తు చేశారు. మరోవైపు రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న జలాధార – జల హారతి కార్యక్రమంలో భాగంగా పాఠశాల ఆవరణలో భూగర్భ జలాల సంరక్షణ కోసం ఇంకుడు గుంతను ఏర్పాటు చేసి పాఠశాల సిబ్బంది గ్రామానికి స్ఫూర్తిగా నిలిచారన్నారు. నీటి సంరక్షణే సుస్థిర ఆంధ్రకు మార్గం సుగమం అన్నారు. పారిశుధ్య మెరుగు ఎంత అవసరమో.. జల సంరక్షణ కూడా అంతే అవసరం అని.. ప్రతి నీటి బొట్టును అత్యంత విలువైనదిగా సంరక్షించుకోవాల్సిన బాధ్యత మనపై ఉందన్నారు. భూగర్భ జలశాఖ, డ్వామా శాఖలు సంయుక్తంగా చేపడుతున్న కార్యక్రమాలు జల సంరక్షణలో అత్యంత ప్రతినిత్యం వహిస్తూ భవిష్యత్తులో జిల్లాను కాలుష్య రహితంగా, స్వచ్ఛతవైపు నడిపిస్తూ జల సమృద్ధిత జిల్లాగా తీర్చిదిద్దుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. అంతేకాకుండా ప్రభుత్వం ప్రజారోగ్య పరిరక్షణ కోసం అవలంభిస్తున్న చక్కటి పారిశుధ్య విధానాలను ప్రతి పౌరుడు సామాజిక బాధ్యతగా భావించి స్వచ్ఛ గ్రామాలు, స్వచ్ఛ పట్టణాలను తీర్చి దిద్దడంలో భాగస్వామ్యం కావాలని జిల్లా కలెక్టర్ ప్రజలకు పిలుపునిచ్చారు. ఎవరి గ్రామాన్ని వారు ఆదర్శంగా తీసుకునే స్థాయికి పాంచాయతీ ప్రజలే తీసుకెళ్లాలన్నారు. ప్రతినెల మూడవ శనివారాన్ని స్వర్ణ ఆంధ్ర, స్వచ్ఛ ఆంధ్ర పాటించి ఆరోగ్యవంతమైన సమాజాన్ని నిర్మిద్దామని, 100 రోజుల జలాధార కార్యక్రమాలను జిల్లాలో పటిష్టమైన ప్రణాళికలతో విజయవంతం చేయాలన్నారు. అధికారులు కుడా ప్రతి నెలా స్వచ్ఛ దివస్ కార్యక్రమాల్లో భాగంగా.. జిల్లా అంతట పరిశుభ్రత కార్యక్రమాలను పటిష్టంగా నిర్వహించాలని, భూగర్భజలాల పెంపు, జల సంరక్షణపై ప్రజల్లో అవగాహన పెంచాలని సూచించారు. ఈ సందర్భంగా 9వ తరగతి విద్యార్థిని సౌమ్య ప్రియ దైనందిన జీవితంలో నీటి అవసరాలు, నీటి ఆవశ్యకత, భూగర్భజలాల సంరక్షణ అనే అంశంపై చక్కగా వివరించి సభికులను, ప్రజలను ఆకట్టుకుంది. అనంతరం సౌమ్య ప్రియను జిల్లా కలెక్టర్ అభినందించి మొమెంతో శాలువతోసత్కరించారు. ఈ కార్యక్రమంలో జమ్మలమడుగు ఇంచార్జి ఆర్డీవో శిరీష, జెడ్పి సీఈవో వెంకట్రామిరెడ్డి, డిపివో వెంకట సుబ్బయ్య, డ్వామా పీడి అదిశేషారెడ్డి, గ్రౌండ్ వాటర్ డిడి మురళీధర్, టిఎల్ డిఓ రామాంజనేయులు, డిఎల్పిఓ నూర్జహాన్, స్థానిక ప్రజాప్రతినిధులు సీఎం సురేష్ నాయుడు, సంబందిత శాఖల అధికారులు, స్వచ్ఛంద సేవా సంస్థలు, మహిళా సంఘాల సభ్యులు, విద్యార్థులు, గ్రీన్ అంబాసిడర్లు తదితరులు పాల్గొన్నారు.



# కలెక్టరేట్ ఆవరణలో స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం



**నంద్యాల బ్యూరో, ఏప్రిల్ 18(నంది పత్రిక):–** పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడం ప్రతి ఒక్కరి బాధ్యత అని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి తెలిపారు. శనివారం నంద్యాల కలెక్టరేట్ ఆవరణలో నిర్వహించిన "స్వర్ణాంధ్ర – స్వచ్ఛ ఆంధ్ర" కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టరేట్ పరిసరాల్లో నిర్వహిస్తున్న శుభ్రత కార్యక్రమాలను స్వయంగా పరిశీలించి, సిబ్బందితో కలిసి శుభ్రత కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ కార్యాలయాలు, ప్రజా ప్రదేశాలు ఎల్లప్పుడూ శుభ్రంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. చెత్తను తడి, పొడి విధంగా వేరు చేసి పారవేయడం అలవాటు చేసుకోవాలని, ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించాలని సూచించారు. స్వచ్ఛతపై ప్రజల్లో అవగాహన పెంపుతో ఆరోగ్యకరమైన సమాజ నిర్మాణం సాధ్యమవుతుందని పేర్కొన్నారు. తదుపరి, కలెక్టరేట్ ఆవరణలో అధికారులు, సిబ్బందితో కలిసి "స్వచ్ఛ ఆంధ్ర" ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి రాము నాయక్, పరిపాలన అధికారి శుభాకర్, వివిధ విభాగాల సూపరింటెండెంట్లు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# వివాహ ఖర్చులకు ఆర్థిక సహాయం అందించిన కంపరాజు రాజేష్ గౌడ్ లక్ష్మీ ప్రియాంక దంపతులు



**శిరివెళ్ల (నంది పత్రిక):** సిరివెళ్ల మండల పరిధిలోని మహదేవపురం గ్రామానికి చెందిన వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ యూత్ నాయకుడు కంపరాజు రాజేష్ గౌడ్ లక్ష్మీ ప్రియాంక దంపతులు పేదింట జరుగుతున్న వివాహ కార్యక్రమానికి ఖర్చుల నిమిత్తం ఆర్థిక సహాయం అందించి మానవత్వాన్ని చాటుకున్నారు. మహదేవపురం గ్రామానికి చెందిన పిక్కిలి నరహరి నారాయణమ్మ దంపతుల కూతురు హరిత వివాహ వేడుక ఖర్చు నిమిత్తం 25 వేల రూపాయలు ఆర్థిక సహాయాన్ని కంపరాజు రాజేష్ గౌడ్ దంపతులు అందించారు. ప్రస్తుతం పెళ్లి కార్యక్రమం అనగానే పలు రకాలుగా విపరీతమైన ఖర్చులు పెరిగి పేదలకు భారంగా మారిన నేపథ్యంలో చిన్నపాటి ఆర్థిక సహాయం పిక్కిలి నరహరి కుటుంబ సభ్యులకు కొద్దిపాటికైనా తోడ్పాటు నిస్తుందని రాజేష్ గౌడ్ దంపతులు అభిప్రాయపడ్డారు.

# ప్రకృతి వ్యవసాయం ద్వారాసాగు అధిక ఖర్చులు తగ్గి రైతులకు అధిక ఆదాయం వస్తుంది

## అంతర్ పంట వల్ల అధిక లాభాలు రైతులు పొందవచ్చు ఏవో సుధాకర్



**నంది పత్రిక ఆదోని ప్రతినిధి** ప్రకృతి వ్యవసాయ సాగు ద్వారా రైతులు అధిక లాభాలు పొందవచ్చని ఏవో సుధాకర్ అన్నారు పెద్దహరివాణం గ్రామంలో మండల వ్యవసాయ అధికారి (ూూ) సుధాకర్ గారి ఆధ్వర్యంలో వెంకటేశ్వర రెడ్డి గారి ఒక ఎకరా పొలంలో ూవీణూ (ూతీవ-వీశీఅంశీశీఅ ఐతీఎ ూశీషఱఅస్త్ర) పద్ధతి అమలు చేయబడినది ఇందులో భాగంగా ూూ సుధాకర్ గారు మాట్లాడుతూ, ఈ పద్ధతిలో పండించే పంటను 40 రోజులకు పశుగ్రాసంగా వినియోగించుకోవడంతో పాటు, పంట వేర్లు నేలలో కలసి కంపోస్ట్‌గా మారి భూసారం పెరుగుతుందని తెలిపారు. , పురుగు మరియు తెగుళ్ల నియంత్రణకు సహజ పద్ధతులను ఉపయోగించాలని రైతులకు సూచించారు. రసాయన పురుగుమందుల వినియోగం వల్ల భూమి నిస్సారమైపోవడంతో పాటు, మన ఆరోగ్యంపై కూడా ప్రతికూల ప్రభావం పడుతుందని తెలిపారు. అందువల్ల బీజామృతం, ఘనజీవామృతం, ద్రవజీవామృతం, కషాయాలు వంటి సహజ పదార్థాలను ఉపయోగించి పంటలను సాగు చేయాలని సూచించారు. ప్రకృతి వ్యవసాయం ద్వారా నేల సారాన్ని కాపాడుతూ, నీటి వినియోగాన్ని సమర్థవంతంగా నిర్వహించవచ్చని, ఆరోగ్యకరమైన ఆహారం ఉత్పత్తి సాధ్యమవుతుందనిఅ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆదోని డివిజన్ మాస్టర్ ట్రైనర్ నగేష్,ూజుూ సతీష్, వీజూవశీ అయ్యన్న, ప్రకృతి వ్యవసాయ సిబ్బంది లక్ష్మీదేవి, రాజు, నారాయణ, మల్లికార్జున మరియు రైతులు పాల్గొన్నారు.

# కడమల కాలువలో చాగంటి పూజలు



**బండి ఆత్మకూరు నంది పత్రిక ఏప్రిల్ 18:** ఆధ్యాత్మిక ప్రవచనకర్త,సనాతన ధర్మ ప్రచారకుడు, బ్రహ్మశ్రీ చాగంటి కోటేశ్వరరావు శనివారం రాత్రి బండి ఆత్మకూరు మండల పరిధిలో ఉన్న కడమల కాలువ గ్రామానికి చేరుకున్నారు. గ్రామంలోని శివనంది ఆలయానికి చాగంటి చేరుకొని ఆలయ పరిసరాలను పరిశీలించారు. అనంతరం శివ నంది ఆలయానికి చేరుకొని ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆయన వెంట మద్దిగారి మల్లికార్జున వడ్డె నాగయ్య, ఎల్లయ్య తదితరులు ఉన్నారు. తర్వాత కృష్ణ నంది ఆలయానికి చేరుకున్న చాగంటి కోటేశ్వరరావు అక్కడ కూడా పూజలు నిర్వహించారు. ఆదివారం నంద్యాలలో ఒక కార్యక్రమంలో పాల్గొనడానికి వచ్చిన చాగంటి ముందుగానే నంద్యాల జిల్లాలోని నవనందులను దర్శించుకుని పూజలు చేసే కార్యక్రమాన్ని చేపట్టారు.

# అర్హులైన కొత్త ఓటర్లను చేర్పించాలి



**మహానంది, ఏప్రిల్ 18 (నంది పత్రిక):–** 18 సంవత్సరాల నుండి అర్హులైన ప్రతి ఒక్కరిని కొత్త ఓటర్లను చేర్పించాలని మైనార్టీ మోర్చా జాతీయ కార్యవర్గ సభ్యురాలు మోమిన్ షబానా, సర్ జిల్లా కన్వీనర్,సుధాకర్, శ్రీశైలం నియోజకవర్గం సర్,బిఎల్ ఎ–1 పడకండ్ల నాగేశ్వరరావు లు పేర్కొన్నారు.శనివారం మహానందిలో శ్రీశైలం నియోజకవర్గ స్థాయి వర్క్ షాప్ కార్యశాల, స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ సర్ కార్యక్రమం నిర్వహించారు.వారు మాట్లాడుతూ..బూతు స్థాయి కార్యకర్తలు, సమర్థవంతంగా పనిచేసి దొంగ ఓట్లను తీసివేసేలా, చనిపోయిన, వలస వెళ్లిన ఓటర్లను గుర్తించాలన్నారు.బూత్ పరిధిలోని ప్రతి ఇంటిని సందర్శించాలని కార్యకర్తలకు వివరించారు.అనంతరం శ్రీశైలం నియోజకవర్గ సర్, బి ఎల్ ఎ 2 , లుగా మోమిన్ షబానా, చింతా నాగేశ్వరరావు , రంగ సాయిరాజ్ లను నియమించారు.ఈ కార్యక్రమంలో బండి ఆత్మకూరు మండల అధ్యక్షుడు, ప్రభాకర్ రెడ్డి , మహానంది మండల అధ్యక్షుడు, కిరణ్ కుమార్ గౌడ్, నాగరత్నం, మేకల నారాయణ, బీజేవైఎం జిల్లా ప్రధాన కార్యదర్శి వంశీ గౌడ్ , మహానంది సూరి,పడకండ్ల బ్రహ్మయ్య, తదితరులు పాల్గొన్నారు.



# సుబ్రహ్మణ్యేశ్వర స్వామి సన్నిధిలో మల్లెల రాజశేఖర్ దంపతులు ప్రత్యేక పూజలు..!

## -ఆలయ ఈవో యం.రామక్రిష్ణ.



**ఎస్.కొత్తూరు. నంది పత్రిక .** ప్రముఖ శైవక్షేత్రం పాణ్యం మండలం ఎస్.కొత్తూరు గ్రామాల్లో వెలిసిన శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారి సన్నిధిలో టీటీడీ బోర్డు సభ్యుడు, జడ్పీ మాజీ ఛైర్మన్ మల్లెల రాజశేఖర్ దంపతులు శనివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ ప్రధాన అర్చకులు కంపమల్ల నారాయణ శర్మ సిబ్బంది ఆలయ మర్యాదలైన పూర్ణకుంభంతో స్వాగతం పలికి శ్రీ స్వామివారికి అభిషేకములు, అర్చనలు పలు విశేష పూజలు నిర్వహించారు. అనంతరం ఆశీర్వ మంటపము నందు శాలువాలు, శేష వస్త్రములు, పూలమాలతో ఘనంగా సత్కరించి స్వామివారి ప్రసాదం, ప్రతిమ, కంకణ ధారణ చేసి వేద ఆశీర్వచనం చేశారు. ఈ కార్యక్రమంలో అర్చకులు క్రిష్ణయ్య స్వామి, ఆలయ సిబ్బంది సుబ్బారెడ్డి నాగేశ్వరరావు పాల్గొన్నారు.

# దేశవ్యాప్త పిలుపుతో పోరుమామిళ్లలో బజరంగ్ దళ్ వినతిపత్రం



**పోరుమామిళ్ల ఏప్రిల్ 18 (నంది పత్రిక):**నాసిక్‌లోని టీసీఎస్ సంస్థలో చోటుచేసుకున్నట్లు ప్రచారం జరుగుతున్న ఘటనపై దేశవ్యాప్తంగా ఎమ్మార్వో కార్యాలయాలకు వినతి పత్రాలు అందజేయాలన్న విశ్వహిందూ పరిషత్ కేంద్రీయ అధికారుల ఆదేశాల మేరకు, పోరుమామిళ్లలో కూడా శనివారం బజరంగ్ దళ్ ఆధ్వర్యంలో వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ప్రతినిధులు మాట్లాడుతూ, ఇటువంటి ఘటనలు పునరావృతం కాకుండా ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోవాలని కోరారు. అలాగే, కుటుంబాలు తమ పిల్లల భవిష్యత్తు విషయంలో జాగ్రత్తగా ఉండాలని సూచించారు. స్థానిక ఎమ్మార్వో కార్యాలయానికి వినతిపత్రం అందజేసి, సమస్యపై సమగ్ర విచారణ జరిపించాలని కోరినట్లు తెలిపారు.

# గ్రామాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి : డీపీవో



**మహానంది ఏప్రిల్ 18 (నంది పత్రిక):–** గ్రామాలను పరిశుభ్రంగా ఉంచేందుకు ప్రతి ఒక్కరు సహకారం అందించాలని డీపీవో లలితా భాయి పేర్కొన్నారు. మహానంది మండలం తమ్మడపల్లె గ్రామంలో "స్వర్ణాంధ్ర స్వచ్ఛాంధ్ర" కార్యక్రమంలో పాల్గొన్నారు. గ్రామంలోని రహదారుల వెంట ఇరువైపులా చెత్తాచెదారం,మురికి దిబ్బలను తొలగించాలన్నారు.గ్రామాలను,పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు.గ్రామంలో జరుగుతున్న పారిశుధ్య పనులను పరిశీలించి,పలు సూచనలు చేశారు.పంచాయతీ సెక్రెటరీ సుమాంజలి,అధికారులు,సిబ్బంది పాల్గొన్నారు.

# జంక్ ఫుడ్ వద్దు సాంప్రదాయ ఆహారం ముద్దు : పీడీ లీలావతి



**మహానంది ఏప్రిల్ 18 (నంది పత్రిక):–** జంక్ ఫుడ్ వద్దు సాంప్రదాయ ఆహారం ముద్దు అని జిల్లా చైల్డ్ వెల్ఫేర్ ప్రాజెక్టు డైరెక్టర్ లీలావతి పేర్కొన్నారు.శనివారం మహానంది మండలం బుక్కాపురం గ్రామంలోని పొదుపు భవనంలో మండల ఐసీడీఎస్ సూపర్వైజర్ తోట కవిత ఆధ్వర్యంలో పోషణ పక్వాడ పై అవగాహన సదస్సు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో భాగంగా పౌష్టిక ఆహార విశిష్టతపై ప్రదర్శన నిర్వహించారు.జిల్లా చైల్డ్ వెల్ఫేర్ ప్రాజెక్టు డైరెక్టర్ మాట్లాడుతూ చిన్నారులు, గర్భిణీలు, బాలింతల్లో రక్తహీనతను తగ్గించేందుకు పోషక విలువలు కలిగిన ఆహారాన్ని తీసుకునేలా ప్రోత్సాహించాలన్నారు.చిన్న పిల్లల మేధో వికాసం, గర్భిణీలు, బాలింతల ఆరోగ్యంపై సమాజంలో అవగాహన కల్పించడమే ఈ పోషణ పక్వాడ ఉత్సవాల ప్రధాన ఉద్దేశమని పేర్కొన్నారు.గర్భిణులకు, బాలింతలకు పోషకాహారపు అలవాట్లు గురించి అవగాహన కల్పించారు.2 సంవత్సరాల లోపు పిల్లలకు బ్రెయిన్ డెవలప్మెంట్ 80 శాతం ఉంటుంది కాబట్టి పిల్లలను మొబైల్, టివి స్క్రీన్‌లు చూడకుండా, వారి దృష్టి కుటుంబ అనుబంధాలు,ఆటల వైపు మళ్లించి పిల్లల భవిష్యత్తు కోసం కృషి చేయాలన్నారు.ఆత్మకూరు సీడీపీవో కోటేశ్వరమ్మ మాట్లాడుతూ..గర్భధారణ సమయంలో తల్లి తీసుకునే పౌష్టికాహారం పుట్టబోయే బిడ్డ ఆరోగ్యకరమైన పెరుగుదలకు ఎంతగానో దోహదపడుతుందని అన్నారు.పోషకాహారంతోనే చిన్నారులకు ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని పేర్కొన్నారు.చిన్నారులు, గర్భిణులు, బాలింతల సంపూర్ణ ఆరోగ్యమే లక్ష్యంగా అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా పోషకాహారంపై అవగాహన కార్యక్రమాలు ఉత్సాహంగా సాగుతున్నాయని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఏపీఎం తిరుపాల్ రెడ్డి ,సూపర్వైజర్ రమాదేవి, అంగన్వాడి కార్యకర్తలు,గర్భిణులు, బాలింతలు, చిన్నారులు, పాల్గొన్నారు.



# పల్లె ప్రగతే మా లక్ష్యం: ఎమ్మెల్యే కోట్ల..



**నందిపత్రిక –డోన్** పల్లె ప్రగతే మా లక్ష్యం అని డోన్ ఎమ్మెల్యే కోట్ల జయ సూర్య ప్రకాష్ రెడ్డి అన్నారు. శనివారం ధర్మవరం గ్రామంలో నూతనంగా నిర్మించిన సీసీ రోడ్లు, బోర్లు రచ్చకట్టను డోన్ శాసనసభ్యులు కోట్ల జయ సూర్య ప్రకాష్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, గ్రామాల్లో మౌలిక వసతుల కల్పనకు ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని తెలిపారు. మెరుగైన రహదారులు, తాగునీటి సౌకర్యాల ద్వారానే గ్రామాల అభివృద్ధి సాధ్యమని, ధర్మవరం గ్రామాన్ని అన్ని రంగాల్లో ఆదర్శంగా తీర్చిదిద్దుతామని హామీ ఇచ్చారు. విద్య, వైద్యం వంటి కీలక రంగాల్లో మరిన్ని సంస్కరణలు తీసుకువస్తామని, ప్రజల సహకారంతో అభివృద్ధిని మరింత వేగవంతం చేస్తామని పేర్కొన్నారు. తమ గ్రామంలో మౌలిక వసతులు కల్పించినందుకు గ్రామస్తులు ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో లక్క సాగరం లక్ష్మిరెడ్డి, వలసల రామకృష్ణ, శ్రీనివాసులు స్థానిక నాయకులు, అధికారులు ప్రజలు పాల్గొన్నారు.

## గ్రామాల్లో పారిశుద్ధ్యం లోపిస్తే కఠిన చర్యలు ప్రత్యేక అధికారి వెంకటేశ్వర్లు



**మహానంది ఏప్రిల్ 18 (నంది పత్రిక):–** మహానంది మండలం లోని వివిధ గ్రామాల్లో పారిశుద్ధ్యం లోపిస్తే కఠిన చర్యలు తప్పవని మండల ప్రత్యేక అధికారి( డిఏఓ) వెంకటేశ్వర్లు పేర్కొన్నారు.మండలం లోని వివిధ గ్రామాల్లో స్వచ్ఛభారత్ కార్యక్రమంలో భాగంగా పర్యటించి పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు ముఖ్యంగా వేసవికాలం ఎండల తీవ్రత దృష్ట్యా తాగునీరు సౌకర్యంతో పాటు పారిశుద్ధ్యం సమస్యలు తలెత్తకుండా చూసుకోవాల్సిన బాధ్యత ఆయా గ్రామాల పంచాయతీ కార్యదర్శులపై ఉంటుందన్నారు.కుంటి సాకులు చెప్పి తప్పించుకోవాలని చూస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. గ్రామాల్లో ఏవైనా సమస్యలు ఉంటే గ్రామ ప్రత్యేక అధికారులు లేదా తమ దృష్టికి తీసుకుని వచ్చిన సమస్య పరిష్కరిస్తామన్నారు. ఇక్కడ పరిష్కారం కానీ వాటిని జిల్లా స్థాయి అధికారులకు తెలియజేసి సమస్యలను పరిష్కరించడానికి కృషి చేస్తామన్నారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో మహబూబ్ దౌలా,మండల వ్యవసాయ శాఖ అధికారి నాగేశ్వర్ రెడ్డి, డిప్యూటీ ఎంపీడీవోలు సంజీవ కుమార్ ,భార్గవిలత, ఆర్డబ్ల్యూఎస్ ఏఈ పవన్ కుమార్,తదితరులు పాల్గొన్నారు.

## అగ్నిమాపక వారోత్సవాలు: పోరుమామిళ్లలో ఫైర్ సేఫ్టీ డెమో అప్రమత్తతే ప్రాణ రక్షణ



**పోరుమామిళ్ల ఏప్రిల్ 18 (నంది పత్రిక):**వైయస్సార్ కడప జిల్లా పోరుమామిళ్ల పట్టణంలోని అగ్నిమాపక కేంద్రం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న అగ్నిమాపక వారోత్సవాల్లో భాగంగా 5వ రోజు ఫైర్ సేఫ్టీ అవగాహన కార్యక్రమం పట్టణంలోని ఎస్సార్ పెట్రోల్ పంపు వద్ద నిర్వహించారు. ఈ సందర్భంగా పెట్రోల్ బంక్ పరిసరాల్లో అగ్ని ప్రమాదాలు సంభవించినప్పుడు ఎలా స్పందించాలి, వాటిని ఎలా నియంత్రించాలి అనే అంశాలపై ప్రత్యక్ష ప్రదర్శన (డెమో) ఇచ్చారు. పెట్రోల్, డీజిల్ వంటి సులభంగా మంటలు వ్యాపించే పదార్థాల అగ్ని ప్రమాదాలను సాధారణ నీటితో ఆర్పడం ప్రమాదకరమని, ఫోమ్ ఆధారిత ఫైర్ ఎక్స్‌టింగ్విషర్లను ఉపయోగించడం అవసరమని సిబ్బంది వివరించారు. ముఖ్యంగా (ఏ ఎఫ్ ఎఫ్ ఎఫ్) ఫోమ్ ద్వారా మంటలను త్వరగా అదుపులోకి తీసుకురావచ్చని ప్రదర్శించారు. అలాగే ఫైర్ ఎక్స్‌టింగ్విషర్ల వినియోగంపై స్పష్టమైన మార్గదర్శకాలు ఇచ్చారు.అత్యవసర పరిస్థితుల్లో భయపడకుండా సరైన చర్యలు తీసుకుంటే ప్రాణనష్టం, ఆస్తి నష్టం తగ్గించవచ్చని అధికారులు సూచించారు. ప్రజలు ఇలాంటి అవగాహన కార్యక్రమాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఇన్చార్జ్ ఆఫీసర్ ఎస్ గురయ్యా, డిఓపి యం సిద్దయ్య, సీనియర్ ఫైర్ మాన్ షేక్ సుభాన్, (ఎఫ్ ఎం) ఎల్ మల్లికార్జున్ రెడ్డి, ఎల్ ఎఫ్ ఎం ప్రసాద్, డి శ్రీను, పి రవీంద్ర.పెట్రోల్ పంప్ సిబ్బంది పాల్గొన్నారు.

# తాగునీటి ఎద్దడి రాకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలి

### తుంగభద్ర నది లో నీటి నిల్వ పై అధికారుల పరిశీలన




**మంత్రాలయం , ఏప్రిల్ 18,** :– మంత్రాలయం పట్టణంలోని తాగునీటి ఎద్దుడి రాకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని , తుంగభద్ర నదిలో నీటి నిల్వ పై తహసీల్దార్, గ్రామ పంచాయతీ ప్రత్యేక అధికారి కె. రమాదేవి పరిశీలించారు. శనివారం జల ధార జల హారతి కార్యక్రమంలో భాగంగా పాత ఊరు సమీపంలో ఉన్న తుంగభద్ర నదిని నీటి పారుదల తనిఖీ చేశారు. గ్రామ పంచాయతీ కార్యాలయంలో జరిగిన గ్రామ సభ అనంతరం నీటి పారుదల గురించి ఆరా తీశారు. మందు వేసవిలో నీటి ఎద్దడి నివారణకు నీరు నిల్వ ఉంటే పంపింగ్ చేసే ఆలోచనతో ప్రయత్నం చేశారు. అయితే నదిలో నీరు నిల్వ కనిపించక పోవడంతో వెనుదిరిగారు. ఈ సమావేశంలో సీసీ రోడ్డు , రాఘవేంద్రపురం కాలనీలో ఫేస్ 1 విద్యుత్ తదితర అంశాలపై అధికారులు దృష్టికి తీసుకెళ్లారు. ఈ కార్యక్రమంలో టిడిపి పట్టణ ఇంచార్జీ బి వరదరాజులు , ఎంపిటిసి బి వెంకటేష్ ఎంఈఓ రాఘున్న ప్లానింగ్ ఆఫీసర్ రాజు సచివాలయ సిబ్బంది ఆశా అంగన్వాడీ సిబ్బంది నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# రోడ్లు ప్రమాదం బాధితుల పాలిట వరం "పిఎం రాహత్ పథకం"..

### జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి



**కడప, బ్యూరో చీఫ్ ఏప్రిల్ 18 : నంది పత్రిక** రోడ్డు ప్రమాద బాధితులకు తక్షణ, నాణ్యమైన వైద్య సేవలు అందించేందుకు కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన పిఎం రాహత్ (పీఎం రహత్) పథకం జిల్లా ప్రజల పాలిట వరం. అని, వారి ఆరోగ్య భద్రతలో అత్యంత కీలక పాత్ర పోషిస్తుందని జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి తెలిపారు. శనివారం రాత్రి జిల్లా కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో వైద్య ఆరోగ్యశాఖ వారు ప్రచురించిన.. "పిఎం రాహత్ (పీఎంరాహత్ ) పథకం"కు సంబంధించిన ప్రచార పోస్టర్లను జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, 2026 ఫిబ్రవరిలో ప్రారంభమైన ఈ పథకం ద్వారా రోడ్డు ప్రమాద బాధితులకు ఒక్కో సంఘటనకు గరిష్టంగా ₹1.5 లక్షల వరకు నగదు రహిత చికిత్స అందించబడుతుందని చెప్పారు. ప్రమాదం జరిగిన వెంటనే ముఖ్యమైన "గోల్డెన్ అవర్"లో వైద్య సహాయం అందించడం ద్వారా ప్రాణనష్టం తగ్గించడమే ఈ పథక ప్రధాన లక్ష్యమని వివరించారు. ప్రమాదం జరిగిన తేదీ నుండి 7 రోజుల పాటు చికిత్స కవరేజ్ ఉండేలా ఈ పథకం రూపొందించబడిందని, ప్రాణాపాయ పరిస్థితుల్లో ప్రారంభ 48 నుంచి 72 గంటల వరకు అత్యవసర స్థిరీకరణ చికిత్స కూడా ఇందులో భాగమే అన్నారు. జాతీయ, రాష్ట్ర, నగర రహదారులపై జరిగే అన్ని రకాల రోడ్డు ప్రమాదాలకు, అన్ని వాహనాలకు ఈ పథకం వర్తిస్తుందని, బాధితుల ఆర్థిక స్థితితో సంబంధం లేకుండా అందరికీ ప్రయోజనం చేకూరుతుందన్నారు. మోటార్ వెహికల్ యాక్సిడెంట్ ఫండ్ (వీవాఖీ) ద్వారా ఈ పథకం అమలు జరుగుతుందని, పోలీసుల ఎలక్ట్రానిక్ డీటైల్డ్ యాక్సిడెంట్ రిపోర్ట్ (వణూా=) ను ఆసుపత్రుల డిజిటల్ వ్యవస్థలతో అనుసంధానించడం ద్వారా చికిత్స ప్రక్రియ వేగవంతం అవుతుందన్నారు. అత్యవసర చికిత్సలో ఆర్థిక అడ్డంకులు తొలగించబడటమే కాకుండా, ఎంప్యానెల్ చేసిన ప్రభుత్వ, ప్రైవేట్ ఆసుపత్రుల్లో ప్రామాణిక వైద్య సేవలు అందేలా ఈ పథకం పనిచేస్తుందని వివరించారు. అంతేకాకుండా గోల్డెన్ అవర్‌లో ప్రమాద బాధితులకు సహాయం చేసే మంచి సమారిటన్లకు ₹25,000 నగదు ప్రోత్సాహకం ఇవ్వబడుతుందని, వారికి చట్టపరమైన రక్షణ కూడా కల్పించబడుతుందని కలెక్టర్ స్పష్టం చేశారు. ప్రమాదం జరిగినప్పుడు వెంటనే 112 నంబర్‌కు కాల్ చేసి పోలీసు, అంబులెన్స్ సేవలను వినియోగించుకోవాలని ప్రజలకు పిలుపునిచ్చారు. వైఎస్ఆర్ కడప జిల్లాలో డాక్టర్ ఎన్టీఆర్ వైద్యసేవ పథకం కింద ఆర్థోపెడిక్, పాలీట్రామా, న్యూరో సర్జరీ వంటి ప్రత్యేక వైద్య సేవలతో 38 ఆసుపత్రులు ఎంప్యానెల్ చేయబడ్డాయని, అవసరమైన చికిత్సను ఈ ఆసుపత్రుల్లో పొందవచ్చని తెలిపారు. మొత్తం మీద ఈ పిఎం రాహత్ పథకం ద్వారా రోడ్డు ప్రమాదాల వల్ల జరిగే మరణాలను తగ్గిస్తూ, బాధితులకు వేగవంతమైన మరియు నాణ్యమైన చికిత్స అందించడం సాధ్యమవుతుందని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జీజీహెచ్ సూపరింటెండెంట్ డా. వెంకటేశ్వరరావు, ఇన్‌చార్జ్ డీఎంహెచ్ఓ డా. రవి బాబు, డా. ఎన్టీఆర్ వైద్యసేవ జిల్లా కోఆర్డినేటర్ డా. బాల ఆంజనేయులు, జిల్లా మేనేజర్ రమేష్, డా. ఎన్టీఆర్ వైద్యసేవ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# సమర్థవంతమైన కమిషనర్ గా విధులు నిర్వహించిన ఎన్.మౌర్య.

### కలెక్టర్, ప్రత్యేక అధికారి డాక్టర్ వెంకటేశ్వర్లు.

### తిరుపతి కమిషనర్ గా పనిచేయడం ఎంతో అదృష్టం - ఎన్.మౌర్య.



**తిరుపతి బ్యూరో చీఫ్ ఏప్రిల్ 18నంది పత్రిక** తిరుపతి నగరపాలక సంస్థ కమిషనర్ గా ఎన్.మౌర్య ఎంతో సమర్థవంతంగా పనిచేశారని జిల్లా కలెక్టర్, నగరపాలక సంస్థ ప్రత్యేక అధికారి డాక్టర్ వెంకటేశ్వర్లు తెలిపారు. మెటర్నిటీ సెలవుపై వెళుతున్న కమిషనర్ ఎన్.మౌర్య కు శనివారం సాయంత్రం నగరపాలక సంస్థ కార్యాలయంలో వీడ్కోలు కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమం లో పాల్గొన్న కలెక్టర్ మాట్లాడుతూ తిరుపతి వంటి మునిసిపాలిటీ కి కమిషనర్ గా పనిచేయడం సవాళ్ళతో కూడినదని తెలిపారు. ఎక్కడా చిన్న పొరపాట్లకు తావివ్వకుండా కమిషనర్ గా మౌర్య సమర్థవంతంగా విధులు నిర్వహించారని తెలిపారు. ముఖ్యంగా పారిశుద్ధ్య నిర్వహణలో అద్భుతంగా పనిచేయించి రాష్ట్రపతి చేతులు మీదుగా అవార్డు తీసుకున్నారని తెలిపారు. పెద్ద పెద్ద ప్రభుత్వ కార్యక్రమాలను విజయవంతంగా నిర్వహించి కార్పొరేషన్ కు మంచి పేరు తెచ్చారని తెలిపారు. కమిషనర్ ఎన్. మౌర్య మాట్లాడుతూ తిరుపతి శ్రీవారి పాదాల చెంత పనిచేయడం అదృష్టమని, విధులు సక్రమంగా నిర్వహించేందుకు అందరి సహకారం మరువలేనిదని తెలిపారు. కమిషనర్, తుడా వి.సి, కమిషనర్ గా విధులు నిర్వహించిన సమయంలో కలెక్టర్ తనకు ఎంతో సహకారం అందించారని తెలిపారు. నగరపాలక సంస్థలోని అన్ని విభాగాల అధికారులు చక్కగా పనిచేశారని అన్నారు. పలువురు అధికారులు కమిషనర్ పనిచేసిన అనుభవాలను పంచుకున్నారు. ఈ కార్యక్రమం లో అదనపు కమిషనర్ శారదా దేవి, డిప్యూటీ కమిషనర్ అమరయ్య, స్మార్ట్ సిటీ జి.ఎం. చంద్రమౌళి, సూపరింటెండెంట్ ఇంజనీర్ శ్యామ్ సుందర్, మునిసిపల్ ఇంజినీర్లు తులసికుమార్, గోమతి, హెల్త్ ఆఫీసర్ డాక్టర్ యువ అన్వేష్, డిసిపీ ఖాన్, రెవిన్యూ అధికారులు సేతుమాదవ్, రవి, మేనేజర్ హాసీమ్, డి.ఈ. లు, ఏసీపీ లు, హార్టికల్చర్ ఆఫీసర్ హరికృష్ణ, సర్వేయర్ కోటేశ్వరరావు, ఫైర్ ఆఫీసర్ శ్రీనివాసులు, వెటర్నరీ ఆఫీసర్ గుణశేఖర్, అధికారులు, సిబ్బంది, ప్రజా ప్రతినిధులు పాల్గొని కమిషనర్ ను ఘనంగా సన్మానించారు.




## ప్రియా సిమెంట్ ఆధ్వర్యంలో భారీ ఉచిత మెగా వైద్య శిబిరంలి872 మందికి వైద్య పరీక్షలు, ఉచిత మందుల పంపిణీ

### జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించిన సి.జి.ఎమ్ చెవూరి మల్లికార్జున్ రెడ్డి




**నందిపత్రిక –ప్యాపిలి** ప్రియా సిమెంట్ సంస్థ తన సామాజిక బాధ్యతలో భాగంగా ప్రజ్ఞప్రియ ఫౌండేషన్ ద్వారా, కర్నూలులోని విశ్వభారతి మెడికల్ కాలేజ్ అండ్ జనరల్ హాస్పిటల్ వారి సహకారంతో శనివారం ఏప్రిల్ 18 భారీ ఉచిత మెగా వైద్య శిబిరాన్ని నిర్వహించింది. ఈ శిబిరాన్ని ప్రియా సిమెంట్ సి.జి.ఎమ్ చెవూరి మల్లికార్జున్ రెడ్డి జ్యోతి ప్రజ్వలన చేసి ఘనంగా ప్రారంభించారు. ఈ శిబిరానికి చుట్టుపక్కల గ్రామాలైన రాచర్ల, బోయిన చెరువుపల్లి, నేరేడుచర్ల, లక్ష్మీ తండా, కౌడపల్లి, బూరుగుల, మద్రికుంట తండా, సీతమ్మ తండా, కొమ్మమర్రి శ్రీపురం కాలనీల నుండి ప్రజలు పెద్ద ఎత్తున తరలివచ్చారు. మొత్తం 872 మంది ఈ అవకాశాన్ని వినియోగించుకున్నారువచ్చిన రోగులకు విశ్వభారతి ఆసుపత్రికి చెందిన నిపుణులైన వైద్యులు పరీక్షలు నిర్వహించి, అవసరమైన వారికి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. అలాగే ఉచితంగా ల్యాబ్ పరీక్షలు కూడా నిర్వహించారు. శిబిరానికి వచ్చిన వారికి ఎండ దృష్ట్యా సంస్థ తరపున మజ్జిగ, మంచినీరు అల్పాహారం ఏర్పాటు చేశారు.అంతేకాకుండా, గ్రామస్తుల సౌకర్యార్థం ప్రత్యేకంగా ఉచిత బస్సు సౌకర్యాన్ని కూడా కల్పించారు. ఈ కార్యక్రమంలో ప్రియా సిమెంట్ డి.జి.ఎమ్ ఆనంద భాస్కర్, పి.ఆర్.ఓ కోటేశ్వరరావు, సి.ఎమ్.ఓ చంద్రమోహన్, ప్రియా సిమెంట్ హైస్కూల్ ప్రిన్సిపాల్ కుమారన్, విశ్వభారతి ఆసుపత్రి వైద్య బృందం, సిబ్బంది ప్రియా సిమెంట్ ప్లాంట్ ప్రతినిధులు పాల్గొన్నారు.

# శాంతిరామ్ ఇంజనీరింగ్ కళాశాలలో అంతర్జాతీయ సదస్సు పోస్టర్ విడుదల



**నంద్యాల ప్రతినిధి. ఏప్రిల్ 18 . (నంది పత్రిక ):**నంద్యాలలోని శాంతిరామ్ ఇంజనీరింగ్ కళాశాల (అటానమస్), "1వ అంతర్జాతీయ నానో–పరికరాలు, అధునాతన కంప్యూటింగ్ కోసం అభివృద్ధి చెందుతున్న పదార్థాలపై సదస్సు తన ప్రతిష్టాత్మక అంతర్జాతీయ సదస్సు యొక్క పోస్టర్‌ను అధికారికంగా విడుదల చేసి ఒక ముఖ్యమైన విద్యా మైలురాయిని చేరుకుంది. ఈ పోస్టర్‌ను శాంతిరామ్ గ్రూప్ ఆఫ్ ఇన్‌స్టిట్యూషన్స్ ఛైర్మన్ డాక్టర్ ఎం. శాంతిరాముడు అధికారికంగా విడుదల చేశారు.ఆయన నాయకత్వం ఈ సంస్థను విద్యాపరమైన శ్రేష్ఠత మరియు ప్రపంచ భాగస్వామ్యం వైపు నడిపిస్తోంది.ఈ సందర్భంగా ఆయన, విద్యాభివృద్ధి దిశగా సాధించిన ప్రగతికి గాను ఎస్ఆర్ఈసి బృందాన్ని అభినందించడంతో పాటు, అధునాతన పరిశోధన మరియు అభివృద్ధి యొక్క ప్రాముఖ్యతను కూడా నొక్కి చెప్పారు. ఆయన బృందం యొక్క మార్గదర్శక సిద్ధాంతాన్ని ప్రశంసించారు మరియు సాంకేతిక పరిజ్ఞానంలో పరివర్తన రేటుపై దృష్టి పెట్టాలని ఉద్దేశించినట్లు తెలిపారు.ఆర్జీఎం గ్రూప్ ఆఫ్ ఇన్‌స్టిట్యూషన్స్ డీన్ అకాడమిక్స్ డాక్టర్ వై. అశోక్ కుమార్ కూడా ఈ కార్యక్రమానికి విచ్చేసి, ఈ రోజుల్లో పరిశ్రమకు అనుగుణంగా నాణ్యమైన విద్య యొక్క ప్రాముఖ్యత గురించి మాట్లాడారు. ఈ కార్యక్రమానికి శాంతిరామ్ ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం. వి. సుబ్రమణ్యం అధ్యక్షత వహించారు, ఆయన ఏఐ–ఆధారిత కార్యక్రమాలు మరియు అంతర్జాతీయ సహకారం యొక్క ప్రాముఖ్యతను నొక్కి చెప్పారు.ఐసీనదేమాక్2027 అనేది ఒక ప్రముఖ అంతర్జాతీయ వేదికగా రూపొందించబడింది. దీనికి ఐఈఈఈ హైదరాబాద్ సెక్షన్, ఐఈఈఈ కామ్ సొసైటీ మరియు ఐఈఈఈ సిగ్నల్ ప్రాసెసింగ్ సొసైటీలు సాంకేతికంగా సహ–ప్రాయోజకులుగా ఉన్నాయి. ఇది నానో–పరికరాలు, అధునాతన పదార్థాలు మరియు తదుపరి తరం కంప్యూటింగ్ టెక్నాలజీలలో అభివృద్ధి చెందుతున్న పోకడలపై చర్చించడానికి పరిశోధకులు, విద్యావేత్తలు, శాస్త్రవేత్తలు మరియు పరిశ్రమ నిపుణులను ఒకచోట చేర్చుతుంది. ఈ సదస్సు ఫిబ్రవరి 26 మరియు 27, 2027 తేదీలలో హైబ్రిడ్ పద్ధతిలో నిర్వహించబడుతుంది, దీని ద్వారా భౌతిక మరియు వర్చువల్ భాగస్వామ్యం రెండింటికీ వీలు కలుగుతుంది. వివిధ రంగాలపై దృష్టి సారించే ఈ సదస్సు, నానోటెక్నాలజీ, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, మెటీరియల్స్ సైన్స్, మరియు అధునాతన కంప్యూటింగ్ సిస్టమ్స్ వంటి రంగాలలో ఆవిష్కరణలను ప్రోత్సహించడం, జ్ఞాన వినిమయాన్ని ప్రోత్సహించడం, మరియు సహకార పరిశోధనలను ప్రోత్సహించడం లక్ష్యంగా పెట్టుకుంది.ఈ సదస్సు యొక్క ముఖ్య ఆకర్షణలలో ఒకటి, దీనికి ఐఈఈఈ అందిస్తున్న సాంకేతిక సహ–ప్రాయోజకత్వం. ఇది ఉన్నత ప్రమాణాలతో కూడిన అకడమిక్ కఠినత్వాన్ని మరియు ప్రపంచవ్యాప్త గుర్తింపును అందిస్తుంది. ఆమోదించబడిన మరియు సమర్పించబడిన అన్ని పత్రాలు ఐఈఈఈ ఎక్స్‌ప్లోరర్ డిజిటల్ లైబ్రరీలో ప్రచురించబడతాయి మరియు స్కోపస్‌లో సూచిక చేయబడతాయి, తద్వారా పరిశోధకులు తమ భావజాలాన్ని ప్రపంచ వేదికపై ప్రదర్శించడానికి ఇది ఒక అద్భుతమైన అవకాశాన్ని అందిస్తుంది. ఈ సదస్సుకు ఒక నిర్దిష్ట కాలపరిమితి కూడా ఉంది, దీని ప్రకారం నవంబర్ 2026 నాటికి పత్రాలను సమర్పించాల్సి ఉంటుందన్నారు.

## నీటి సంరక్షణ మనందరి బాధ్యత: డోన్ ఎమ్మెల్యే కోట్ల జయసూర్యప్రకాష్ రెడ్డి



**నందిపత్రిక –డోన్** నీటి సంరక్షణ మనందరి బాధ్యత అని డోన్ ఎమ్మెల్యే కోట్ల జయసూర్య ప్రకాష్ రెడ్డి పేర్కొన్నారు.స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా శనివారం డోన్ మండలంలోని యాపదిన్నె గ్రామంలో "వాటర్ పాజిటివ్ ఆంధ్రా" థీమ్‌తో 'జలధార–జలహారతి' కార్యక్రమాన్ని అత్యంత వైభవంగా నిర్వహించారు. గ్రామస్థులతో కలిసి నీటి వనరులకు పూజలు నిర్వహించిన ఆయన, జలహారతి ఇచ్చి నీటి ప్రాముఖ్యతను చాటిచెప్పారు.ఎమ్మెల్యే కోట్ల మాట్లాడుతూ.. నీరు ప్రకృతి ప్రసాదించిన వరం అని, దానిని వృధా చేయడం అంటే మన భవిష్యత్తును మనం పాడు చేసుకోవడమేనని అన్నారు.ప్రతి పౌరుడు నీటి సంరక్షణను ఒక బాధ్యతగా తీసుకోవాలని కోరారు. వర్షపు నీటిని ఒడిసిపట్టేలా ఇంకుడు గుంతలు ఏర్పాటు చేయాలని, తద్వారా భూగర్భ జలమట్టాలను గణనీయంగా పెంచుకోవచ్చని ఎమ్మెల్యే సూచించారు. గ్రామంలోని చెరువులు, కాలువలు ఆక్రమణలకు గురికాకుండా ప్రజలే పహారా కాయాలని, పూడికతీత పనుల ద్వారా నిల్వ సామర్థ్యాన్ని పెంచాలని అధికారులను ఆదేశించారు. అభివృద్ధి పనుల్లో యువత, మహిళా సంఘాలు ప్రజలు భాగస్వాములు కావాలని, అప్పుడే గ్రామాలు అభివృద్ధి పథంలో నడుస్తాయని స్పష్టం చేశారు.గ్రామాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం ద్వారానే ఆరోగ్యకరమైన సమాజం సాధ్యమవుతుందని, స్వర్ణాంధ్ర లక్ష్యం అదేనని ఆయన పేర్కొన్నారు. అనంతరం అధికారులతో కలిసి గ్రామ అభివృద్ధి పనులను సమీక్షించి, పనుల్లో నాణ్యత విషయంలో రాజీ పడకూడదని అధికారులకు దిశానిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో మండల అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు, మహిళా సంఘాల సభ్యులు గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

నంది పత్రిక

ఆదివారం 19 - 04 -2026

# ఉపాధి హామీ పథకం ద్వారా చేపట్టే పనులు ప్రజలకు దీర్ఘకాల ప్రయోజనం కలిగేలా ప్రణాళికలు రూపొందించాలి





## గుర్రపు డెక్క ద్వారా వర్మీ కంపోస్ట్ తయారీతో డ్వాక్రా మహిళలకు మదనపు ఆదాయం

## జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి

**బీమవరంబ్యూరో చీఫ్ ఏప్రిల్ 18నంది పత్రిక** పోడూరు మండలం పరిధిలోని పెనుమదం గ్రామంలో మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం కింద " జలధార – జలహారతి" పేరిట చేపట్టిన అప్పి చెరువు మంచినీటి చెరువు త్రవ్వకం ప్రారంభోత్సవ కార్యక్రమంలో శనివారం జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి పాల్గొన్నారు. ప్రస్తుతం కొనసాగుతున్న వివిధ అభివృద్ధి కార్యక్రమాలను సమీక్షించారు. ఈ సందర్భంగా అప్పీ చెరువులో జరుగుతున్న పూడికతీత పనులను పరిశీలించిన కలెక్టర్, పనుల పురోగతిపై సంతృప్తి వ్యక్తం చేశారు. చెరువులో పేరుకుపోయిన మట్టిని తొలగించడం ద్వారా నీటి నిల్వ సామర్థ్యం గణనీయంగా పెరుగుతుందని, దీని వల్ల భవిష్యత్తులో త్రాగునీటి అవసరాలు తీర్చడంలో సహకారం లభించడమే కాకుండా భూగర్భ జలాల స్థాయి కూడా మెరుగుపడుతుందని అధికారులు వివరించారు. ఈ చర్యలపై స్థానిక ప్రజలు హర్షం వ్యక్తం చేస్తూ, తమ త్రాగునీటి పరిస్థితులు మెరుగుపడతాయని ఆశాభావం వ్యక్తం చేశారు. అనంతరం ఆ గ్రామంలోని సంపద తయారీ కేంద్రాన్ని కలెక్టర్ సందర్శించి అక్కడ కొనసాగుతున్న వర్మీ కంపోస్ట్ తయారీ కార్యకలాపాలను పరిశీలించారు. సహజ ఎరువుల తయారీకి వినియోగించే యంత్రాన్ని ప్రారంభించి, సేంద్రియ వ్యవసాయాన్ని ప్రోత్సహించే దిశగా ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలను వివరించారు. ముఖ్యంగా గుర్రపు డెక్కను వినియోగిస్తూ వర్మీ కంపోస్ట్ తయారు చేయడం ఒక నవీన విధానంగా నిలుస్తోందని, కటింగ్ మిషన్ ద్వారా డెక్కను చిన్న ముక్కలుగా చేసి వర్మీ ప్రక్రియలో ఉపయోగించడం వల్ల నాణ్యమైన సేంద్రియ ఎరువులు ఉత్పత్తి అవుతున్నాయని తెలిపారు. డ్వాక్రా మహిళలు ఈ వర్మీ కంపోస్ట్ తయారీలో చురుకుగా పాల్గొనడం ద్వారా వారికి ఉపాధి అవకాశాలు లభిస్తున్నాయని, ఇది గ్రామీణ ఆర్థికాభివృద్ధికి తోడ్పడుతున్నదని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి మాట్లాడుతూ, జాతీయ ఉపాధి హామీ పథకం గ్రామీణ ప్రాంతాల ఆర్థిక స్థితిని బలోపేతం చేసే ముఖ్యమైన సాధనమని తెలిపారు. గ్రామీణ కార్మికులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని తమ జీవనోపాధిని మెరుగుపరచుకోవాలని సూచించారు. పెనుమదం గ్రామంలో చేపడుతున్న పనులు గ్రామాభివృద్ధికి దోహదపడటంతో పాటు, ప్రజలకు స్థిరమైన ఉపాధి అవకాశాలను కల్పిస్తున్నాయని అన్నారు. ఇంకా, అన్ని పనులు నాణ్యతతో, నిర్దిష్ట గడువులో పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు. పనుల అమలులో పారదర్శకత, సమర్థత పాటించాలని, ప్రతి కార్యక్రమం ప్రజలకు దీర్ఘకాల ప్రయోజనం కలిగేలా ప్రణాళికలు రూపొందించాలని సూచించారు. చెరువు పూడికతీత, వర్మీ కంపోస్ట్ తయారీ వంటి కార్యక్రమాలు పర్యావరణ పరిరక్షణతో పాటు సేంద్రియ వ్యవసాయానికి ప్రోత్సాహాన్ని అందిస్తున్నాయని తెలిపారు.

ఉపాధి హామీ కూలీలను ప్రోత్సహిస్తూ జిల్లా కలెక్టర్ స్వయంగా పలుగు పట్టి త్రవ్వడంతోపాటు, మట్టి తట్టును కూడా ఎత్తి వారి తలపై ఉంచడం జరిగింది. ఉపాధి కూలీలతో కొద్ది సమయం ముచ్చటిస్తూ అర్హులందరికీ పని లభిస్తుందని, పనులకు లోటు లేదని, నాణ్యమైన పనులు చేపట్టాలని సూచించారు. అనంతరం కూలీలకు స్వయంగా మజ్జిగను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో దాసిరాజు, డీఆర్డీఏ ప్రాజెక్ట్ డైరెక్టర్ డా. కెసిహెచ్ అప్పారావు, ఏపీడీ జీవికే మల్లికార్జునరావు, తహసిల్దార్ ఎస్.ఎం.ఫాజిల్, ఎంపీడీవో బి. మంగ కుమారి, సర్పంచ్ తానేటి బాబురావు, నీటి సంఘం అధ్యక్షులు దేవరపు దొరబాబు, మండల స్వర్ణ గ్రామం అధికారి డి. శ్రీనివాసరావు, పంచాయతీ సెక్రటరీ ఎన్. సుధారాణి, సొసైటీ అధ్యక్షులు కడలి ఆంజనేయులు, స్థానిక దేవాలయం కమిటీ చైర్మన్ తంగేళ్ల సత్యనారాయణతో పాటు మండల మరియు గ్రామ స్థాయి అధికారులు, ప్రజాప్రతినిధులు, కూటమి నాయకులు పాల్గొన్నారు..

# కృష్ణగిరి అంగన్వాడి సెంటర్లో పోషణ్ పక్వాడ



**బనగానపల్లె ఏప్రిల్ 18 నందిపత్రిక** బనగానపల్లె మండలంలోని కృష్ణగిరి గ్రామంలోని అంగన్వాడి సెంటర్ నందు శనివారం పోషణ్ పట్వాడా కార్యక్రమమును అంగన్వాడీ టీచర్ లక్ష్మీదేవి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. గర్భిణీ స్త్రీలు, బాలింతలు, చిన్నారుల తల్లులను సమావేశపరిచి పోషకఆహారముపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా అంగన్వాడి టీచర్ లక్ష్మీదేవి గర్భిణీలు, పాలిచ్చే తల్లులు, చిన్నారులలో పోషక ఆహార లోపాన్ని నివారించడానికి మరియు ఆరోగ్యకరమైన అలవాట్లను పెంపొందించడానికి ప్రతి సంవత్సరం ఏప్రిల్ నెలలో 15 రోజులపాటు ఈ పోషణ్ పక్వాడా కార్యక్రమాన్ని నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమం ద్వారా చిన్నారుల ఎదుగుదలకు పర్యవేక్షణ జరుగుతుందని, పౌష్టికాహారం గురించి వివరిస్తామని, గర్భిణీ స్త్రీలకు మొదట వెయ్యి రోజుల సంరక్షణ గురించి అవగాహన కల్పిస్తామన్నారు. ముఖ్యంగా పోషక ఆహార లోపాన్ని తగ్గించడం, ఆరోగ్యకరమైన సమాజాన్ని నిర్మించాలని ఉద్దేశంతో "పోషన్ పక్వాడ" ను మొదలు పెట్టారన్నారు. "ఇంటి ఫుడ్డే ముద్దు – బయటి ఫుడ్ వద్దు" అనే విధంగా ఇంట్లో తయారు చేసుకునే ఆహారాన్ని తినాలని, జంక్ ఫుడ్ ను పూర్తిగా తినకూడదని, స్థానికంగా లభించే చిరుధాన్యాలతోనే ఇంట్లోనే పౌష్టిక ఆహారాన్ని తయారు చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి ఆయా పద్మావతి, గర్భిణీ స్త్రీలు, బాలింతలు, చిన్నారుల తల్లులు పాల్గొన్నారు.

# 30 ఏళ్ల నా రాజకీయ జీవితంలో ప్రజా శ్రేయస్సు కోసమే పని చేశా

### నువ్వు ఏమి అభివృద్ధి చేశావు! మంత్రిపై మాజీ ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి తీవ్ర విమర్శలు

### అభివృద్ధి,అక్రమ మైనింగ్ వసూళ్లపై ఓపెన్ డిబేట్‌కు సిద్ధమా అంటూ సవాల్





**బనగానపల్లె, ఏప్రిల్ 18 నందిపత్రిక** 30 ఏళ్ల రాజకీయ జీవితంలో ప్రజా శ్రేయస్సు కోసమే పనిచేశాను. ప్రజలకు ఏది అవసరమో అది చేసి చూపించాను నువ్వు ఏ మాత్రం అభివృద్ధి చేశావో ఓపెన్ డిబేట్ కు సిద్ధమా అంటూ మాజీ ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డికి సవాల్ విసిరారు శనివారము మాజీ ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి తన నివాసంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డిపై తీవ్ర విమర్శలు గుప్పించారు.తన రాజకీయ ఉనికి కోసం ప్రత్యేకంగా కృషి చేయాల్సిన అవసరం లేదని ఆయన స్పష్టం చేశారు. గతంలో సర్పంచ్, ఎంపిటిసి, ఎమ్మెల్యేగా ప్రజలకు సేవలందించిన అనుభవం తనకుందని, తన గురించి ప్రజలకు పూర్తి అవగాహన ఉందని తెలిపారు. తాను మూడు దశాబ్దాలుగా రాజకీయాల్లో ఉన్నానని పేర్కొన్నారు.2014 నుంచి 2019 వరకు మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి ఎమ్మెల్యేగా ఉన్న సమయంలో చెప్పుకొదగ్గ అభివృద్ధి జరగలేదని ఆరోపించారు. 2019 నుంచి 2024 వరకు సచివాలయాలు, ఆర్బీకేలు, 100 పడకల ఆసుపత్రి, పట్టణ రహదారుల నిర్మాణం, గ్రామీణ తాగునీటి పథకాలు వంటి అభివృద్ధి కార్యక్రమాలు తాను చేపట్టినట్లు తెలిపారు. కరోనా కాలంలోనూ అభివృద్ధి కొనసాగించామని అన్నారు.అయితే ఇప్పుడు మంత్రి ఆధ్వర్యంలో నాణ్యత పేరిట వివిధ స్థాయిల్లో వసూళ్లు జరుగుతున్నాయని ఆరోపించారు. పొగాకు వ్యాపారుల నుంచి డబ్బులు వసూలు చేస్తున్నారని, కాంట్రాక్టర్లపై ఒత్తిడి తెస్తున్నారని విమర్శించారు. కమిషన్ ఇవ్వలేదనే కారణంతో కొన్ని పనులకు సంబంధించిన వాహనాలను పోలీస్ స్టేషన్‌లో నిలిపివేసిన ఘటనలను కూడా ప్రస్తావించారు. ఎస్ఆర్బీసీ కాల్వ పరిధిలోని భూములను గతంలో పేదలకు కేటాయించడాన్ని అడ్డుకున్న మంత్రి, ఇప్పుడు అదే భూములను ఇళ్ల పట్టాల కోసం ఉపయోగించేందుకు ప్రయత్నిస్తున్నారని ప్రశ్నించారు. శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయ భూములకు ప్రత్యామ్నాయంగా ఇతర ప్రాంతాల భూములను కేటాయించే విధానాన్ని కూడా విమర్శించారు.రవ్వలకొండ ప్రాంతంలో అక్రమ మైనింగ్ జరుగుతోందని ఆరోపిస్తూ, బ్లాస్టింగ్‌ల వల్ల సమీప మోడల్ స్కూల్ విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. ఈ అంశంపై ఫిర్యాదు చేసిన వారిపై చర్యలు తీసుకున్నారని ఆరోపించారు. పలుకూరు గ్రామంలో కూడా అక్రమ మైనింగ్ కొనసాగుతోందని తెలిపారు.తాను చేసిన అభివృద్ధి, ప్రస్తుత మంత్రి చేసిన అభివృద్ధిపై ఓపెన్ డిబేట్‌కు సిద్ధమా అని కాటసాని రామిరెడ్డి సవాల్ విసిరారు. వాస్తవాలను ప్రజల ముందుంచాలని, మంత్రి స్థాయిలో బాధ్యతగా మాట్లాడాలని సూచించారు.మంత్రి తన పదవికి తగిన విధంగా ప్రవర్తించాలని హెచ్చరిస్తూ, ప్రజలు అన్ని విషయాలను గమనిస్తున్నారని ఆయన అన్నారు.

# శనగ రైతులకు ఊరట...కేంద్రం అనుమతితో కొనుగోలు పెంపు

- మంత్రి అచ్చెన్నాయుడు చొరవతో కేంద్రం గ్రీన్ సిగ్నల్
- కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ తో వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న మంత్రి అచ్చెన్న
- మిగిలిన శనగలను కూడా త్వరలో కొనుగోలు చేయిస్తాం, రైతులు ఆందోళన చెందొద్దు
- క్రాప్ డైవర్షన్ వల్ల మొక్కజొన్న సాగు, దిగుబడి పెరిగిందని కేంద్రానికి వివరించిన మంత్రి అచ్చెన్న
- ప్రత్యేక పరిస్థితుల్లో మొక్కజొన్న కొనుగోలు చేయాలని కేంద్రాన్ని కోరిన మంత్రి
- ఆహార శాఖ మంత్రి ప్రహ్లాద్ జోషి తో మాట్లాడి, త్వరలోనే సానుకూల నిర్ణయం తీసుకుంటామని మంత్రి చౌహాన్ హామీ

**అమరావతి/విజయవాడ,బ్యూరో చీఫ్ ఏప్రిల్ 18నంది పత్రిక** : రాష్ట్రంలోని రైతుల సంక్షేమం కోసం కూటమి ప్రభుత్వం దృఢసంకల్పంతో పనిచేస్తోందని, రైతులకు ఎట్టి పరిస్థితుల్లోనూ నష్టం కలగనీయబోమని వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు స్పష్టం చేశారు. రాష్ట్రంలో ప్రస్తుత వ్యవసాయ పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని, రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను తక్షణమే పరిష్కరించే దిశగా మంత్రి అచ్చెన్నాయుడు చొరవ చూపి, కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ తో శనివారం విజయవాడలోని క్యాంప్ కార్యాలయం నుండి వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్రంలో శనగలు, మొక్కజొన్న పంటల పరిస్థితిని సమగ్రంగా వివరించి, రైతులకు న్యాయం జరిగేలా తక్షణ చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. మంత్రి అచ్చెన్నాయుడు మాట్లాడుతూ, ఈ ఏడాది రాష్ట్రంలో శనగల సాగు గణనీయంగా పెరిగి, మొత్తం సుమారు 7,13,000 మెట్రిక్ టన్నుల ఉత్పత్తి నమోదైందని తెలిపారు. ఇప్పటివరకు 94,500 మెట్రిక్ టన్నుల శనగలు కొనుగోలు పూర్తయిందని, మిగిలిన పంటను రైతులకు నష్టం కలగకుండా కొనుగోలు చేయాల్సిన అవసరం ఉందని కేంద్రానికి వివరించారు. అదనంగా 1,78,250 మెట్రిక్ టన్నుల కొనుగోలు లక్ష్యాన్ని పెంచాలని కేంద్రాన్ని కోరారు. మంత్రి విజ్ఞప్తికి స్పందించిన కేంద్ర మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్, పీఎస్ఎస్ స్కీం కింద అదనంగా 15,000 మెట్రిక్ టన్నుల శనగలు తక్షణమే కొనుగోలు చేయడానికి అనుమతి ఇస్తూ సానుకూల నిర్ణయం తీసుకున్నారు. మిగిలిన 68,750 మెట్రిక్ టన్నుల శనగలను కూడా త్వరలోనే కొనుగోలు చేసేలా చర్యలు తీసుకుంటామని మంత్రి అచ్చెన్నాయుడు తెలిపారు. రైతులు ఎలాంటి ఆందోళనకు గురి కావాల్సిన అవసరం లేదని ఆయన భరోసా ఇచ్చారు. అలాగే మొక్కజొన్న రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రస్తావిస్తూ, ప్రస్తుతం కనీస మద్దతు ధర కంటే తక్కువకు పంట అమ్ముకోవాల్సిన పరిస్థితి ఏర్పడిందని మంత్రి కేంద్రానికి వివరించారు. వెంటనే కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి రైతులకు అండగా నిలవాలని కోరారు. మిర్చి, పొగాకు రైతులు క్రాప్ డైవర్షన్ చేసి మొక్కజొన్న సాగు విస్తీర్ణాన్ని పెంచారని, దీంతో దిగుబడులు అధికంగా వచ్చినట్లు మంత్రి తెలిపారు. అదేవిధంగా ఈ ఏడాది ఇరాన్ యుద్ధ ప్రభావం, ఈతనాల ఉత్పత్తిలో బ్రోకెన్ రైస్ వినియోగం పెరగడం వల్ల మొక్కజొన్నకు డిమాండ్ తగ్గిన పరిస్థితి ఏర్పడిందని వివరించారు. మొక్కజొన్న పంట కొనుగోలు పీడీఎస్ స్కీంలో లేకపోయినప్పటికీ, ప్రస్తుత ప్రత్యేక పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని కేంద్ర ప్రభుత్వం ప్రత్యేకంగా కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలని మంత్రి అచ్చెన్నాయుడు విజ్ఞప్తి చేశారు. ఈ అంశంపై కేంద్ర ఆహారం, ప్రజా పంపిణీ శాఖ మంత్రి ప్రహ్లాద్ వెంకటేష్ జోషి తో వెంటనే మాట్లాడి, మొక్కజొన్న కొనుగోలు అంశంపై త్వరలోనే సానుకూల నిర్ణయం తీసుకునేలా చర్యలు చేపడతామని కేంద్ర మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ హామీ ఇచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం రైతుల ప్రయోజనాల పరిరక్షణకు ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటుందని, కేంద్రంతో సమన్వయం చేసుకుని రైతులకు పూర్తి న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటామని మంత్రి అచ్చెన్నాయుడు తెలిపారు. రైతుల సంక్షేమం, పంటలకు గిట్టుబాటు ధరలు, మార్కెట్ సదుపాయాలు కల్పించడం కూటమి ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని ఆయన స్పష్టం చేశారు.



# భూగర్భ జలాలను పెంచి భావితరాలకు నీటికొరత లేకుండా సమిష్టిగా కృషిచేద్దాము.



### జలధార-జలహారతి కార్యక్రమంలో ప్రజలు, రైతులు భాగస్వాములు కావాలి.

### పార చేతబట్టి మట్టిపూడికను తీసి, మట్టితట్టలను స్వయంగా ఉపాధిహామీ శ్రామికులకు అందించి అందరికీ జోష్ నింపిన జిల్లా కలెక్టరు కె.వెట్రిసెల్వి ...

**ఏలూరు/దెందులూరు,బ్యూరో చీఫ్ ఏప్రియల్ 18: నంది పత్రిక** దెందులూరు మండలం గాలాయిగూడెం గ్రామంలో శనివారం జలధార-జలహారతి కార్యక్రమంలో భాగంగా రూ 4 లక్షలు 21 వేల రూపాయలు వ్యయంతో బాబుగారు చెరువు నుండి వెంకయ్యపుంత వరకు ఒక కిలోమీటరు ఫీడర్ ఛానల్ తవ్వకాలు పనులను పరిశీలించి, పారచేతబట్టి మట్టిపూడికను తీసి, మట్టితట్టలను స్వయంగా ఉపాధిహామీ శ్రామికులకు అందజేస్తూ, సుమారు 90 నిమిషాలు జలధార – జలహారతి కార్యక్రమంలో పాల్గొని ప్రజలకు, రైతులకు, ఉపాధి హామీ శ్రామికులకు జిల్లా కలెక్టరు కె.వెట్రిసెల్వి జోష్ నింపారు. జాతీయ ఉపాధిహామీ శ్రామికులతో జిల్లా కలెక్టరు నమేకమయ్యి, రోజుకి రూ 307 రూపాయలు తగ్గకుండా పనిచేసుకోవాలని, సమస్యలు ఏమైనా ఉన్నాయా అని జిల్లా కలెక్టరు అడిగి తెలుసుకున్నారు. అనంతరం అందరితో కలిసి గ్రూపు ఫోటో దిగారు.

**ఈ సందర్భంగా జిల్లా కలెక్టరు** కె.వెట్రిసెల్వి మాట్లాడుతూ రాష్ట్రంలో భూగర్భజలాలను పెంచడం, నీటి భద్రతను బలోపేతం చేయడం మరియు ప్రతి ఇంటికి సురక్షితమైన తాగునీరు అందించడం లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న జలధార–జలహారతి కార్యక్రమం అన్నారు. 100 రోజులు యాక్షన్ ప్లాన్ ద్వారా ఉపాధి హామీ నిధులను అనుసంధానిస్తూ, గ్రామీణ ప్రాంతాల్లో పైప్డ్ వాటర్ సప్లైపై దృష్టి సారిస్తుందని అన్నారు. జిల్లా వ్యాప్తంగా భూగర్భజలాలు మట్టాన్ని పెంచడం మరియు గ్రామాలలో పైపులు ద్వారా సురక్షిత తాగునీరు అందించడం ముఖ్య ఉద్దేశమని అన్నారు. యాక్షన్ ప్లాన్ అమలు, దీనిలో భాగంగా చెరువులు, చెక్‌డ్యాంలు మరమ్మతులు, వర్షపునీటి నిల్వలుపై ప్రత్యేక దృష్టి పెట్టామని అన్నారు. దీనికి ప్రజలు, రైతులు భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఉపాధి హామీ పథకం నిధులతో ఈ కార్యక్రమాన్ని అనుసంధానించామని, దీనిని ఒక ప్రజా ఉద్యమంగా ముందుకు తీసుకువెళ్ళాలని అన్నారు. జలవనరులు సంరక్షణతో పాటు, గ్రామాల్లో తాగునీటి ఎద్దడిని నివారించడం దీని ప్రధాన ఉద్దేశ్యమని అన్నారు. ఈ కార్యక్రమం ద్వారా జలవనరులను పెంచి, భవిష్యత్తు తరాలకు నీటి భద్రత కల్పించాలన్నది ప్రభుత్వ ఆలోచన అని అన్నారు. జిల్లాలో జలధార కార్యక్రమం కింద నీటిపరిరక్షణ పనులను నిర్దేశించిన సమయంలోగా పూర్తిచెయ్యాలని అన్నారు. మండల, గ్రామాలు వారీగా చెరువులలో నీటి నిల్వ సామర్థ్యం పెంచేందుకు ఫీడర్ చానెల్స్, చెరువులు చేపట్టవలసిన పనులు కార్యాచరణ ప్రణాళికను రూపొందించుకుని, నిర్దేశించిన సమయంలోగా నాణ్యతా ప్రమాణాలతో పూర్తి చేయాలన్నారు. పనులు నాణ్యతకు నాణ్యతా బృందాలతో తనిఖీలు నిర్వహించటం జరుగుతుందని, నాణ్యతలో లోపాలు గుర్తిస్తే చర్యలు తీసుకుంటామని అన్నారు. ఎండ తీవ్రత ఎక్కువగా ఉన్నందున ఉపాధిహామీ శ్రామికులకు చల్లటి రక్షిత మంచినీటిని, భోజన సమయంలో నీడనిచ్చే పందిర్లు, అన్నిరకాలు మందులతో మరియు ఓఆర్ఎస్ ప్యాకెట్స్ తో ఉచిత వైద్యశిబిరాన్ని ఏర్పాటు చెయ్యాలని అన్నారు. ఈ కార్యక్రమంలో తహశీల్దారు బి.సుమతి, యంపిడివో కె.వీరప్రతాప్, ఏపీవో పి.ఫాతిమా ప్రసన్న, ఇంజనీరింగు కన్సల్టెంటు జి.దుర్గాప్రసాదు, ఫీల్డు, డిజిటల్, టెక్నికల్ అసిస్టెంట్లు, గ్రామ నాయకులు, రైతులు, స్థానిక ప్రజలు, జాతీయ ఉపాధి హామీ శ్రామికులు, తదితరులు పాల్గొన్నారు.



printed and published by M.Mahesh babu on behaly of m/s mahesh publications # 13-36A, Nelliveedhi, Nandyal District, Nadyal printed at sai Aishwayam Apartment, Near Bharatha Matha Temple B-Block, Flat no 105, Tekke, Nandyal (Dist) AP pin-code 518501 GST No:-37ACDFM5465G1Z1 EDITOR; Mahesh Babu RNI No: Aptel/2023/88162 Phone No 9849499960,9059696959 Email id: Nandi patrika @gmail.com